



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 12 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 109

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ తదియ రా.10.46, పూర్వాభాద్ర రా.7.44 వర్జ్యం తె.4.42 నుంచి 6.12 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం మ.12.37 నుంచి 1.23 వరకు తిరిగి మ. 2.55 నుంచి 3.41 వరకు

## ఒంటరిగానే గెలుస్తాం

- 370కి పైగా ఎంపీ సీట్లు బీజేపీకే
- మిత్రపక్షాలతో ఎన్డీయేకి 400పైమాటే
- మధ్యప్రదేశ్‌లో అభివృద్ధికి డబుల్ ఇంజన్ సర్కార్
- బీజేపీ హయాంలో ఏకలవ్య పాఠశాలలు నాలుగు రెట్లు
- ఆర్యసమాజ్ వ్యవస్థాపకుడు దయానంద 200వ జయంతి వేడుకలలో ప్రధానీ మోడీ



6లో

2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మధ్యప్రదేశ్ ఝబువా నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఈ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే 370కి పైగా ఎంపీ సీట్లను గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఝబువాకు రాలేదని, ప్రజల సేవక్‌గా వచ్చానని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. బీజేపీ దృష్టిలో గిరిజనులు ఓటు బ్యాంకు కాదని, వారు దేశానికి గర్వకారణమని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ చాలా ఏళ్లు దేశాన్ని పాలించినా కేవలం 100 ఏకలవ్య పాఠశాలన్ని మాత్రమే ప్రారంభించిందని, బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లలో దీనికి నాలుగు రెట్లు ఎక్కువగా ఏకలవ్య పాఠశాలను ప్రారంభించిందని చెప్పారు. దేశంలో ఒక్క ఆదివాసీ బిడ్డ చదువులేక వెనకబడటం తమకు ఆమోదయోగ్యం కాదని అన్నారు.

## భారత్‌కు రష్యా మద్దతు



6లో

- భద్రతామండలిలో స్థానానికి
- ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న రష్యా రాయబారి

## మథురలో శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణం



6లో

- రామాలయ నిర్మాణంతో హిందూవుల కల నెరవేరింది
- ఇక కృష్ణ జన్మస్థానంలో ఆలయం తథ్యం
- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

## సెంచరీ కొట్టిన ఇమ్రాన్ పార్టీ

- ఎట్టకేలకు పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలు
- పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ బలపర్చిన అభ్యర్థులు 101 స్థానాల్లో గెలుపు
- నవాజ్ పార్టీ 75 స్థానాలకే పరిమితం
- అయినా సంకీర్ణ ప్రభుత్వం కోసం చర్చలు ఆరంభించిన షరీఫ్



6లో

## సైకో సీఎంను పెట్టెలో పెట్టి తాళం వేద్దాం

- టీడీపీ అధికారంలోకి వస్తే ఏటా డీఎస్సీ
- వంశధార -బాహుదా నదుల అనుసంధానం చేస్తాం
- వంద సంక్షేమ పథకాలకు కోత పెట్టిన ఏకైక సీఎం జగన్
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో టీడీపీ శంఖారావం సభ

రానున్న ఎన్నికల్లో విజయం తెదేపాదేనని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శంఖారావం యాత్రకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఉత్తరాంధ్ర అమ్మలాంటిది. అమ్మప్రేమకి ఎలా కండిషన్స్ ఉండవో ఇక్కడి ప్రజలూ అంతే. పౌరుషాలు, పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా. గరిమెళ్ల సత్యనారాయణ, గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టి గడ్డ ఇది. ఇలాంటి ప్రాంతంలో శంఖారావం యాత్ర ప్రారంభిస్తుండటం అదృష్టంగా భావిస్తున్నా.



2లో

## బాల్క సుమన్‌కు నోటీసులు



3లో

- రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు
- క్రిమినల్ ముఖ్యమంత్రి అయితే పరిస్థితి ఇలా వుంటుందని వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలపైనా కేసులు పెట్టాలని సూచన

## ఇరిగేషన్ శ్వేతపత్రంపై చర్చకు సన్నద్ధం

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం, ఉత్తమ్ కుమార్ దిశానిర్దేశం



3లో

పజాభవన్లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఈరోజు కూడా సభకు వెళ్లకండి సార్, ఇరిటేషన్ పెరిగిపోద్ది

## మరోసారి ఢిల్లీలో రైతుల భారీ నిరసన

- రేపు ఢిల్లీ సరిహద్దుల నిరసనలకు వస్తున్న 200కు పైగా రైతు సంఘాలు
- ఇప్పటికే చేరుకున్న పంజాబ్, హర్యాణా, కేరళ, కర్ణాటక లాంటి రాష్ట్రాల రైతాంగం
- పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించేలా చట్టం తేవాలన్నది ప్రధాన డిమాండ్



6లో

మూడేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీని భారీ సంఖ్యలో చుట్టుముట్టిన రైతులు.. మరోసారి నిరసనకు రెడీ అయ్యారు. మరి కొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలుండగా.. ఇలాంటి నిరసనలు తమ ప్రభుత్వానికి అపఖ్యాతి తెచ్చిపెడతాయని మోదీ నాయకత్వంలోని బిజేపీ ప్రభుత్వం భయపడుతోంది.

## పగతో రాజధాని లేకుండా చేశారు



2లో

- నగరిలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ
- జగన్ స్వలాభం కోసం హోదా పేరు ఎత్తలేదు
- నమ్మి ఓట్లు వేసినా ప్రజల కోసం ఒక్క మంచిపని చేయలేదు
- 54 ప్రాజెక్టుల్లో 12 ప్రాజెక్టులను వైఎస్సార్ పూర్తి చేశారు
- వైఎస్ షర్మిలా రెడ్డి

## 20 నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్రలు

- 5 పార్లమెంట్ క్లస్టర్‌లలో 5 యాత్రల నిర్వహణ
- తెలంగాణలో అన్ని ఎంపీ సీట్లకు పోటీ చేస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



3లో

# తిరుపతి దొంగ ఓట్ల వ్యవహారంలో పోలీసులపై వేటు




తిరుపతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి ఉప ఎన్నిక దొంగ ఓట్ల వ్యవహారం అధికారుల మెడకు చుట్టుకుంటోంది. ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా, విజయవాడ మెప్మా ఏడీ చంద్రమౌళీశ్వర్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు పడింది. తాజాగా, ఈ వ్యవహారంలో పోలీసులపైనా చర్యలు తీసుకున్నారు. తిరుపతి ఉప ఎన్నిక సమయంలో దొంగ ఓట్ల కేసును నీరుగార్చారన్న ఆరోపణలపై పోలీసుల మీద వేటు పడింది. నాడు తిరుపతి సిటీ తూర్పు, పశ్చిమ పోలీస్ స్టేషన్ల సీఐలు, తూర్పు పోలీస్ స్టేషన్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ గా విధుల్లో ఉన్నవారిపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ఈసీ ఆదేశాల మేరకు వీరిని ప్రభుత్వం విధుల నుంచి తప్పించింది. అదే సమయంలో అలిపిరి సీఐని వేకెంట్ రిజర్వ్ కు బదిలీ చేసింది.

2021లో తిరుపతి ఉప ఎన్నిక జరిగిన సమయంలో తిరుపతి తూర్పు సీఐగా శివప్రసాద్ రెడ్డి, తిరుపతి పశ్చిమ సీఐగా శివప్రసాద్, తిరుపతి తూర్పు ఎస్ఐగా జయస్వాములు, తిరుపతి తూర్పు హెడ్ కానిస్టేబుల్ గా ద్వారకానాథరెడ్డి విధుల్లో ఉన్నారు. దొంగ ఓట్ల కేసులో సాక్ష్యాధారాల్లేవంటూ అప్పటి తిరుపతి పశ్చిమ సీఐ శివప్రసాద్ కేసు మూసివేశారు. సీఐ శివప్రసాద్ ప్రస్తుతం సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్నారు. తిరుపతి తూర్పు సీఐ శివప్రసాద్ రెడ్డి ప్రస్తుతం తిరుపతి ఎస్ బీలో పనిచేస్తున్నారు. ఈసీ ఆదేశాల నేపథ్యంలో... ఆరోపణలు ఎదుర్కొంటున్న తిరుపతి పోలీసులను సస్పెండ్ చేస్తూ నేడు డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# సైకో సీఎంను పెట్టెలో పెట్టి తాళం వేద్దాం

● టీడీపీ అధికారంలోకి వస్తే ఏటా డీఎస్సీ ● వంశధార -బాహుదా నదుల అనుసంధానం చేస్తాం ● వంద సంక్షేమ పథకాలకు కోతపెట్టిన ఏకైక సీఎం జగన్ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ● శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో టీడీపీ శంఖారావం సభ



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో విజయం తెదేపాదేనని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శంఖారావం యాత్రకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఉత్తరాంధ్ర అమ్మలాంటిది. అమ్మప్రేమకి ఎలా కండిషన్స్ ఉండవో ఇక్కడి ప్రజలూ అంతే. పౌరుషాలు, పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా. గరిమెళ్ల సత్యనారాయణ, గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు వుట్టి గడ్డ ఇది. ఇలాంటి ప్రాంతంలో శంఖారావం యాత్ర ప్రారంభిస్తుండటం అదృష్టంగా భావిస్తున్నా. టీడీపీ పాలనలో ఉత్తరాంధ్రను జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా చేస్తే జగన్ గంజాయి క్యాపిటల్‌గా మార్చారు. నాలుగున్నరేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వని ఆయన ఇప్పుడు కొత్త నాటకం ఆడుతున్నారు. మోసం, దగా, కుట్రకి ప్యాంటు షర్ట్ వేస్తే జగన్‌లా ఉంటుంది. 2019 ఎన్నికల ముందు 23 వేల పోస్టులతో డీఎస్సీ ఇస్తామని వైకాపా హామీ ఇచ్చింది. ఆ తర్వాత 18 వేల పోస్టులే ఉన్నాయన్నారు. స్కూల్ రేషనలైజేషన్ పేరుతో పోస్టులు తగ్గించారు. ఇప్పుడు ఎన్నికల ముందు నామమాత్రంగా 6 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు. ఎన్టీఆర్, చంద్రబాబు డీఎస్సీ ద్వారా లక్షా 70వేల పోస్టులు భర్తీ చేశారు. వచ్చేది మన ప్రభుత్వమే. ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తామన్నారు.

**వారిపై న్యాయవిచారణ..వడ్డీతో సహా చెల్లిస్తాం :** జగన్ సభలు చూస్తుంటే నవ్వొస్తోంది. దేనికి సిద్ధం? జైలుకెళ్లేందుకా? ఆయన తన కుటుంబసభ్యులకే రక్షణ కల్పించడం లేదు. తమకు భద్రత లేదని షర్మిల, సునీత అంటున్నారు. సొంత చెల్లెళ్లకే భద్రత ఇవ్వకపోతే సాధారణ మహిళల పరిస్థితేంటి ? దేశంలో వంద సంక్షేమ పథకాలకు కోతపెట్టిన ఏకైక సీఎం జగన్. జగన్ ఇచ్ఛాపురానికి ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చలేదు. టీడీపీ వచ్చాక పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. కొబ్బరి, జీడి రైతుల సమస్యలను పరిష్కరిస్తాం. వైకాపా భూకబ్జాలకు సహకరించలేదని విశాఖపట్నంలో తహసీల్దార్ రమణయ్యను కొట్టి చంపారు. చంద్రబాబుతో పాటు నాపై ఎన్నో దొంగకేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేది లేదు. చట్టాలను ఉల్లంఘించిన అధికారుల పేర్లు రెడ్ బుక్‌లో ఉన్నాయి. వారిపై న్యాయవిచారణ జరిపిస్తాం. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని లోకేశ్ అన్నారు.

**ఉత్తరాంధ్రని గంజాయి క్యాపిటల్‌గా మార్చేశాడు :** ఇచ్ఛాపురంలో టీడీపీ శంఖారావం సభ ప్రారంభమైంది. భారీ జనసంద్రం మధ్య టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేదికపైకి వచ్చారు. సభా ప్రాంగణం టీడీపీ నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎర్రబుక్కు చూసి అందరూ భయపడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర అమ్మ లాంటిదని పేర్కొన్నారు. టీడీపీ ఉత్తరాంధ్రని జాబ్ కేపిటల్‌గా చేస్తే సైకో జగన్ ఉత్తరాంధ్రని గంజాయి క్యాపిటల్‌గా మార్చేశాడని నారా లోకేష్ పేర్కొన్నారు. జగన్ సిద్ధం అంటావ్ ... దేనికి సిద్ధం..? జైలుకి వెళ్లడానికి సిద్ధమా? సొంత బాబాయ్‌ని లేపేశారు..ఇంకెంత మందిని లేపేయడానికి సిద్ధం? జగన్ కొత్త నాటకం మొదలెట్టారు. అదే డీఎస్సీ. మోసానికి, కుట్ర, దగాకి ప్యాంట్ షర్ట్ వేస్తే జగన్‌లా ఉంటుంది. ప్రతిపక్షంలో 17 వేలు పోస్ట్ లు ఉన్నాయి. ఇప్పుడు 6 వేలు అంటున్నారు. టీడీపీ లక్షా డెబ్బై వేలు టీచర్ పోస్ట్‌లను భర్తీ చేసింది. మైథోమానియా సిండ్రోమ్ అనే జబ్బు జగన్‌కి ఉంది. సొంత సంస్థ లు ఉన్నవారు పేదవాడవుతారా? షర్మిల, సునీతలకే భద్రత లేదు. ఇక మన పరిస్థితేంటి? కటింగ్ ఫిట్టింగ్ మాస్టర్ జగన్ అని నారా లోకేష్ పేర్కొన్నారు.

**వంశధార –బాహుదా నదుల అనుసంధానం చేస్తాం :** నారా లోకేష్ మాట్లాడుతూ పైకి బటన్ నొక్కుతానంటాడు.. కింద చార్జీల బాదుడు వేసి వెనక్కి లాగేస్తాడు. వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసాడు జగన్. టీడీపీ అధికారంలోకి రాగానే 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగులకు 3 వేలు అందిస్తాం. ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. విశాఖ ఉక్కు భూములను కాజేయాలని చూస్తున్నారు. శ్రీకాకుళంకు 60 హామీలు ఇచ్చారు.. ఒక్కటైనా పూర్తి చేసారా? మాట ఇచ్చి మడమ తిప్పాడు. ఐదేళ్లలో ఇచ్ఛాపురానికి వైసీపీ చేసిందేటి ..? పీకిందేటి..? వంశధార –బాహుదా నదుల అనుసంధానం చేస్తాం..ఉద్దానానికి నీరందిస్తాం. జీడి పంట కు మద్దతు ధర కల్పిస్తాం అని హామీలిచ్చారు.

కష్టకాలంలో నాకు అండగా ఉన్న వ్యక్తి పవన్ : రెండు నెలలు ఓపిక పట్టండి ... తీసేసిన అన్ని పథకాలు పునరుద్ధరిస్తాం. నాపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదు. జైల్లో పెడితే చంద్రబాబు భయం బయోడేటాలో లేదని చెప్పారు. పసుపు సైన్యాన్ని ఇబ్బంది పెట్టిన వారిని వదిలి పెట్టేది లేదు. వడ్డీతో సహా చెల్లిస్తాం. జ్యుడీషియల్ ఎంక్వైరీ వేసి సర్వీస్ నుంచి డిస్మిస్ చేస్తాం. రాష్ట్ర పరిస్థితులు ఏలా ఉన్నాయో మీకు తెలుసు. కష్టకాలంలో నాకు అండగా ఉన్న వ్యక్తి పవన్. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పవన్‌ను ఏపీకి రాకుండా అడ్డుకున్నారు వైసీపీ పేటీఎం బ్యాచ్‌తో జాగ్రత్త. టీడీపీ – జనసేన మధ్య విభేదాలు వచ్చేలా చూస్తున్నారు. ఫేక్ పోస్ట్‌లతో టీడీపీ –జనసేన నేతలు జాగ్రత్తగా ఉండాలి. సైకో జగన్‌ని శాశ్వతంగా తాడేపల్లి ఇంట్లో పెడదాం అని నారా లోకేష్ అన్నారు.

**అవాంతరాలు సృష్టించినా యువగళం ఆపలేదు : ఎంపీ రామ్మోహన్‌నాయుడు**

ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు సృష్టించినా లోకేశ్ యువగళం పాదయాత్రను ఆపకుండా కొనసాగించారని చెప్పారు. కార్యకర్తలకు ఎలా న్యాయం చేయాలనేది ఆయనకు తెలుసన్నారు. ఢిల్లీలో మన గళం వినిపించాలంటే లోక్‌సభ స్థానాల్లోనూ టీడీపీని గెలిపించాలని కోరారు.

**ఇచ్ఛాపురం ఎప్పటికీ టీడీపీ కంచుకోటే : ఎమ్మెల్యే బెందాళం అశోక్**

జగన్ పాలనతో రాష్ట్రం అన్నివిధాలుగా నష్టపోయిందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. రాజకీయాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. ప్రతి కార్యకర్తా చంద్రబాబు, లోకేశ్‌లా ఆలోచించాలన్నారు. నేడు మనందరం పోరాటం చేస్తోంది రాక్షసుడితో. అతడితో పోరాటం చేయాలంటే చాలా జాగ్రత్తగా ఉండాలి. జగన్‌ను ఏ విధంగా గద్దె దించాలనేది ప్రజలంతా ఆలోచించాలి. రాష్ట్రం కోసం పవన్‌కల్యాణ్ మంచి నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకునేందుకు చంద్రబాబుతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఇచ్ఛాపురం ఎప్పటికీ టీడీపీ కంచుకోటగా ఉంటుందని చెప్పారు.



# పగతో ఏపీకి రాజధాని లేకుండా చేశారు

● జగన్ స్వలాభం కోసం హోదా పేరు ఎత్తలేదు ● నమ్మి ఓట్లు వేసినా ప్రజల కోసం జగన్ ఒక్క మంచిపని చేయలేదు ● 54 ప్రాజెక్టుల్లో 12 ప్రాజెక్టులను వైఎస్సార్ పూర్తి చేశారు ● ఒక్క నిమిషానికి నేను వైఎస్సార్ బిడ్డను కాదు అనుకుందాం ● రండి ..ఎవడొస్తాడో చూద్దాం..ఎంత మంది వస్తారో చూద్దాం ● నగరిలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి



తిరుపతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం వైఎస్ జగన్ స్వలాభం కోసం కేంద్ర ప్రభుత్వం వద్ద ఏపీకి ప్రత్యేక హోదా కావాలని అడగడం లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆదివారం తిరుపతిలో షర్మిల పర్యటించారు. వనక్కం అంటూ తమిళంలో మాట్లాడి క్యాడర్‌ను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ పగతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. ఏపీలో ఏ అభివృద్ధి పనులు జరగలేదన్నారు. పదేళ్లుగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఏపీ పరిస్థితి ఉందన్నారు. జగన్ సీఎం కాకముందు హోదా కోసం నిరహారదీక్ష చేశాడని, ఎంపీలతో రాజీనామా చేయించారన్నారు. ఇప్పుడు జగన్ సీఎం అయ్యాక హోదా గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. బీజేపీ ఆశీస్సులు కోసం జగన్, చంద్రబాబు వంగివంగి దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ వెళ్లి ఒక్క పేపరు ముక్క ఇచ్చి వచ్చాడన్నారు. నమ్మి ఓట్లు వేసినా ప్రజల కోసం జగన్ ఒక్క మంచిపని చేయలేదన్నారు. వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఏపీలో అప్పు లేని రైతు లేడని పాలన అంటే ఇదేనా అని జగన్ తీరును ప్రశ్నించారు. జల యజ్ఞం వైఎస్ ఆశయమని.. జగన్ ప్రకటించిన నవరత్నాలలో జలయజ్ఞం ఒకటి అని చెప్పారు. జలయజ్ఞం కోసం ఏం చేశారని నిలదీశారు. 54 ప్రాజెక్టుల్లో 12 ప్రాజెక్టులను వైఎస్సార్ పూర్తి చేశారని, జగన్ ఒక తట్ట మట్టి కూడా వేయలేదని షర్మిల ఆరోపించారు.

**దోపిడీ అంతా జబర్దస్త్ :** నగరి ఎమ్మెల్యే జబర్దస్త్ రోజా అంట కదా?. నియోజకవర్గం లో అంతా జబర్దస్త్ దోపిడీ అంట. ఈవిడ ఒక్కరే కాదు. నియోజకవర్గంలో నలుగురు మంత్రులు అంట కదా?. ఈవిడ అన్నలు, ఈవిడ భర్త అందరూ మంత్రులే నట. నియోజకవర్గంలో అందరూ కలిసి దోపిడీ అంతా జబర్దస్త్. మొత్తం మట్టి దోపిడీ..ఇసుక దోపిడీ.. నియోజక వర్గంలో గ్రావెల్ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు దోపిడీ. ప్లాట్ లు వేస్తే ఈవిడకు కప్పం కట్టాలట కదా. కన్ను పడితే అంతా స్వాహా. ఎక్కడ చూసినా అవినీతి. ఈ రోజా ఒకప్పుడు ఐరెన్ లెగ్. ఐరెన్ లెగ్ అని పిలవబడినప్పుడు మీ మాటలు గుర్తు ఉన్నాయి. వైఎస్సార్ ను పంచ విప్పి కొడతా అని మాట్లాడిన మాటలు గుర్తుకున్నాయి. నాగురించి మాట్లాడే అర్హత లేదు. నన్ను ప్రేమించినంతగా వైఎస్సార్ ఎవరిని ప్రేమించలేదు. వైఎస్సార్ కి గౌరవం లేని చోట ఒక్క నిమిషం కూడా ఉండను. కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ మీద అపారమైన అభిమానం ఉంది కనుకనే కాంగ్రెస్ లో చేరా. ఆంధ్ర రాష్ట్ర హక్కుల కోసం పోరాటం చేస్తామని హామీ ఇస్తేనే నేను కాంగ్రెస్ పార్టీలో చేరా. నేను వైఎస్సార్టీపీని మూయలేదు. కాంగ్రెస్ లో విలీనం చేశా. కాంగ్రెస్ ఉన్నంత వరకు వైఎస్సార్టీపీ కూడా కాంగ్రెస్ లో బాగమై బ్రతికి ఉంటుంది. గొప్ప ఉద్దేశ్యం తోనే ఇక్కడ అడుగు పెట్టా అన్నారు.

**మీరు గాడిదలు కాస్తున్నారా ? :** ప్రత్యేక హోదా భాధ్యత నాపై ఉంది. రోజా కొత్తగా నీతులు చెప్తుంది. తెలంగాణ ప్రభుత్వం డబ్బులు ఇవ్వాలట. అవి నేను తీసుకు రావాలట. డబ్బులు నేను తీసుకు వస్తే మీరు గాడిదలు కాస్తున్నారా ?. అధికారం ఉన్నది మీకు..కేసీఆర్ దోస్తీ మీకు. ఈ 5 ఏళ్లు వాళ్ళతో మీరు అన్నాలు తిన్నారు..స్వీట్లు తినిపించుకున్నారు. పక పక నవ్వుకున్నారు. రాష్ట్ర విభజన సమస్యలు మీకు అప్పుడు కనపడలేదా ?. కనీసం ఒక పేపర్ అయినా ఇచ్చారా ?. వాళ్ళ ఇళ్ళ ముందు ధర్నాలు అయినా చేశారా ?. ఇదే నగరి లో కాలుష్య శుద్ధి కేంద్రాన్ని వైఎస్సార్ ఏర్పాటు చేస్తే కనీసం దాన్ని నడపడం చేతకాదు. ఇక్కడ మరమగ్గాలు ఎక్కువ. వాళ్ళను ఘోరంగా మోసం చేశారు కదా. పవర్ లూమ్ లకు పవర్ స్లాబ్ లు మార్చారు. వెయ్యి రూపాయలు వచ్చే బిల్లును 4 వేలు వచ్చేలా చేశారు. వాళ్ళు బిల్లులు తగ్గించండి అని మొత్తుకున్నా పట్టింపు లేదు. ఈ రోజా ఒక మహిళా మంత్రి. రాష్ట్రంలో అంగన్ వాడిలు,ఆశ వర్కర్ లను పోలీస్ బూటు కాలుతో తొక్కుతున్నారు. పక్క రాష్ట్రంలో పెట్రోల్ ,డీజిల్ ధరలు తక్కువ. ఇక్కడ ఎక్కువ..ఇదేనా పరిపాలన. రోజమ్మ నోరు ఉంది కదా అని పారేసుకోకు. పక్క రాష్ట్రంలో నాపై అధిక ప్రసంగం చేసిన వాళ్ళను జనాలు ఓడగొట్టారు. వాళ్ళు ఇంట్లో కూర్చుని ఉన్నారు. నీ గతి కూడా అంతే...జాగ్రత్త. ఒకడు బాపట్ల లో పిచ్చి కూతలు కూశాడు. వైఎస్సార్ బిడ్డ కాబట్టి అడుగు బయట పెట్ట గలిగింది అంటున్నారు. ఒక్క నిమిషానికి నేను వైఎస్సార్ బిడ్డను కాదు అనుకుందాం. రండి. ఎవడొస్తాడో చూద్దాం..ఎంత మంది వస్తారో చూద్దాం. మీ దమ్ము ఏంటో చూపించండి. ఎవరెంటో చూసుకుందాం. తప్పులు ఎత్తి చూపిస్తుంటే చెల్లెలు అనే ఇంగితం లేదు. వైఎస్సార్సీపీ మొక్కగా ఉన్నప్పుడు నేను నీళ్ళు పోశా..ఎరువు పెట్టా. ఇప్పుడు అది చెట్టు అయింది. చెట్టు అయ్యాక నా అవసరం లేదు అంటున్నారు. ఏ లాభం లేకుండా పార్టీ కోసం పని చేశా. పదవులు కావాలంటే నాకు కావాల్సిన పదవి తీసుకొనే దాన్ని. మీకు దమ్ముంటే రాష్ట్ర హోదా మీద పోరాటం చేయండి. ఆడబిడ్డ అని చూడకుండా తప్పుడు ప్రచారం మానండి. గత 10 ఏళ్ల పాలన లో రాష్ట్రం 50 అడుగులు వెనక్కు వెళ్ళింది. చెప్పుకో దగ్గ ఒక్క అభివృద్ధి లేదు. పాలక పక్షానికి,ప్రతిపక్షానికి రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. 15 ఏళ్లు కావాలని అడిగిన చంద్రబాబుహోదా పై మాట్లాడితే జైల్లో పెట్టించారు. 25 మంది ఎంపిలు అడిగిన జగన్ రెడ్డి హోదా పై మాట మార్చాడు. ఇద్దరికీ బీజేపీ తో పొత్తులు కావాలి. పోటీ పడి పొత్తులు కోరుకుంటున్నారు. బీజేపీ కాళ్ళ మీద పడుతున్నారు. ఈ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది బీజేపీ. హోదా వచ్చి ఉంటే పరిశ్రమలు వచ్చేవి లక్షల్లో ఉద్యోగాలు వచ్చేవన్నారు.

# చర్చలకు రావాలంటూ ఉద్యోగ సంఘాల నేతలకు ఏపీ ప్రభుత్వం ఆహ్వానం

● ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన ఉద్యోగ సంఘాలు ● అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ● రేపు మధ్యాహ్నం సచివాలయంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు

ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో 104 ఉద్యోగ సంఘాలు ఉద్యమ కార్యాచరణ ప్రకటించడంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రేపు చర్చలకు రావాలంటూ ఉద్యోగ సంఘాల నేతలను ప్రభుత్వం ఆహ్వానించింది. ఫిబ్రవరి 12న మధ్యాహ్నం 3.30 గంటలకు సచివాలయానికి రావాలని పిలుపునిచ్చింది. ఉద్యోగ సంఘాల ఉద్యమ కార్యాచరణ నేపథ్యంలో, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై చర్చించాలని మంత్రుల బృందం నిర్ణయించింది. ప్రభుత్వం తమకు రూ.6,700 కోట్లు బకాయిలు పడిందని, గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. నాలుగు డీఏలు, సరెండర్ లీవులు, పదవీ విరమణ బకాయిలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.



## ఏపీలో పొత్తులపై పురందేశ్వరి వ్యాఖ్యలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో పొత్తుల అంశం ఆసక్తికర రూపు దాల్చింది. టీడీపీ, జనసేన మధ్య ఇప్పటికే పొత్తు ఖరారు కాగా... బీజేపీ వైఖరి ఏంటన్నది ఇంకా అధికారికంగా తేలాల్సి ఉంది. దీనిపై ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి స్పందించారు. ఏపీలో పొత్తుపై బీజేపీ అధిష్ఠానం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళతామని, ఎప్పటికప్పుడు సమయానుకూలంగా తమ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. కేవలం పొత్తులపైనే ఆధారపడి తాము ఏ కార్యక్రమాలు చేపట్టబోమని పురందేశ్వరి స్పష్టం చేశారు. తమ ప్రయత్నాలన్నీ పార్టీ బలోపేతం కోసమేనని ఉద్ఘాటించారు. దేశంలో 2014కి ముందు స్కాంల పర్వం ఉండేదని, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక భారతదేశ రూపురేఖలే మారిపోయాయని పురందేశ్వరి కొనియాడారు. యూపీఏ హయాంలో రోజుకు ఒక కిలోమీటరు అయినా రోడ్ల నిర్మాణం జరగలేదని విమర్శించారు. ఉచితాలకు, సంక్షేమానికి తేడా ఉందని అభిప్రాయపడ్డారు.

## ప్రత్యేక విమానంలో విజయవాడ చేరుకున్న పవన్ కల్యాణ్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో జనసేన, టీడీపీ మధ్య పొత్తు కుదిరినప్పటికీ, పొత్తుకు సంబంధించి అనేక అంశాలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఇవాళ జనసేనాని పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. పలు అంశాలను ఓ కొలిక్కి తీసుకురావాలని పవన్ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరిన ఆయన కొద్దిసేపటి కింద విజయవాడ చేరుకున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ కు జనసేన కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గన్నవరం నుంచి రోడ్డు మార్గం ద్వారా పవన్ మంగళగిరి వెళ్లారు. పవన్... టీడీపీ అధినేత చంద్రబాబుతో సమావేశం అయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

## నా అంత అదృష్టవంతుడు ఎవరూ ఉండరు : అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో టీడీపీ శంఖారావం సభ ప్రారంభమైంది. ఈ సభకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సభలో అచ్చెన్నాయుడు ప్రసంగిస్తూ... ఉత్తరాంధ్ర ప్రజలు న్యాయానికి, ధర్మానికి కట్టుబడి ఉంటారని కొనియాడారు. టెక్కలిలో ఈసారి టీడీపీ మెజారిటీ 50 వేలు రావాలని పిలుపునిచ్చారు. తాను టీడీపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండడం వల్ల అనేక పనులతో బిజీగా ఉంటానని, కొన్ని సార్లు నియోజకవర్గానికి రాలేని పరిస్థితులు ఉంటాయని తెలిపారు. అయినప్పటికీ తనంతటి అదృష్టవంతుడు ఎవరూ లేరని, తాను ఎప్పుడు పిలుపునిచ్చినా టెక్కలి ప్రజలు భారీగా తరలి వస్తారంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో టాప్–3 మెజారిటీ వచ్చే నియోజకవర్గాల్లో టెక్కలి నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టెక్కలిలో జరిగిన అభివృద్ధి టీడీపీ వల్లనే అని స్పష్టం చేశారు. లోకేశ్ సహకారంతో టెక్కలిలో ఇంటింటికీ కుళాయి ద్వారా నీళ్లు ఇచ్చానని అచ్చెన్నాయుడు వెల్లడించారు. టీడీపీ హయాంలో 72 శాతం వంశధార ప్రాజెక్టు పూర్తి చేశామని తెలిపారు. వైసీపీ హయాంలో వంశధార మట్టితో నిండిపోయిందని విమర్శించారు. ఈసారి ఎన్నికల్లో టీడీపీకి ఎదురులేదని, మొత్తం 175 స్థానాల్లో విజయభేరి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పులివెందులలోనూ టీడీపీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు అనుకూలంగా ఉన్నారని, వైసీపీని అసహ్యించుకుంటున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు.

## అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేసిన వ్యక్తి చంద్రబాబు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబుపై సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ గోపాలగౌడ ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు కార్మిక, మహిళా శ్రేయోభిలాషి అని కొనియాడారు. నాడు అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేసిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు. దేవెగౌడ, ఐకే గుజ్రాల్ లను ప్రధానమంత్రులుగా చేసిన ఘనత చంద్రబాబుది అని వివరించారు. జీఎంసీ బాలయోగి వంటి దళిత నేతను స్పీకర్ గా చేశారని వెల్లడించారు. చంద్రబాబుపై సీనియర్ జర్నలిస్టు పి.విక్రమ్ రచించిన 'మహా స్వాప్నికుడు' పుస్తకావిష్కరణ నేడు విజయవాడలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ గోపాలగౌడ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. రాజకీయ రంగంలో చంద్రబాబుకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.



# సీఎం రేవంత్‌ను కలిసిన మాజీ మేయర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆదివారం కలిశారు. తాజా రాజకీయాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇటీవల జిహెచ్ఎంసి మాజీ డివ్యూటీ మేయర్ బాబా ఫసియొద్దిన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యూహాత్మకంగా రాజకీయాలు చేపడుతున్న తరుణంలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గా పని చసిన బొంతు రామ్మోహన్ సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని కలిసిన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త విధానం మలువు తిరుగుతుందని చర్చ జరుగుతుంది.కార్పొరేటర్ శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇక తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పతనం మొదలైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన వారిలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు.

# ఇరిగేషన్ శ్వేతపత్రంపై చర్చకు సన్నద్ధం



- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం, ఉత్తమ్ కుమార్ దిశానిర్దేశం

హైదరాబాద్: ప్రజాభవన్లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. సోమవారం అసెంబ్లీలో నీటిపారుదలశాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్న తరుణంలో ప్రజాభవన్లో ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నీటిపారుదల తీరుతెన్నులపై జరిగే చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం, మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశం చేశారు.

కృాఎష్ణా ప్రాజెక్టులు బోర్డుకు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో జరిగిన అనేక అంశాలపై ఎమ్మెల్యేలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యేలకు మంత్రి ఉత్తమ్ వివరించనున్నారు. ఈనెల13వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టోని మేడిగడ్డ బ్యారేజ్ను రేవంత్, ఎమ్మెల్యేలు సందర్శించనున్నారు. ఎమ్మెల్యేలు మేడిగడ్డ సందర్శనపై సీఎల్పీ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

మరోవైపు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కట్టడాల్లో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ సర్కార్ దృాఎష్టిపెట్టింది. కేసీఆర్ సర్కార్.. ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం, మిషన్ భగీరథ, సచివాలయం, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహాలను నిర్మించింది. అయితే వాటికి టెండర్లు పిలిచినప్పుడు ఒక అంచనా ఉండగా.. నిర్మాణం జరిగినప్పుడు అమాంతంగా అంచనాలను పెంచేసి.. జేబులు నింపుకున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీనిపై దృాఎష్టి సారించిన రేవంత్ సర్కార్ దర్యాప్తునకు ఆదేశించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలన్నీ ఒక్కొక్కటిగా బయటపడడం సంచలనంగా మారింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో భారీగా అవకతవకలను విజిలెన్స్ గుర్తించింది. దీంతో ప్రాజెక్టు భవితవ్యమే ప్రమాదంలో పడటంతో.. కాళేశ్వరం ప్రస్తుత పరిస్థితిని అన్ని పార్టీల నేతలకు చూపాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఈనెల 13న అఖిలపక్షంతో మేడిగడ్డ పర్యటన చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ బ్యారేజ్కు సంబంధించి కేసీఆర్ సర్కార్ భారీగా అంచనాలను పెంచేసినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది.

మిషన్ భగీరథ పథకంలో అవకతవకలు జరిగాయంటూ సీఎం రేవంతడ్డి విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. మెటీరియల్ కొనుగోలు వ్యవహారంలో గోల్మాల్ జరిగినట్టు, పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నారనే ఫిర్యాదులు రావడంతో మిషన్ భగీరథ పైప్లైన్ పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు ఈ పథకంలో 7 వేల కోట్ల మేర అవినీతి జరిగిందంటూ.. విజిలెన్స్ విభాగం అంతర్గత నివేదిక సమర్పించింది.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్టుల్లో మిషన్ భగీరథ కూడా ఒకటి. భారీ ఖర్చుతో చేపట్టారు. అయితే.. ఇందులో పెద్దఎత్తున అవినీతి జరిగిందని.. పైపుల పేరుతో స్కామ్ చేశారని విమర్శలు ఉన్నాయి. వాటి లెక్క తేల్చేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ ప్రాజెక్టుపై విచారణ ప్రారంభమైతే బీఆర్ఎస్ నేతలకు ఉచ్చు బిగుసుకోవడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు.. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయ నిర్మాణాలపై విచారణ జరిపిస్తామన్నారు రేవంతడ్డి.

# రాష్ట్రంలో భారీగా ఎంపీడీవోలు, ఎమ్మార్వోల బదిలీ

- 395 మంది ఎంపీడీవోలకు స్థానచలనం
- 132 మంది తహసీల్దార్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసిన సర్కార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. తాజాగా, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని 395 మంది ఎంపీడీవోలకు స్థానచలనం కలిగించింది. సొంత జిల్లాలో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకు పైగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేయాలని డిసెంబర్ లో ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో తెలంగాణలో ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. శనివారం రెవెన్యూ శాఖలో తహసీల్దార్లను, డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. కాగా, ఇతర శాఖల్లోనూ త్వరలోనే బదిలీలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం రెవెన్యూ శాఖలో 132 మంది తహసీల్దార్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో 11 మందికి పోస్టింగ్ ఇవ్వకుండా సర్కారు పెండింగ్ లో ఉంచింది.

అయితే, కొంతకాలంగా వెయిటింగ్ లో ఉన్న 13 మందికి కొత్తగా పోస్టింగ్ ఇచ్చింది. మల్టి జోన్ – 1లో 69 మంది తహసీల్దార్లను బదిలీ చేసింది. ఈ ఏడాది జూన్ 30 తర్వాత రిటైర్ కాబోతున్న మరో 15 మంది తహసీల్దార్లకు సూపరింటెండెంట్/డీఏవోలుగా పదోన్నతి కల్పిస్తూ ట్రాన్స్ ఫర్ చేసింది. మల్టి జోన్ – 2 లో మొత్తం 43 మంది ఎమ్మార్వోలకు స్థానచలనం కల్పించింది. త్వరలో రిటైర్ కాబోతున్న మరో ఐదుగురికి పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్ ఇచ్చింది.

మరోవైపు, రాష్ట్రంలో గ్రామస్థాయిలో రెవెన్యూ విభాగాన్ని పటిష్టం చేసేందుకు గ్రామ రెవెన్యూ సహాయకుల వ్యవస్థను వునరుద్ధరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

గత ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి ఇతర శాఖల్లో సర్దుబాటు చేసిన విషయం తెలిసిందే. చట్ట పరిమితులు, న్యాయ వివాదాలు, ఇతర విభాగాల్లో చేరిన వీఆర్ఏల సర్వీసుల వునరుద్ధరణ, ఇతర సమస్యలపై అధ్యయనం చేయడానికి ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు.

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లను కమిటీలో సభ్యులుగా నియమించారు. వీఆర్ఏలకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి, వీలైనంత త్వరగా సిఫార్సులు ఇవ్వాలని అన్నారు.

వీఆర్ఏ వ్యవస్థ వునరుద్ధరణ, చట్ట పరిమితి, ఇతర విభాగాల్లో సర్వీసుల వునరుద్ధరణ, న్యాయ వివాదాలు, ఇతర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది.

# 20 నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్రలు

- 5 పార్లమెంట్ క్లస్టర్ లలో 5 యాత్రల నిర్వహణ
- తెలంగాణలో అన్ని ఎంపీ సీట్లకు పోటీ చేస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః 20 నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్రలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి దేశ వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. ప్రజలు నరేంద్ర మోడీకి కమలం వువ్వుకే ఓటేసేందుకు ముందే నిర్ణయం తీసుకున్నారని, తెలంగాణ లో బీజేపీ అన్ని స్థానాలకు పోటీ చేయబోతున్నామన్నారు. తెలంగాణ ప్రజల మద్దతు, ఆశీస్సుల కోసం 5 యాత్రలు నిర్వహించాలని ఫిబ్రవరి 20 నుండి మార్చి ఒకటి వరకు యాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 5 పార్లమెంట్ క్లస్టర్ లలో 5 విజయ సంకల్ప యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలకు క్లస్టర్ వారీగా పేర్లు పెట్టినట్లు, భువన గిరి, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్ , హైదరా బాద్ పార్లమెంట్ పరిధిలో జరిగే యాత్ర కి భాగ్యనగరం అని పేరును ఖరారు చేసినట్లు తెలిపారు. కరీంనగర్ , మెదక్ , జహీరాబాద్, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో జరిగే యాత్రకు శాతవాహన అని, అదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జరిగే యాత్రకు కొమురం భీమ్ అని పేరును నిర్ణయించినట్లు వెల్లడించారు. వీటితో పాటు మహ బూబ్ నగర్, నాగర కర్నూల్, నల్గొండ పార్లమెంట్ పరిధిలో జరిగే యాత్రకు కృాఎష్ణమ్మ అని, ఖమ్మం, వరంగల్, మహబూబ్ బాద్ పార్లమెంట్ పరిధిలో జరిగే యాత్ర కాకతీయ అని పేర్లను పెట్టారు. ప్రతి రోజు 2, 3 అసెంబ్లీ లని ఒక్కో యాత్ర కవర్ చేస్తుందని, ముఖ్య నేతలు అందరూ అన్ని యాత్రల్లో పాల్గొంటారన్నారు. ఈ యాత్రల సందర్భంగా ఎక్కువ రోడ్ షో లు ఉంటాయన్నారు కిషన్ రెడ్డి. అన్ని యాత్రలు హైదరాబాద్ లో ముగిసే విధంగా ప్లాన్ చేస్తున్నామని, హైదరాబాద్ పార్లమెంట్ లో గెలిచేందుకు పోటీ చేస్తాం ఎంఐఎంను మట్టి కరిపి స్తామన్నారు. చాలా రాష్ట్రాల్లో బీజేపీ కి కాంగ్రెస్ పోటీ కాదని, తెలంగాణ లో బిజెపికి పోటీ కాంగ్రెస్ అని భావిస్తున్నామన్నారు. ఖమ్మం, నల్గొండ లలో కూడా బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని, కుటుంబ, అవినీతి పార్టీలకి నీతి కోసం ధర్మం కోసం పని చేస్తున్న బీజేపీ కి మధ్య పోటీ అని ఆయన వ్యాఖ్యా నించారు. అంతే కాకుండా.. ఈ ఎన్నికలు దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం. సుస్థిరతకు అస్థిరత కు మధ్య జరుగుతున్న ఎన్నికలు.. బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ, రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ లు ఉన్నాయి. మేడిగడ్డ కు మేము ఇంతకు ముందే వెళ్లి వచ్చాము. వాళ్లతో వెళ్లాల్సిన అవసరం లేదు. కెఆర్ఎంబి పై ఏపి, తెలంగాణ ప్రభుత్వాలు కూర్చొని మాట్లాడు కోవాలి. మా స్టాండ్ ఏందో అసెంబ్లీ లో, అసెంబ్లీ బయట చెబుతాం. అని కిషన్ రెడ్డి అన్నారు.

# బీసీల తిరుగుబాటు తప్పదు

- బీసీల బడ్జెట్ రూ. 20వేల కోట్లకు పెంచాలి
- బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి
- 12 బీసీ కుల ఫెడరేషన్లకు రూ.2వేల కోట్ల చొప్పున ఇవ్వాలి
- ఒక్కో బీసీ కుటుంబానికి రూ.10లక్షలతో ఆదుకోవాలి
- కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- బీసీ సంఘం సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల బడ్జెట్‌ను రూ.20వేల కోట్లకు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో కొత్త స్కీమ్‌ల ప్రస్తావన లేదని, చేతి వృత్తులు, కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. ఆదివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్లకు రూ.10వేల కోట్లు కేటాయించాలని, 12 బీసీ కుల ఫెడరేషన్లకు నిధులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణలో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెటు 2లక్షల 75 వేల కోట్ల బడ్జెటులో బీసీలకు 8000 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. బడ్జెటులో కొత్త స్కీములు ఏమీ లేవు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్ లు, మెస్ చార్జీలు పెంచే ప్రస్తావన లేదు. అలాగే కాలేజీ కోర్సులు చదివే విద్యార్థులకు మొత్తం ఫీజులు రియంబర్స్మెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయింపు లేదు. మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ పెంచాలన్నిరు. హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత మంత్రులు, కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావలసిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. విద్యార్థుల భవిష్యత్ దిబ్బ తిస్తున్నారు. ఇదేం న్యాయం? బలహీన వర్గాలను చిన్నచూపు చూస్తారా? అని ప్రశ్నించారు.

**బీజేపీ నేతలు కేంద్రం పై ఒత్తిడి పెంచాలి :** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టే విధంగా బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. గత వారం రోజుల ఢిల్లీ పర్యటనపై వివరణ ఇచ్చారు. బీసీల డిమాండ్లపై జంతర్ మంతర్ వద్ద రెండు రోజులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన 90 మంది ఎంపీలతో పాటు కేంద్ర మంత్రులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. బీసీ బిల్లును వ్యతిరేకించే రాజకీయ పార్టీలను వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడిస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు సి.రాజేందర్, నందగోపాల్, జిల్లపల్లి అంజి, రాజ్ కుమార్, పగిళ్ల సతీష్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌ను విమర్శించిన వాళ్లు మూర్ఖులే

- కేసీఆర్ ముక్కు నేలకు రాసిన తర్వాతే నల్గొండలో అడుగుపెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కారు నిన్న బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. నల్గొండలో ఆయన మాట్లాడుతూ... అన్ని రంగాలకు బడ్జెట్ లో సమ ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేశారు. తమ బడ్జెట్ లో వాస్తవికత ఉందని అన్నారు. కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, తాము కూడా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని, నిన్న తాము ప్రకటించింది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని కోమటిరెడ్డి వివరణ ఇచ్చారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. త్వరలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. తమ బడ్జెట్ ను విమర్శించిన వాళ్లు మూర్ఖులేనని హరీశ్ రావు, కేటీఆర్ లను ఉద్దేశించి పరోక్షంగా విమర్శించారు. బీఆర్ఎస్ నేతలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. కుర్చీ వేసుకుని కూర్చుని ఎస్ఎల్ బీసీ పనులు పూర్తి చేయిస్తానన్న కేసీఆర్ మాట నిలబెట్టుకున్నారా? అని కోమటిరెడ్డి నిలదీశారు. కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని నల్గొండ వస్తారు? ముక్కు నేలకు రాసి నల్గొండలో అడుగుపెట్టాలి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఈ నెల 13న నల్గొండలో కేసీఆర్ సభకు వ్యతిరేకంగా నిరసన తెలువుతామని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

# బాల్క సుమన్‌కు నోటీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మరోసారి నోరుపారేసుకున్నారు. ముఖ్యమంత్రికి చెప్పు చూపించడంపై సుమన్‌కు తెలంగాణ పోలీసులు నోటీసులు పంపించారు. ఈ నోటీసులపై స్పందించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో సుమన్ మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ ఒక క్రిమినల్ అని.. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన ఒక దొంగ అని ఆరోపించారు. నిన్ననే సుప్రీంకోర్టు రేవంత్‌కు ఆ కేసులో నోటీసు కూడా ఇచ్చిందని తెలిపారు. ఆయననే ఒక క్రిమినల్ అయినప్పుడు అతని నుంచి ఇంతకంటే గొప్పగా ఏం ఆశిస్తామని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన అంటే నిర్బంధం, నయవంచన అన్నట్టుగా తయారైందని మండిపడ్డారు. ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఇప్పటికైనా ఆపేయాలన్నారు. తాను పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశానని కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతోందని.. మరి ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన రేవంత్ కూడా అవే వ్యాఖ్యలు చేశారని చెప్పారు. అలాంటప్పుడు ఆయనపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, తమ పార్టీ నేతలపై పరుష పదజాలం వాడుతున్న కాంగ్రెస్ నేతలపై కూడా కేసులు పెట్టాలన్నారు. కానీ ఇప్పటిదాకా తాము ఎన్ని ఫిర్యాదులు చేసినా కేసు నమోదు చేయడం లేదన్నారు. తమ నేతలపై కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని బాల్క సుమన్ హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని అడ్డుకుంటోంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫిబ్రవరి 14వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జన్మదినమని మాజీ ఎంపీ వి హనుమంతరావు తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా సంజీవయ్య జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. 13వ తేదీన రైతులు ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్నారన్నారు. ఆందోళన రెండు రోజుల ముందే ఢిల్లీలోకి రైతులు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వీహెచ్ అన్నారు. రైతులకు ఎన్నో చేశానంటూ ప్రధాని మోదీ గొప్పలు చెబుతున్నారన్నారు. రైతుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అడ్డు కుంటోందని వీహెచ్ అన్నారు. అన్నదాతల నోట్లో మోదీ మట్టి కొడుతున్నారన్నారు. రైతులను ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునే అంశాలను ఖండిస్తున్నానని వీహెచ్ అన్నారు. రైతులకు మాట్లాడే హక్కు లేకుండా మోదీ చేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా రైతులు ఓట్లు వేస్తారన్నారు. సెక్యులర్ గా ప్రజల సమస్య లు తెలుసుకుని పార్టీలకు ఓటు వేయాలన్నారు. రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన తిరిగి న్యాయ యాత్ర చేస్తున్నారని అలాంటి ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని వీహెచ్ తెలిపారు.

# మేడారం జాతరకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుందన్నారు. ఈ నెల 23 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదే విధంగా గవర్నర్తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ కుంభమేళా..మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. కాగా, ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం జాతర జరుగనున్నది.

# సోనియా గాంధీతో మాజీ కేంద్ర మంత్రి సర్వే సమావేశం



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: ఏఐసిసి అదినేత్రి సోనియా గాంధీతో మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో జాతీయ నాయకత్వం సీనియర్ కాంగ్రెస్ నాయకులను పిలిపించుకొని తాజా రాజకీయాలపై ప్రత్యేకంగా చర్చలు జరువుతున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా రోజుల తర్వాత సోనియామ్మ తో ఆనందాన్ని పంచుకుంటూ ఆమెను నవ్విస్తూ అనేక విషయాలపై రాష్ట్ర రాజకీయాలపై అమ్మతో చర్చిస్తూ మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సీనియర్ నాయకుల ఆలోచన నేపథ్యంతోనే భవిష్యత్తు రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం.

# సీఎంలో టీడీపీ లక్షణాలు పోయినట్టు లేదు

**బీఆర్ఎస్ నేత వినోద్ కుమార్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తెలంగాణ చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణం గుర్తులను తొలగించేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. చార్మినార్, కాకతీయ కళాతోరణం రాచరికవు చిహ్నాలంటూ ముఖ్యమంత్రి పీఠం నుంచి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేన్ని సూచిస్తోంది? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు. 11, 12 శతాబ్దాల్లో దక్షిణ భారతదేశ పాలకులుగా ఖ్యాతి గడించిన కాకతీయులు రాచరికం నుంచి వచ్చిన వాళ్లు కాదని స్పష్టం చేశారు. వారు పేదల కోసం పాటుపడిన మహనీయులు అని కొనియాడారు. కాకతీయుల ఘనచరిత్రకు నిలువెత్తు నిదర్శనం కాకతీయ కళాతోరణం అని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక సారనాథ్ స్థూపం నుంచి 3 సింహాల గుర్తును, అశోక చక్రం చిహ్నాలను భారతదేశ అధికారిక చిహ్నంలోకి తీసుకున్నారని, మరి అవి రాచరిక వ్యవస్థకు సంకేతాలు కాదా అని వినోద్ ప్రశ్నించారు. సీఎంకు ఇంకా టీడీపీ నుంచి వచ్చిన లక్షణాలు పోయినట్టు లేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భాష, యాస, వ్యవసాయం, చరిత్రను తుడిచేయాలని ఆంధ్రా పాలకులు భావించారని, ఇప్పుడు ఈ ముఖ్యమంత్రి కూడా వాళ్లలాగానే ఆలోచిస్తున్నాడని విమర్శించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 12 ఫిబ్రవరి 2024

suryaeditpage@gmail.com

## ప్రేమికుల రోజు




మనసు మాట వినదు
ఊహల్లో గుస గుస లు
ఊపిరిలో సవ్వడులు
ఏమిటో ఇదంతా అనుకుంటే
హృదయం లో ఉన్నదొక్కటే
అదే నా చెలి ప్రేమ
అదే అదే నా తొలి ప్రేమ
కొత్త కొత్త గా ఉన్నట్లు
తొలి సంధ్య గుబులు
ఊహలకు రెక్కలు
ప్రేమ కు మొగ్గలు
వికసించేదే "ప్రేమికుల రోజు"
అందుకే ప్రేమంటే ఉత్సాహం
ప్రేమంటే ఉరకలు వేసే
నేటి యువతరం
ప్రేమకు దాసోహం
ప్రేమా జిందాబాద్!

ఎల్. ప్రఫుల్ల చంద్ర, 6300546700


## అస్పష్ట భయం



లోతైన లోయలోకి
బలవంతంగా ఎవరో
తోసి వేస్తున్నారు
వాళ్ల ముఖాలు
నక్క ముఖాల్లా ఉన్నాయి.
గొర్రెల మందపై
దాడి చేసే కిరాతకపు
అడవి కుక్కల్లా ఉన్నారు
దుర్మార్గంగా చంపడమే
వాటి స్వభావంలా ఉన్నది.
పట్ట పగలు కూడా
భయం నీడలా వెంటాడుతున్నది
వెనక నుండి ఎవరో
అపరిచిత వ్యక్తులు
కత్తులు గొడ్డళ్ళతో
దాడికి ప్రయత్నిస్తున్నారు.
అర్ధరాత్రి గాఢ నిద్రను
కౌగిలించుకున్నప్పుడు
అకస్మాత్తుగా మెలకువ వస్తుంది
గోడ గడియారంలోని
ములికి శబ్దం కూడా
బాంబు లాంటి ధ్వనిలా
చెవులు గింగురులు పోయేలా
గదిలో ప్రతిధ్వనిస్తుంది.
ఎవరో ఇద్దరు మాట్లాడుకుంటున్న
నా గురించే అనుకుంటాను
బహుశా నన్ను చంపడానికి
రకరకాల ప్రణాళికలు
వేస్తున్నారని అనిపిస్తుంది.
అందరూ ఆస్వాదించే
వెన్నెల కూడా
మా లెక్కల మాస్టారులా
కర్ర పట్టుకొని వీపున
ఎడాపెడా బాదినట్లు తోస్తుంది.
ఆ ఇంట్లో సంచరించే పిల్లి
తరచుగా పులిలా మారి
వేటాడి వెంటాడి
రక్తపు మడుగులో పడేస్తుంది.
రక్తం... రక్తం... రక్తం
ఎటు చూసినా ఎర్రని రక్తం
తనువులో అణువణువులో ఉన్న
రక్తాన్ని చూస్తే ఇప్పటికీ
నాకు చావు వాసన వస్తుంది.

ఈ. వెంకటేష్
9505973521

## జీవనది



కొత్తేమీ కాదు
కన్నీటి వెచ్చదనంలో
గుండె చలికాసుకోవడం
మనసు కునుకు తీయడం..!!
అలవాటైన ప్రాణమే
అమ్మ దూరంతో
ఆలింగనం చేసుకుని
ఏ కష్టమొచ్చినా
నేనున్నానంటూ  చెక్కిలి మీద
నులివెచ్చని ముద్దులతో స్పృశిస్తోంది..!!
మోయలేని భారాన్ని
అవలీలగా తీసుకొస్తూ
దాయలేని దుఃఖాన్ని
ఎక్కిళ్ళతోనైనా బయటకు నెట్టేస్తుంది...!!
మౌనాన్ని తొడుక్కుని
నిశ్శబ్దాన్ని హత్తుకుని
కన్నీటిని దిగమింగేయడం
అసలు కొత్తేమీ కానేకాదు...!!
ఎందుకో తెలీదు
ఎంత రాటుదేలినప్పటికీ
కొన్ని మాటల దెబ్బలకో
అపనిందల పిడిగుద్దులకో
గుండె పసిబిడ్డలా గుక్కపెట్టి
వెక్కి వెక్కి ఏడుస్తోంది
జీవనదిలా మారిన
కన్నీటిలో మునిగి తేలుతూ...!!


యు.ఎల్.ఎన్.సింహా
7702280542

# వేదం నేర్పిన విద్వత్సభలు, చర్చలు, గోష్టులు, మీమాంసలు, తర్కాలే



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-11



'దేవతలను స్తుతించేది ఋగ్వేదం. ఋగ్వేదంలోని మంత్రాలను ఋక్కులు అంటారు. యజ్ఞయాగాది క్రతువులు, వాటి విధి విధానాన్ని నిర్దేశించేది యజుర్వేదం. యజుర్వేదంలోని మంత్రాలను యజస్సులు అంటారు. యజ్ఞం ఒక బృహత్కార్యం, ఒక సత్కార్యం, ఒక సమాజ కళ్యాణ కార్యం అవుతుంది. యజ్ఞం ఒక్కడికే సాధ్యం కానిది. చాలామంది అవసరం అవుతారు. యజ్ఞం కోసం కొందరు జనులు ఏకం కావాలి. యజ్ఞం ఐకమత్యం నేర్పుతుంది. నలుగురు కలిసి చేసిన బృహత్కార్యం యజ్ఞం అవుతుంది. ఈ బృహత్కార్యానికి ఎవరో పదిమంది కలుస్తే సరిపోరు. నిపుణులు, ప్రత్యేక విద్యలో నైపుణ్యం కలవారు కలిసి పని చేస్తేనే యజ్ఞం అవుతుంది. యజ్ఞం అనగానే స్ఫురించేది యజ్ఞకుండం, యజ్ఞవాటిక లాంటివి. యజ్ఞకుండానికి గుంట తవ్వేవారు కావాలి. కుండ నిర్మాణానికి ఇటుకలు కావాలి. ఇటుకలు చేసేవారు, ఇటుకలు తెచ్చే బండి, బండికి కట్టిన పశువులు, బండి తోలేవాడు, ఇటుకతో కుండ నిర్మించే వాస్తు శిల్పి కావాలి. ఇప్పటికి కుండ మాత్రమే సిద్ధం అయింది'.

'యజ్ఞానికి కావాల్సిన తగిన సమిధలు నిర్ణయించే శాస్త్రజ్ఞులు కావాలి. యజ్ఞం సామాజిక కార్యం. ఇది సమాజానికి ఉపకరించేది కావాలి. వేదం కొన్ని రకాల సమిధలు మాత్రమే యజ్ఞానికి విధించింది. అవే కావాలి. ఇవి తెచ్చేవారు కావాలి. సమిధలు ఇచ్చే చెట్టును ప్రార్థించే మంత్రాలు కూడా వేదంలో ఉన్నాయి. అడవుల ప్రాధాన్యతను ఎప్పుడో వేదం గుర్తించింది. సమిధలు యజ్ఞవాటికకు చేర్చడం కూడా ఒక ప్రక్రియే. అది కూడా శాస్త్రయుక్తంగా జరగాలి. యజ్ఞకుండం, సమిధలకు ఇంత పరిశ్రమ అవసరం. యజ్ఞకుండంలో అగ్ని రగిల్చాలి. ఆహుతులకు ఆవు నేయి కావాలి. అది పొందడం కూడా ఒక ప్రక్రియే. యజ్ఞం చేయడానికి హోతలు కావాలి. వారికి శిక్షణ ఇవ్వడానికి గురుకులాలు కావాలి. వేదం తెలిసిన గురువులు దొరకాలి. యజ్ఞానికి ఇంకా అనేకం కావాలి. యజ్ఞం జరిగే చోట విద్వత్సభలు, చర్చలు, గోష్టులు, మీమాంసలు, తర్కాలు నిర్వహించాలి. నేటి సెమినార్లు, శిక్షణలు, వర్క్ షాపులు వేదం నుండి నేర్చుకున్నవే!.

'యజ్ఞం మానవ జాతికి అనేకం నేర్పింది. సంఘం, సమాజం, కలిసిమెలిసి పనిచేయడం, శ్రమ విభజన, విద్య, నైపుణ్యం, బోధన, శిక్షణ, సంపద పరిరక్షణ, ఉపయోగం, సమాజ క్షేమం, సంఘ క్షేమం, విశ్వ శ్రేయస్సు, మానవ కల్యాణం ఇలా అనేకం నేర్పింది యజ్ఞం. మనం తినే మెతుకు కోసం, తాగే నీటికోసం, ఎన్నో యజ్ఞాలు జరిగాయి. జరుగుతున్నాయి. జరుగనున్నాయి. వేదం ఇంతమంది శ్రమకు కర్త అయింది. మానవ కల్యాణం కోసం జరిగే ప్రతి బృహత్కార్యమూ యజ్ఞమే!'.

'హయమేధం, అజమేధం లాంటి యజ్ఞ యాగాదులలో పశుహింస విధించబడింది. అయితే పాశ్చాత్య విద్వాంసులు, వేదంలోని మహత్తరమైన విషయాలను వదిలి, కేవలం యజ్ఞాల్లోని పశుహింస ఆధారంగా "వేదం ఆర్యుల ఆటవిక జీవనం" అని నిశ్చయించారు. కొందరు భారతీయ మేధావులు అది నమ్మారు కూడా! పాశ్చాత్య విద్వాంసులు వేదాన్ని అధ్యయనం చేశారు. కొంతమేరకు వారి పరిధిలో అర్థం చేసుకున్నారు. అర్థం చేసుకున్న దాని ఆధారంగా భారతీయ సంస్కృతి మీద దాడి చేశారు. భారత మేధావులను నమ్మించారు. వేదంలో పాశ్చాత్యులు ఈనాటికీ కనీవినీ ఎరుగని అంశాలున్నాయి. వీటన్నిటినీ విడిచి కేవలం జంతు వధ మీదనే ఆధారపడి వేదాన్ని అపఖ్యాతి పాలుచేయడం ఎందుకు? భారత ధర్మాన్నీ, భారత తాత్త్వికతనూ కించపరచడం వారి ప్రధాన ఉద్దేశం. భారతీయులు వేదకాలంలో ముమ్మాటికీ మాంసాహారులే. అనంతర కాలంలో వారు శాకాహార ప్రాశస్త్యం గుర్తించారు. పాశ్చాత్యులు ఇంకా గుర్తించాల్సి ఉంది. వేదకాలంలో స్వంతానికి కాకుండా సంఘానికి ఉపయోగపడ్డప్పుడు మాత్రమే యజ్ఞంలో పశువధ చేశారు. ఆహారం కోసం జంతువును వధించడం తప్పు కాదు. దానిని దేవతలకు అర్పించి భుజించడం ఒక విశేషం. యజ్ఞం ఆ విశిష్టతను సంతరించుకుంది'.

'యజ్ఞంలో జంతువును వధించడం కాదు, బలి ఇవ్వడం జరిగింది. బలి అంటే త్యాగం. దేవతలు మనకు అనేక ఉపకారాలు చేస్తున్నారు. వారికి ప్రత్యుపకారం అసాధ్యం. లాంఛనంగా వారికి ఏదైనా అర్పించాలి అనిపిస్తుంది. ఏమి అర్పించగలం? జంతువును అర్పిస్తాం. తన ఆహారానికి చంపడానికి, దేవతకు అర్పించడానికీ, బలి ఇవ్వడానికీ చాలా అంతరం ఉంది. వధించడం తన కోసం. బలి కృతజ్ఞతా పూర్వకం! వేదంలో "స్వాహా" అనే పదం వస్తుంది. ఇది సుమారు "అంకితం", "అర్పణం" అనే అర్థంలో వస్తుంది. స్వాహా అనే పదంలో "స్వంఆంహా" అనే అక్షరాలున్నాయి. తనకున్న ఆసాంతం అర్పిస్తున్నాను అని దీనర్థం. అందరూ ఆత్మార్పణం చేయలేరు. అందరూ ఆత్మార్పణం చేస్తే సమాజం నిలవదు. కాబట్టి ఆత్మార్పణకు ప్రత్యామ్నాయంగా జంతుబలి ఇచ్చేవారు. సకల ప్రాణులతో మమేకం కావడం స్వాహా అవుతుంది. సకలమూ తానే అనుకోవడం, "ఆత్మవత్సర్వ భూతాని స్వాహా" అవుతుంది. తనలో భగవంతుని దర్శించడం "అహం బ్రహ్మాస్మి" అనుకోవడం స్వాహా ఉటుంది. బలి ఒక్క వేదానికీ, ఒక్క భారత ధర్మానికి మాత్రం పరిమితం కాదు. భారతజాతి జంతుబలికి బదులు కొబ్బరికాయ సమర్పించుకునే ఉన్నత దశకు వచ్చింది. నారికేళంలో హింసలేదు. రక్తం బదులు నీరు ప్రవహిస్తుంది'.

'రామాయణంలో అంబరీషుడి, శునశ్శేపుడి కథ చదువుతే విశ్వామిత్రుడు పశుబలి లేకుండానే యజ్ఞఫలం కలిగించిన విషయం అర్థం చేసుకోవచ్చు. విశ్వామిత్రుడు శునశ్శేపుడిని రక్షించి, నరబలినీ, పశుబలినీ మాన్పించిన ఉదంతం అవగతమౌతుంది. అదొక మహాత్కార్యంగా భావించాలి. వేదంలో అధ్వర యజ్ఞం గురించి చెప్పడం జరిగింది. అధ్వర యజ్ఞం అహింసా యజ్ఞం అవుతుంది. కొందరైతే యజ్ఞమే అధ్వరం అంటారు. అంటే యజ్ఞాలన్నీ అహింసాలే! వేదంలో కొన్ని పశువుల పేర్లు యజ్ఞసంబంధంగా చెప్పారు. వేదం పరోక్షవాది. దాని అంతరార్థాలు వేరు. పశువుల పేర్లు సంకేతాలు మాత్రమే! అవి వాస్తవంగా కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాలు. వీటిని ఆత్మజ్ఞానం అనే అగ్నిలో హవనం చేయాలని అర్థం.'

'కర్మవాదులు ఈ అర్థాన్ని గ్రహించలేరు. వారు స్వప్రయోజనాల కోసం యజ్ఞాలు చేస్తారు. ఈ కర్మకాండను ఆచార్యులు, మహాత్ములు ఖండించారు. వారు వేదాలను నిరసించనూలేదు, ఖండించనూలేదు. వేదానికి మనిషి మీద అనంతమైన విశ్వాసం. మానవుడు నిష్కల్మష, పవిత్ర జీవనం ఏర్పరుచుకోవాలని వేదం అనేక చోట్ల ఆదేశించింది. ఒక పవిత్ర జీవి, ఒక ఆత్మార్పణం చేసిన మహానుభావుడు, ఒక లోక కల్యాణం సాధించిన మహాపురుషుడు భగవానుడు అవుతున్నాడు. వేదం మనిషిని "సమిధాసి" అన్నది. మనిషి సమిధ వంటి పవిత్రుడు అని దీనర్థం. సమిధ తాను జ్వలిస్తుంది. అన్యులకు కాంతినీ, వేడినీ ప్రసాదిస్తుంది. మానవుడు అలాంటివాడు కావాలని వేదం ఆశిస్తుంది. ఆత్మ సమర్పణయే యజ్ఞ స్వరూపం. దానితోనే లోక కల్యాణం, లోక హితం, లోక శాంతి, లోక కాంతి'.

'వేదానికి తొలినుంచీ ఒక అపకారం జరిగింది. వేదం తొలుత సాహిత్యం. కర్మకాండ తరువాత చేరింది. బహుశః కర్మకాండ వల్లనే వేదం ఇంతకాలం నిలిచిందేమో! అయితే కర్మకాండ సాహిత్యానికి గ్రహణం పట్టించింది. కర్మకాండ స్వప్రయోజనపరులకు ఉపయోగపడింది. వేదం వారి చేతి కీలుబొమ్మ అయింది. వేదానికి సాహిత్యం ఉందని జనానికి తెలియకుండా పోయింది. గౌతమ బుద్ధుని దగ్గరనుంచి రామానుజునిదాకా అందరూ వేదపు శ్రేయోభిలాషులే. వారు నిరసించింది కర్మకాండనే! జగద్గురువు ఆదిశంకరుడు విసిగిపోయాడు. "అవిద్యద్విషయం కర్మ" అని ఉపనిషత్తులను ఆశ్రయించాడు. కేవలం కర్మకాండను దృష్టిలో పెట్టుకుని పాశ్చాత్య విద్వాంసులు వేద సమాజాన్ని వక్రీకరించారు. వారి వక్రభాష్యాలకు ఆధునిక వేదవ్యాఖ్యాతలు స్పందించారు. వారి వేదంలోని పదాలకు ఆధ్యాత్మిక అర్థాలు వెదకడానికి కృషి చేస్తున్నారు'.

'మానవుడి మహిమను, శక్తిని, అప్రతిహిత ప్రభావాన్ని యజుర్వేదం గుర్తించింది. యజుర్వేదంలో నరుడి వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని అనేక చోట్ల ప్రస్తావించి స్తుతించింది. మానవుడు పరిపూర్ణుడు కావాలి. అతడికి ఆత్మజ్ఞానం కలగాలి. అతడు సమర్థుడు. వాటిని సాధించగలడు. యజుర్వేదానికి ఆ విశ్వాసం ఉంది. అందుకే మానవుడి మహత్తును వివరిస్తుంది. మానవుడు తాను అమరుడను అనుకోవాలి. నిత్య మృత్యు భయం ఉన్నవాడు కార్యసాధకుడు కాజాలడు. అమరత్వం అంటే మృత్యువు లేకుండడం కాదు. శతశరత్తులు జీవించడం. నరుడు మృతి చెందుతాడు. తన పుత్రుడి రూపంలో జీవించుతాడు. అవిచ్ఛిన్నంగా కొనసాగే సంతానమే అమరత్వం. నిరంతరత్వమే అమరత్వం. నరుడు తన శక్తిని గ్రహించాలి. అతడికి ఆత్మ విశ్వాసం కలగాలి. శక్తి, ఆత్మ విశ్వాసం కలవాడు సాధించలేనిది లేదు. మనిషి తాను బాగుపడడం కాదు, లోకానికి సాయపడాలి. సమాజ జీవితానికి తోడ్పడాలి. క్రమంగా జ్ఞానం పెంచుకోవాలి. ఈ దేశం నాది నుంచి వసుధైవ కుటుంబం, లోకమే నా కుటుంబం అనే స్థితికి రావాలి'.

'యజ్ఞానికి అగ్ని, ఆజ్యం, సమిధ అత్యవసరం. అగ్ని అంటే వేడి, వెలుగు. సమస్త ప్రపంచం, సమస్త ప్రాణులు అగ్ని మూలంగానే జీవిస్తున్నాయి. అగ్ని ఆరిపోయిన నాడు అంతరిస్తున్నాయి. ఈ సూత్రం గ్రహ నక్షత్రాదులకు సహితం వర్తిస్తుంది. సృష్టి సాంతం అశాశ్వతం. పరమాత్మకు తప్ప ఏ పదార్థానికీ శాశ్వతం లేదు. యజ్ఞానికి వాడే అగ్ని మానవ దేహంలో ఉంది. అది ఉన్నంత సేపే జీవిత దీపం వెలుగుతుంటుంది. ఒకరు నమ్మినా, నమ్మకున్నా, విశ్వాసం ఉన్నా, లేకున్నా, అర్థం అయినా, కాకున్నా, మానవ శరీరంలో నిత్య యజ్ఞాగ్ని కాపురం ఉంటున్నది. జ్ఞానం కలవాడు ఈ విషయం గుర్తిస్తాడు. యజ్ఞం స్వంతం కోసం మాత్రం కాదు. మానవ కల్యాణం, లోక కల్యాణం, జీవ కారుణ్యం కోసం. కాబట్టి, జ్ఞాని తన జీవితాన్ని మానవ కల్యాణానికి అప్పగిస్తాడు. అంకితం చేస్తాడు. అగ్ని నిరంతరం ప్రజ్వరిల్లుతుండాలి. అది ఆరడానికి వీల్లేదు. మానవుడి తొలి కర్తవ్యం, తొలి హక్కు జీవించడం. "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం". ధర్మం సాధించాలంటే తొలుత కావలసింది దేహం'.

'అగ్ని నిత్యం జ్వలించడానికి సమిధ కావాలి. అన్నం నరుడి దేహానికి సమిధ అవుతుంది. అందుకే వేదం అన్నానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. మానవుడు అన్నం జీవించడానికి మాత్రమే తినాలి. తినడానికి జీవించరాదు. ఈ అన్నం భగవత్ ప్రసాదం. దీనిని భగవంతుడు ప్రసాదించిన జీవితాన్ని నిలపడానికి భుజించారు. అన్నార్తులకు అన్నం పెట్టడమే యజ్ఞం అవుతుంది. మనం పెట్టిన అన్నం అన్నార్తుడు తినడాన్ని చూడడంలో ఆనందం ఉంది. ఆనందమే యజ్ఞఫలం. అన్నం జీవించడానికి, జీవితం మానవ కల్యాణానికి అని జ్ఞాని అయినవాడు గుర్తిస్తాడు. ఆచరిస్తాడు. అన్నం అగ్నిని నిలుపడానికి మాత్రమే. అగ్నిని ప్రజ్వరిల్లచేయాలి. అందుకు ఆజ్యం అవసరం. జ్ఞానం ఆజ్యం అవుతుంది. జ్ఞానంతో అగ్ని జ్వలిస్తుంది. ప్రకాశిస్తుంది. కాంతివంతం అవుతుంది. జ్ఞానాగ్నితో ఆత్మదర్శనం కలుగుతుంది. తానెవరో అర్థం అవుతుంది. మానవ దేహంలోనే సకల దేవతలూ నివసిస్తున్నారు. ఈ దేహం దేవతల సదనం. అవయవాల అధిష్టాన దేవతలను ఉపనిషత్తులు వివరించాయి. తానెవరు? దేవతలకు నివాస గృహం. ఇంద్రాది సకల దేవతలు తనలోనే ఉన్నారు. అన్ని శక్తులు తనవే! తాను సర్వ శక్తిమంతుడు. సకలం సాధించగలడు. ఈ దేహంలో పరమాత్మ ఉన్నాడు. తన ఆత్మ పరమాత్మ స్వరూపం. ఇదే ఆత్మదర్శనం.'

'తాను ఇంతటి శక్తిమంతుడు. అణు విస్ఫోటం అంతటి శక్తి తనలో ఉంది. ఈ శక్తిని దేనికి ఉపయోగించాలి? శక్తి వినాశానికీ, కళ్యాణానికీ రెంటికీ ఉపయోగ పడ్తుంది. ఈ శక్తి మానవ కళ్యాణానికి, సామాజిక కళ్యాణానికి, జగత్ కళ్యాణానికి అని గుర్తించడం ఆత్మజ్ఞానం అవుతుంది. ఆత్మదర్శనం లేని ఆత్మజ్ఞానం అసాధ్యం. శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో ఆరు యజ్ఞాలను గురించి ప్రవచించారు. అవి వరుసగా: ద్రవ్య యజ్ఞం, తాప యజ్ఞం, స్వాధ్యాయ యజ్ఞం, యోగ యజ్ఞం, జ్ఞాన యజ్ఞం, సంశిత యజ్ఞం. పరమాత్మలో యజ్ఞాన్నీ, యజ్ఞంలో పరమాత్మనూ దర్శించడం పరమ యజ్ఞం అవుతుంది'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

# మధురమైన మురళి శతకం

చక్కని కవిత్వం అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తుంది. కొన్ని కవితలు దీర్ఘ రూపంలో ఉండి పాఠకులను మెప్పిస్తే, మరికొన్ని లఘురూపంలో ఉన్నప్పటీకీ విస్తృతమైన భావంతో అర్థవంతంగా ఉంటాయి. ఈ లఘురూప కవిత్వం రాయడానికి ఈ మధ్య కాలంలో లెక్కలేని ప్రక్రియలు పుట్టుకొచ్చాయి. అలా వచ్చిన వాటిలో విశేష జనాదరణ పొందిన ప్రక్రియ మణిపూసలు. వడిచర్ల సత్యం చేత ఏ ముహూర్తంలో సృష్టించబడిందో కానీ రోజు రోజుకు ఈ ప్రక్రియను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది కవులు అనుసరిస్తూ, రికార్డు స్థాయిలో పుస్తకాలను  వెలువరించడం గమనార్హం.


హన్మకొండ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుడ్ల మధుమురళి కూడా తన పేరుతోనే "మురళి శతకం" అనే మణిపూసలు పుస్తకాన్ని తీసుకువచ్చారు. తెలుగు సాహిత్యంలో శతక రచన ప్రత్యేక విభాగం. ప్రాచీన కవుల సంప్రదాయాన్ని పాటిస్తూ, శ్రీకారంతో తన రచనను ప్రారంభించారు. సంఖ్యతో పాటు శతకం ప్రధాన లక్షణం మకుటం మరియు ఒకే  ఛందో నియమాలు పాటించడం. ఇందులో మూడవ పాదం చివరిలో మురళి అనే మకుటంతో పూరించారు. ప్రతీ మణిపూస ముక్తక స్వభావంతో సూక్తులను తలపించేలా మంచి సందేశంతో చదువరులను ఆకట్టుకునేలా అమరింది. మచ్చుకు ఓ నాలుగు మణిపూసలు పరిశీలిద్దాం.

**"మేఘం గుండె కరిగింది**
**వాన జల్లై కురిసింది**
**ఆనందమాయె మురళీ!**
**రైతు నాగలి కదిలింది!!"**

వర్షం పడాలంటే ముందుగా మేఘం గుండె కరగాలి. తొలకరి జల్లులై కురువాలి. అప్పుడే రైతు ఆనంద పడుతాడు. నాగలి పట్టి ఏరువాకకు సిద్ధం అవుతాడు. మరోచోట..

**"జారకు మెప్పుడు నోరు**
**దూరమవుతుంది ఊరు**
**గుర్తుంచుకో మురళీ**
**చెడుకై చేయకు పోరు!"**

నిత్యం  స్మరించుకోదగిన  మణిపూస  ఇది. అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అంటే ఇదే మరి. మాటకున్న ప్రాధాన్యతను పై కవితలో ఎంతో గొప్పగా ఆవిష్కరించారు. "నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది" అనే సామెతను గుర్తుకు తెచ్చారు. అందుకు మనిషి ఎప్పుడు కూడా నోరు జారవద్దని, ఎవరితోనూ దురుసుగా మాట్లాడ వద్దని హితవు పలికారు. అంతే కాదు స్వార్థం కోసం సమాజంలో చెడును ప్రోత్సహించేలా కోట్లాడ వద్దని నొక్కి చెప్పారు.




**"డబ్బుంటే దానమివ్వు**
**లేదంటే సాయమవ్వు**
**వెనుకాడకు ఓ మురళీ**
**అందరికీ ఊతమవ్వు!"**

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా ఉంది ఈ మణిపూస. దీని ఆకారం చిన్నది. అర్థం పెద్దది. ఈ భూమ్మీద మనిషై పుట్టినందుకు మానవత్వ ముండాలి. కష్టాలలో మునిగిన ఎదుటి వారికి ఎంతో కొంత తోడుపడాలి. అప్పుడే కదా మానవుడి జన్మ ధన్యం అయ్యేది.

**"అనురాగాల వేదికలు**
**ప్రేమ పంచే చంద్రికలు**
**కూతుర్లంటే మురళీ**
**ఆనందాల వీచికలు!"**

మామూలు పదాలతో, చక్కని ఉపమానాలతో విలువైన భావాన్ని పలికించారు. ఆడపిల్లలు ఇంటి ఆనందానికి వెలుగులు. ప్రేమ ఆప్యాయతలను పంచుతుంటారు. ఇలా  ఈ కృతిలో ఆడపిల్లల గొప్పతనమును తెలియజేసే మణిపూసలు చాలా ఉన్నాయి.

ఇంకా ఇందులో నీతి, భక్తి, విద్య, చెట్లు, ప్లాస్టిక్, కాలుష్యం, ఓటు వంటి పలు అంశాలకు సంబంధించి సామాజిక కోణంలో చెరుకు ముక్కల వంటి మణిపూసలను అందించారు. చిన్నచిన్న పదాలతో అద్భుతమైన భావార్థాన్ని ఇనుమడింపజేసి, ఆకర్షణీయ మైన పద్ధతిలో సరళ సుందరంగా ఆబాల గోపాలాన్ని ఆకట్టుకునేలామురళి శతకంను తీర్చిదిద్దిన తీరు కవికున్న ప్రతిభను తెలియజేస్తుంది. అందమైన అంత్యప్రాసలతో, కవితా మెరుపులతో, గానయోగ్యమైన శైలిలో, మధురమైన రీతిలో ఈ శతకం రాసిన మధుమురళికి అభినందనలు.

మురళి శతకం – పుస్తకం వెల 40 రూ.

**ప్రతులకు: గుడ్ల మధుమురళి, 9703383558.**

**సమీక్షకులు.. కందుకూరి భాస్కర్, 9703487088.**

# "సామాజిక న్యాయం కోసం ....అక్షర సమరం.."

నాలోని  ఆవేశాన్ని  చెప్పుకునేందుకు ఎవరున్నారు..పెన్ను  పేపర్  తప్పు."
అంటారు కవి..

ఒక్క వాక్యంలో తనలోని అంతరంగాన్ని సూటిగా స్పష్టంగా చెప్పగలిగే ఇటువంటి భావాలు ఎన్నో ,ఈ కవితా సంపుటిలో .

**"డియర్ కామ్రేడ్స్..**
**యుద్ధం ముగిసిపోలేదు**
**చేయాల్సిందింకా మిగిలే ఉంది,**
**అలిసిపోయి ఆయుధం పక్కన బెట్టావా..**
**ఆయుధంతో పాటు అస్తిత్వం మాయం"**

అంటారు కవి గద్దపాటి శ్రీనివాసు.
సమానత్వం కోసం కాదు ..
చివరకు మనుగడ కోసం
తనని తాను కాపాడుకొనేందుకు ,మనిషి కనిపించని శత్రువులతో యుద్ధం చేయక తప్పని పరిస్థితుల్లో..

**ఒక కవి హృదయంలో**
**నివురుగప్పిన నిప్పులా జ్వలిస్తూ..**
**సమాజం వైపు దూసుకు వస్తున్న అక్షర ఖడ్గం "యుద్ధం ముగిసిపోలేదు** "కవితా సంపుటి.

గద్దపాటి శ్రీనివాసు గారి కవిత్వంలో ప్రకృతి వర్ణనలు,  అభూత  కల్పనలు,  ప్రేమ కావ్యాలకి భిన్నంగా దళిత వాడల్లోని మానవత, అణగారిన బ్రతుకుల ఆక్రందనలు, శ్రమజీవుల స్వేద పరిమళం.,
స్వేచ్ఛ కోసం తపించే తనువులు..
మన మనసు ముంగిట్లో నిలిపే ప్రయత్నం చేస్తుంటారు కవిగా. అది తన బాధ్యతగా భావిస్తూంటారు..ప్రముఖ  కార్టూనిస్టు మాధవ్ గారు అందించిన ముఖచిత్రం ,ఈ కవిత్వానికీ జీవం పోసింది అనుకోవచ్చు.

**ఎంతగా తొక్కాలని చూసినా!.**
**పిడికిలి తో బద్దలు కొట్టుకొని పైకొస్తా** "అనే పేదవాడి సంకల్పం ప్రతిబింబించిన ముఖచిత్రం అందించారు.

సాటి  మనిషిని  మనిషిగా  గుర్తించే ప్రయత్నం చేయమంటారు కవి.

**"వాళ్ళంతా కవులే.....**
**కాలానికో కష్టానికో పుట్టిన వాళ్ళే**
**ఎండిన గుండె మండి నప్పుడు**
**నిప్పురవ్వలై ఎగిసిన వాళ్ళే**
**పిడికిట్లో నినాదాలను పట్టుకొని**
**ప్రతిగుండె తలుపుల్నీ తట్టిన వాళ్ళే .**

ఇలా సాగుతున్న కవిత్వం గురించి నాలుగు మాటలు పంచుకుందాం.


యువ కవి, ఉపాధ్యాయుడు గద్దపాటి శ్రీనివాసు గారి జీవితానుభవాలు నుండి జీవం పోసుకున్న అభ్యుదయ కవిత్వం. "యుద్ధం ముగిసిపోలేదు" కవితా సంపుటి. "యుద్ధం" తరతరాలుగా మనం వింటున్న పదం. సమస్తం కోల్పోయి క్షతగాత్రులుగా మిగిలిన కొన్ని వేల జీవితాలను గుర్తుచేసే మాట. రాజ్యకాంక్ష ,ధన కాంక్షతో పరుగులు తీస్తున్న నేటి సమాజంలో, జరుగుతున్న అనేక అసాంఘిక, అసమానతల కార్యకలాపాలపై ,యువకవి సంధిస్తున్న అస్త్రమే "యుద్ధం ముగిసిపోలేదు" కవితా సంపుటి . లోని కవిత్వం.

కుల మతాల దుర్గంధాన్ని, ఆర్థిక అసమానత లను,అడుగడుగునా ఎత్తిచూపుతున్న సమాజంపై, అక్షరాలతో చేస్తున్న "యుద్ధం" యుద్ధం ముగిసిపోలేదు" కవిత్వం

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో నిరుద్యోగులు ప్రభుత్వంపైనే సాగించే నిరసన యుద్ధానికి ప్రతీక కావచ్చు. అనేక రంగాల్లో తమ సత్తాను చాటుకున్న స్త్రీ మూర్తి ,తన స్వేచ్ఛను హరిస్తున్నారంటూ ,కుటుంబ వ్యవస్థ కట్టుబాట్లు పై సాగించే యుద్ధం . స్వాతంత్ర్య భారతావనిలో **"ఇంకా! మా బ్రతుకులు మారలేదు ఎందుకనీ ?."**అని ప్రశ్నించే బడుగు వర్గాల అశ్రునయనాల ఆక్రోశాన్ని ఆపుకోలేక, మౌనంగా మనస్సుతో చేసే యుద్ధం .సామాన్యుడు కార్పొరేట్ సంస్థలు సాగిస్తున్న దోపిడీని నిలదీస్తూ ప్రశ్నించిన యుద్ధం నిరంతరం సాగుతూనే ఉంటుంది.కవిత్వం రాయడం ఆషామాషీ వ్యవహారం కాదు. సాహిత్య ప్రియుల నాడి తెలుసు కుంటూనే,అక్షరాల్తో భావాలను చెక్కుకుం టూ సాగించడం. ఒక విధంగా చెప్పాలం టే, కవి తనతో తాను చేసుకునే మానసిక సంఘర్షణలో జనించిన అక్షర జ్వాలను బ్యాలెన్స్ గా వ్రాస్తూ, యుద్ధం చేసుకునే ప్రక్రియ కత్తిమీదసామే .

**అక్షర కూర్పుతో ...**
**రాసేదంతా కవిత్వమంటే సరిపోదోయ్..!**

కొందరు మనస్సుకు హత్తుకునేలా వ్రాస్తారు..మరి కొందరు మస్తిష్కంను ఆలోచనల్తో




చైతన్య పరిచేలా వ్రాస్తుంటారు.కవికి కావాల్సిం దల్లా,తనకు ఏది సముచితమైనదో... అది మాత్రమే వ్రాస్తూ...ఆత్మ పరిశీలనతో సమాజంలోని వాస్తవికతకు తన కవిత్వం దర్పణంగా చూపగలగాలి. అదే నేడు సమాజంలో యువత కలం నుండి పురుడోసుకున్న భావకవిత్వం .

**ఇప్పుడేమంటావ్..?ఇంకా కలిసే ఉంటావా! (అసత్య)ప్రవచనాల్ని నమ్ముతూనే ఉంటావా....!? నాలుకలపై వాతలు వేయించుకుం టావా. అన్యాయాన్ని భరిస్తూ... అవమానాల్ని సహిస్తూ...**
**ఇంకెంత  కాలం..దొరలు  ముందు తలవంచుతూ...రంగురంగుల జెండాలను భుజాలపై మోస్తూ..**
**అధికారం చెలాయించే వారిని అమాంతంగా ఆకాశానికెత్తేస్తూ. నాలుగు మాటలు ముందేసి, నాలుగు రాళ్లు వెనకేసుకునే మనస్తత్వంతో అభ్యుదయ సిద్ధాంతాల్ని భద్రంగాలాకార్లలో బందిస్తూ, ఎంత కాలం జీవశ్చవంలా జీవిస్తుంటావ్**అని సూటి గా స్పష్టంగా ప్రశ్నిస్తున్న గద్దపాటి శ్రీనివాసు కవిత్వం.. "యుద్ధం ముగిసిపోలేదు."

ఇటువంటి కవిత్వం వ్రాయాలంటే లోకానుభవం కావాలి. ఒక తాత్విక ప్రపంచంలోకి వెళ్ళగలగాలి. నిఘంటువుల్లో కొత్త అర్థాలు శోధించాలి.నడిచే దారి ముళ్ళదారైనా.. గమ్యం అగమ్యగోచరంగా మారుతున్నా..! వెన్నంటి వస్తున్న అవమానాలు అవహేళనలకు తలవంచుకుడదు.

**"మౌనం నిద్రిస్తుండగా..**
**సహనం వింజామరలు విసిరిందట.."** ఇలా నేను వ్రాసుకున్న పదాలను గుర్తుచేస్తుంది ఈ కవిత్వం.

**శతాబ్దాలుగా మౌనం వహిస్తూ..**
**నాలుగు అక్షరాలను,ముఖపుస్తకపు గోడల పై చిలకరిస్తూ..**నాలుగు వాక్యాలు వ్రాసుకుని.. సమాజానికి నావంతుగా చేయవలసింది చేసేసాననుకునే ..మహానుభావులను అక్షర కొరడాలతో నిద్రలేపిన కవిత్వం యుద్ధం ముగిసిపోలేదు కవిత్వం.

ఆదర్శాలు కూడు పెట్టావు..
అభ్యుదయ భావాలను భుజాలపైన మోస్తూ తిరిగితే సరిపోదు. సమస్యను ప్రశ్నించడం నేర్చుకోవాలి.అనే అభిప్రాయం కవిత్వంలో కనిపిస్తుంది.

**"నాలోని  ఆవేశాన్ని  చెప్పుకునేందుకు ఎవరున్నారు..  పెన్ను  పేపర్  తప్పు."**

అంటారు కవి.. ఒక్క వాక్యంలో తనలోని అంతరంగాన్ని సూటిగా స్పష్టంగా చెప్పగలిగే ఇటువంటి భావాలు ఎన్నో ,ఈ కవితా సంపుటిలో .అదే విధంగా **"నేటి ప్రజా స్వామ్యంలో ఓటు తన విలువలను కోల్పోతుంది"** అనేందుకు వారు వ్రాసిన వాక్యాలు ,నేటి వ్యవస్థను అక్షరాలతో నిగ్గదీస్తూ సంపాదించిన విధానం "ఓట్లు నోట్లై కడుపులో దిగుతుంటే, భవిష్యత్తు బానిసై బ్యాలెట్ బాక్స్ లో దూరిపోతుంది. ఓటును నోటుకు అమ్ముకుంటూ,మద్యంతో కడుపు నింపుకునే ఓటర్లు మీ మనసును ప్రశ్నించుకోండి.కవి వ్రాస్తున్నది మీ గురించే !.ప్రతి పోరాటం వెనుకోచరిత్ర లిఖించని వ్యక్తులు ఎందరో ఉంటారు.అటువంటి వారిలో కవులు నిర్వహించే పాత్రను మరువలేము.

**కాల క్రమేణా కవుల గళం మూగబోయింది**

అనే వాస్తవం తన కవిత్వంలో పలికించిన విధానం.నేటి సమాజంలో కవిమిత్రుల ప్రముఖ్యతను తెలిపిన విధానం

**"వాళ్ళంతా కవులే.**
**కాలానికో కష్టానికో పుట్టినవాళ్ళే**
**ఎండిన గుండె మండినప్పుడు**
**నిప్పురవ్వలై ఎగిసినవాళ్ళే**
**పిడికిట్లో నినాదాల్ని పట్టుకొని**
**ప్రతిగుండె తలుపుల్నీ తట్టిన వాళ్ళే**
**రాజ్య ఆడే రాసక్రీడలో పావులయ్యారో**
**సగటు బతుకు జీవులయ్యారో ...**
**ఎత్తిన పిడికిళ్లిప్పుడు లాలలామ్ లు చెప్పట్లేదు.**
**గులామ్ లై వొంగిపోతున్నాయి**

అంటారు కవి.

**అక్షరం ప్రశ్నించడం నేర్చుకోవాలి**
**నినాదాలకు జీవం నింపాలి.**
**వీరులకు లాల్ సలాం కొట్టాలి...**
**దళారులు గుండెల్లో గుబులు రేకెత్తించాలి.**

అనే ఆవేశాన్ని తన అక్షరాల్లో నిక్షిప్తం చేసిన కవిని మనం మరువగలమా.. ఇలా ఎన్నో సమస్యలను తనదైన విమర్శను జోడిస్తూ, ప్రజల్లో చైతన్యం కొసం మాత్రమే కాదు ఆలోచనా దృక్పథంను మార్చినా చాలు అనుకునే అవి అంతరంగాన్ని అర్థం చేసుకుందాం రండి.

**"మానవత్వం మంటగలిపి**
**మనిషి తనాన్ని మట్టుబెట్టి**
**నీ శ్లోకం నన్నంటరాని వాణ్ణి జేసింది.."**
**మా అరుంధతి ఆకాశంలో"**
**మేము మాత్రం ఊరికి దూరంగా..**

అంటారు కవి. కుల వివక్షతకు గురైన ఆనాటి తన గతాన్ని తల్చుకుంటూ...ఇలా ,తన ప్రతి అనుభవాన్ని కవితగా మలచిన గద్దపాటి శ్రీనివాసు గారి రచన "యుద్ధం ముగిసిపోలేదు"కవితా సంపుటి కావలసిన వారు కవి  గద్దపాటి శ్రీనివాసు ఖమ్మం. 9951660789.

పుస్తక సమీక్షకులు"**రాము కోలా.**
**దెందుకూరు. ఖమ్మం. 9849001201.**

# బిజినెస్

## కేవైసీ అప్డేట్ పేరుతో నయా మోసం..

పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రజలు తమ సొమ్మును బ్యాంకుల్లోనే ఉంచుకుంటున్నారు. గతంలో ప్రజలు దాచుకున్న డబ్బును బందిపోటు దొంగలు ఎత్తుకెళ్లేవారు. ప్రస్తుత రోజుల్లో ఈ పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం బ్యాంకు ఖాతాలోని సొమ్మును తస్కరిస్తున్నారు. ఇలా ఓ తాజా మోసం వెలుగులోకి వచ్చింది. నో యువర్ కస్టమర్ (కేవైసీ) అప్డేషన్ పేరుతో ముష్కరులు ఫోన్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారని తేలింది. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా ప్రజలను అప్రమత్తం చేసింది. నో యువర్ కస్టమర్ (కైవైసీ) అప్డేట్ పేరుతో మోసగాళ్లు ప్రజలకు ఫోన్ చేసి మోసం చేస్తున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ముఖ్యంగా కేవైసీ మోసం అనేది కాల్లు/ఎస్ఎంఎస్/ఈ-మెయిల్లతో సహా ఇతర కమ్యూనికేషన్ల రూపంలో ఉంటాయి. ఇలా చేయడం ద్వారా వారు వ్యక్తిగత సమాచారం, ఖాతా/లాగిన్ వివరాలను బహిర్గతం చేయడం లేదా సందేశాలలో అందించిన లింక్ల ద్వారా అనధికారిక లేదా ధ్రువీకరించని యాప్లను ఇన్స్టాల్ చేయడం వంటివి చేస్తారు. . ఇలాంటి కమ్యూనికేషన్లు తరచుగా తప్పుడు ఆవశ్యకతను సృష్టించే వ్యూహాలను ఉపయోగిస్తాయి. కస్టమర్ పాటించడంలో విఫలమైతే ఖాతాను స్తంభింప జేయడం మూసివేస్తామని బెదిరించడం వంటివి చేస్తారు.





### పోస్టాఫీస్ ఫ్రాంచైజీలో
## తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు

పోస్టాఫీస్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. దేశంలో దాదాపు అన్ని చోట్ల పోస్టాఫీస్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. మొదట్లో కేవలం ఉత్తరాలు బట్వాడా మాత్రమే చేసిన పోస్టాఫీస్, ప్రస్తుతం బ్యాంకులకు సమానంగా సేవలు అందిస్తున్నాయి. కేవలం బ్యాంకింగ్ సేవలకే కాకుండా పలు ఇన్వెస్ట్మెంట్ స్కీమ్లు సైతం అందుబాటులోకి తీసుకొచ్చిన పోస్టాఫీస్ కోట్లాది మంది కస్టమర్లను ఆకర్షిస్తోంది. మరి ఇదే పోస్టాఫీస్ మీకు మంచి వ్యాపార అవకాశాన్ని అందిస్తోంది. పోస్టాఫీస్ ఫ్రాంచైజీ ఏర్పాటు చేసుకోవడం ద్వారా మంచి ఆదాయాన్ని ఆర్జించవచ్చు. ఇంతకీ పోస్టాఫీస్ ఫ్రాంచైజీని ఎలా మొదలు పెట్టాలి.? ఎంత ఖర్చవుతుంది.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. పోస్టాఫీసు ఫ్రాంచైజీలో కమీషన్ల ద్వారా సంపాదన. మీ ప్రాంతంలో మీరు అందించే పోస్టాఫీసు సేవలే ఏవైనా. దానిపై పోస్టాఫీసు కమీషన్ చెల్లిస్తుంది. దీని రేట్లు పోస్టాఫీసుతో చేసుకున్న ఎంఓయూలో నిర్ణయిస్తారు. పోస్టాఫీసు ఫ్రాంచైజీలో రెండు రకాలు ఉన్నాయి. మొదటి అవుట్లెట్ ఫ్రాంచైజ్ రెండోది ఫ్రాంచైజ్ పోస్టల్ ఏజెంట్లు. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఏదైనా ఫ్రాంచైజ్ ప్లాన్ని ఎంచుకోవచ్చు.

ఫ్రాంచైజీ కోసం దరఖాస్తు చేసుకునే వారు 18 ఏళ్లు నిండి ఉండాలి. తపాలా శాఖలో అంతకు ముందు పనిచేస్తున్న వ్యక్తి కుంటుంబ సభ్యులకు ఈ అవకాశం ఉంటుంది. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుంచి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఫ్రాంచైజీని ఓపెన్ చేసిన తర్వాత, మీరు తపాలా స్టాంప్, స్పీడ్ పోస్ట్, మనీ ఆర్డర్ మొదలైన అనేక రకాల సేవలను అందించడం ద్వారా సంపాదించవచ్చు. పోస్టల్ పోస్ట్ను బుకింగ్ చేస్తే రూ. 3, స్పీడ్ పోస్ట్పై రూ. 5, తపాలా స్టాంపులు, స్టేషనరీ విక్రయంపై 5 శాతం కమీషన్ లభిస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఫ్రాంచైజీ కోసం, మీరు పోస్ట్ ఆఫీస్ అధికారిక వెబ్సైట్ని సందర్శించాలి లేదా నేరుగా ఈ లింక్పై క్లిక్ చేసి వివరాలు తెలుసుకోండి. వెబ్సైట్ నుంచి ఫామ్ను డౌన్లోడ్ చేసకొని ఫ్రాంచైజీకి అప్లై చేసుకోవాలి. దీని తరువాత, పోస్ట్ డిపార్ట్మెంట్ ఎఎంయు చేస్తుంది.

దీంతో మీరు పోస్టాఫీస్ ఫ్రాంజైజీని ఓపెన్ చేసుకోవచ్చు. కమీషన్ విషయానికొస్తే.. రిజిస్టర్డ్ ఆర్టికల్స్ బుకింగ్ పై 3 రూపాయలు, స్పీడ్ పోస్ట్ పై 5 రూపాయలు, మనీ ఆర్డర్ పై రూ. 3.50, తపాలా స్టాంపులు, పోస్టల్ స్టేషనరీ వంటి వాటిపై 5శాతం లాభం పొందొచ్చు.

## 1.2 కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించిన బెజోస్



వాషింగ్టన్: బిలియనీర్ జెఫ్ బెజోస్ 1.2 కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించారు. వీటి విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఈ విషయాన్ని ఆయన శనివారం రెగ్యులేటరీ ఫైలింగ్లో వెల్లడించారు. 2021లో సీఈఓ బాధ్యతల నుంచి వైదొలగిన తర్వాత షేర్లను అమ్మడం ఇదే తొలిసారి. 2025 జనవరి నాటికి ఐదు కోట్ల షేర్లను విక్రయించాలనుకుంటున్నట్లు గత ఏడాది నవంబర్లోనే వెల్లడించారు. తాజా 1.2 కోట్ల షేర్లను బుధ, గురువారాల్లో అమ్మేసినట్లు బెజోస్ వెల్లడించారు. 169.71 – 171.02 డాలర్ల మధ్య వివిధ ధరల వద్ద వీటిని అమ్మినట్లు తెలిపారు. శుక్రవారం అమెజాన్ షేరు 174.45 దగ్గర స్థిరపడింది. గత 12 నెలల్లో దీని విలువ 78 శాతం పుంజుకుంది. 2023 ఫిబ్రవరి నాటికి బెజోస్కు కంపెనీలో 12.3 శాతం వాటా ఉంది. ప్రణాళికలో భాగంగా ఐదు కోట్ల స్టాక్స్ను విక్రయించినా.. ఇంకా ఆయనకు 11.8 శాతం వాటా ఉంటుందని అంచనా. తన నివాసాన్ని సియాటెల్ నుంచి మియామీకి మారుస్తున్నట్లు గత నవంబర్లో బెజోస్ వెల్లడించారు. షేర్లు, బాండ్ల విక్రయం ద్వారా వచ్చిన లాభాలు 2,50,000 డాలర్లు దాటితే సియాటెల్లో ఏడు శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా మియామీకి మారడం వల్ల ఐదు కోట్ల షేర్ల విక్రయంపై ఆయనకు 600 మిలియన్ డాలర్ల పన్ను ఆదా అవుతుందని అంచనా. పర్యావరణ సమస్యలపై పోరాటానికి 2020లో 10 బిలియన్ డాలర్ల బెజోస్ ఎర్త్ ఫండ్ను ఆయన ప్రారంభించారు. ఇళ్లులేని కుటుంబాలు, ప్రాథమిక పాఠశాలల కోసం 2018లో రెండు బిలియన్ డాలర్ల బెజోస్ డే వన్ ఫండ్ను ఏర్పాటు చేశారు.

### బోనస్ ప్రకటించిన
## క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్

CAPRI GLOBAL CAPITAL LTD

ముంబయి : ఎంఎస్ఎంఈ, అఫర్డబుల్ హౌసింగ్, కన్స్ట్రక్షన్ ఫైనాన్స్ సెగ్మెంట్లలో ఉనికి ఉన్న డైవర్సిఫైడ్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ) క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్ లిమిటెడ్ (సీజీసీఎల్) డైరెక్టర్ల బోర్డు స్టాక్ విభజన, 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపింది. పబ్లిక్ ఇష్యూ/ప్రైవేట్ ప్లేస్ మెంట్ ద్వారా నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు విడతల వారీగా రూ.500 కోట్ల వరకు జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. జనవరి 27న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో రూ.2 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేరును రూ.1 ముఖ విలువ కలిగిన రెండు ఈక్విటీ షేర్లుగా విభజించేందుకు ఆమోదం తెలిపింది. కంపెనీ బోర్డు 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపింది, అంటే రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేరుకు రూ.1 ముఖ విలువ కలిగిన ఒక కొత్త ఫుల్లీ పెయిడ్–అప్ బోనస్ ఈక్విటీ షేరు. 2024 ఫిబ్రవరి 22, గురువారం జరగబోయే కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి స్టాక్ విభజన, బోనస్ కోసం కంపెనీ రికార్డు తేదీని 2024 మార్చి 5 గా నిర్ణయించింది

## పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు

హైదరాబాద్ : ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీ అయిన పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్, డిసెంబర్ 31, 2023తో ముగిసిన క్యూ39ఎంఎఫ్వై24 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఇది గత ఏడాదితో 9,150 ఎంటి తో పోలిస్తే విక్రయాల పరిమాణం 10,572 ఎంటి ప్రాతిపదికన 15.54% పెరిగింది
ఈ ఏడాది మొత్తం ఆదాయం ఛ296.92 కోట్లు, గతంతో రూ 239.08 కోట్లతో పోలిస్తే 24.19% పెరిగింది,

ఈ ఫలితాలపై , వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అక్షయ్ పిట్టి మాట్లాడుతూ, మేము 24 ఆర్థిక ఏడాది తృాఎతీయ తౌమాసికంలో ఏ త్రైమాసికంలోనైనా మా అత్యధిక విక్రయాల వాల్యూమ్లను 10,572 ఎంటిగా నివేదించాము, డిసెంబర్ 2023 వరకు మొత్తం అమ్మకాలు 30,870 ఎంటిగా ఉన్నాయి, ఇది 24 ఆర్థిక ఏడాదికి మా వార్షిక అమ్మకాల లక్ష్యమైన 42,000 ఎంటి ని సాధించడం కోసం మమ్మల్ని ట్రాక్లో ఉంచుతుంది.
మేము ఇప్పటికే ఉన్న కస్టమర్ల నుండి బలమైన ఉత్పత్తి అభివృాఎద్ధి పైప్లైన్ని కలిగి ఉన్నాము, ఇది జనరేటర్లు, ఆటోమోటివ్ మరియు రైల్వేలు వంటి రంగాలలో కొత్త కస్టమర్ డెవలప్మెంట్లతో మరింత బలోపేతం చేయబడింది. ఈ

PITTI ENGINEERING SOLUTIONS Since 1983

పరిణామాల ఆధారంగా మేము 2025కి 50,000 ఎంటి షీట్ మెటల్ వ్యాపారం కోసం అమ్మకాల లక్ష్యాన్ని నిర్దేశించుకుంటున్నాము. ఫౌండ్రీ విలీనం మా మెషిన్డ్ కాంపోనెంట్స్ వ్యాపారానికి మరింత ఊపునిస్తుంది, తద్వారా కంపెనీ మార్జిన్ ప్రొఫైల్ను మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## హైదరాబాద్లో బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ నెక్స్ట్



హైదరాబాద్ : బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ నెక్స్ట ప్రత్యేక ప్రివ్యూలో ఫిబ్రవరి 10, 2024న నగరం అత్యంత ఆకర్షణీయమైన ఫ్యాషన్ ప్రదర్శనను ఆరంభించింది.. ఇది డిజైనర్ జె జె వాలయా యొక్క బ్రిడ్జ్–టు–లగ్జరీ లైన్ జె జె వి కపుర్తలా మరియు ప్రముఖ నటులు మృాఎనాల్ ఠాకూర్ జిమ్ సర్భో ఫ్యాషన్ యొక్క సరి కొత్త రూపం యొక్క సంగ్రహావలోకనం అందించారు.
గ్లోబల్ ట్రెండ్ల నుండి ప్రభావాలను ప్రదర్శిస్తూ, ఫ్యాషన్ నెక్స్ట 2024 అభివృాఎద్ధి చెందుతున్న ఫ్యాషన్లో అగ్రస్థానంలో ఉన్న మూడు ప్రత్యేకమైన థీమ్ల చుట్టూ క్యూరేట్ చేయబడింది: వాండర్ లూక్స్, హాలిడే వేర్లో లగ్జరీ ఫ్యాషన్ ప్రభావాన్ని సూచిస్తుంది; గ్లాస్ గ్లామ్, అధిక ఫ్యాషన్లో గ్లామర్ యొక్క ఆధునిక వివరణను సూచిస్తుంది; మరియు ఇంటర్గ్లామాటిక్, ఫ్యూచరిజం స్ఫూర్తితో ఫ్యాషన్ను సూచిస్తుంది.

ఫ్యాషన్ ఎన్ఎక్స్ట డిజైనర్ జెజె వాలయా మాట్లాడుతూ, ఇలా అన్నారు, బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ ఎన్ఎక్స్ట అనేది ఫ్యాషన్ భవిష్యత్తుపై దృాఎష్టి సారించే నిజమైన వినూత్న ప్లాట్ఫారమ్. హైదరాబాద్లో దాని ప్రివ్యూ కోసం, రెడ్ కార్పెట్ యొక్క గ్లాస్ మరియు గ్లామర్ని ఆలింగనం చేసే ఫ్యాషన్ షోకేస్ను నేను క్యూరేట్ చేసాను మరియు ప్రయాణ వస్త్రధారణలో ఆధునిక లగ్జరీ ప్రభావాలతో దానిని మిళితం చేసాను. హృాఎదయపూర్వకంగా నిజమైన రాజ సంచారిగా, నా సేకరణ ప్రజలు తేలికగా ప్రయాణించడానికి ఇష్టపడినప్పుడు కూడా సెలవుల సమయంలో బయటకు వెళ్లేటప్పుడు దుస్తులు ధరించేలా ప్రేరేపిస్తుందని నేను ఆశిస్తున్నానన్నారు.
నటుడు మృాఎనాల్ ఠాకూర్ మాట్లాడుతూ, ఇలా అన్నారు, ఫ్యాషన్లో గ్లామర్ ఆలోచన నిరంతరం అభివృాఎద్ధి చెందుతోంది. బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ నెక్స్ట ఈ మార్పును స్వీకరించడం మరియు రెడ్ కార్పెట్ యొక్క గ్లాస్ మరియు గ్లామర్ని మళ్లీ ఊహించడం నాకు ఇష్టం. జె జె వాలయా అతని క్రాఫ్ట్ మాస్టర్, మరియు అతని జె జె వి కపుర్తలా సేకరణ ఆధునిక లగ్జరీలో గ్లామర్ను బాగా ప్రేరేపిస్తుందని నేను ఇష్టపడ్డానన్నారు.
నటుడు జిమ్ సర్భ్ మాట్లాడుతూ , బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ నెక్స్ట రెడ్ కార్పెట్ గ్లామ్ మరియు ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ల భావనలను ఎలా కలిపిందనేది ఆకట్టుకునేలా ఉంది. మరియు జె జె వి కపుర్తలా యొక్క అద్భుతమైన సేకరణతో ఈ ఫ్యాషన్ రంగానికి జీవం పోయడానికి జె జె వాలయాను మించిన వారు ఎవరూ లేరన్నారు.

## ఏడవ మ్యూజిక్ అకాడమీని ప్రారంభించిన ముజిగల్



హైదరాబాద్ : భారతదేశవు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్ఫామ్, ముజిగల్ , దేశంలో 11 వ మరియు హైదరాబాద్ లో 7 వ అత్యాధునిక సంగీత అకాడమీని ప్రగతినగర్ (హైదరాబాద్ ) లో ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని గాయకుడు, అనురాగ్ కులకర్ణి ; ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి ప్రారంభించారు. ఇది గాత్రం మరియు వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైనది.
దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్లుగా బోధన చేసే సౌకర్యాలు కలిగిన ప్రగతినగర్ లోని ఈ మ్యూజిక్ అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్వోకల్స్, హిందుస్తానీ వోకల్స్ , వెస్ట్రన్ వోకల్స్ లో బోధన చేస్తారు. ఈ మ్యూజిక్ అకాడమీ ప్రారంభం తరువాత, తొలి నెలరోజులూ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒక నెల పూర్తి ఉచితంగా సంగీత విద్యను అందించనున్నారు. సంగీత అభ్యాసంలో సమగ్రమైన కార్యాచరణ అందించడం ద్వారా మరియు ఆన్లైన్, ఆఫ్లైన్ రూపాలలో బోధనతో సంగీత విద్యలో అత్యున్నత ప్రమాణాలను ముజిగల్ యొక్క అత్యాధునిక అకాడమీ ఏర్పరిచింది. ఇదే కేంద్రంలో సంగీత పరికరాలను సైతం విక్రయాలకు అందుబాటులో ఉంచారు.

ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ సంగీత విద్యను అందరికీ చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో ముజిగల్ అకాడమీ తీర్చిదిద్దాము. అభ్యాసకులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కేంద్రాన్ని తమకు దగ్గరలో అందిస్తుంది. సంగీతంలో అత్యుత్తమ అభ్యాసం మరియు బోధన అనుభవాలను ఈ కేంద్రం అందించనుంది. భారతీయ శాస్త్రీయ మరియు పాశ్చాత్య సంగీతంలో విస్తృాఎత శ్రేణి కోర్సులను ఇది అందిస్తుంది. ఈ కోర్సులను నిష్ణాతులైన సంగీత అధ్యాపకులు బోధించనున్నారు. వీటితో పాటుగా, అభ్యాసకులను లక్ష్యంగా చేసుకుని ఓ నిర్మాణాత్మక కరిక్యులమ్ (బోధనాంశాలు), పీరియాడిక్ ఎస్సెస్మెంట్స్, సర్టిఫికేషన్, సౌకర్యవంతమైన ఫీజు చెల్లింపు ప్లాన్స్, సుశిక్షితులైన అధ్యాపకులను అందుబాటులో ఉంచాము అని అన్నారు.

## ఇబ్బందులున్నా కొత్త కంపెనీని కొంటున్న పేటీఎం

ఆర్బీఐ కఠిన ఆంక్షలు విధించినా, ఆర్బీఐ గవర్నర్ సీరియస్ కామెంట్లు చేసినా ఫిన్టెక్ కంపెనీ పేటీఎం ఏమాత్రం వెనక్కు తగ్గేది లేదంటోంది. ఊపిరాడనివ్వని ఇబ్బందుల మధ్యే కొత్త కంపెనీని కొనుగోలు చేయబోతోంది. బెంగుళూరు కేంద్రంగా పని చేసే ఇ–కామర్స్ స్టార్టప్ కంపెనీ 'బిట్సిలా'తో ఒప్పందం కుదుర్చుకోవచ్చు. నేషనల్ మీడియా రిపోర్టులను బట్టి చూస్తే ఈ అక్విజిషన్ డీల్ దాదావుగా ఖరారైంది.
పేటీఎం త్వరలోనే బిట్సిలాను కొనుగోలు చేయవచ్చని మనీకంట్రోల్ ఒక వార్తను పబ్లిష్ చేసింది. ఓఎన్డిసి లో పనిచేస్తున్న ఇంటర్ఆపరబుల్ ఇ–కామర్స్ స్టార్టప్ కంపెనీ బిట్సిలా. లావాదేవీల పరంగా చూస్తే, ఓఎన్డీసీలో సెల్లర్స్ తరవున వ్యవహరిస్తున్న మూడో అతి పెద్ద కంపెనీ ఇది. ఈ పర్చేజ్ డీల్ ఫైనల్ స్టేజ్లో ఉందని, వచ్చే వారంలో డీల్ పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.
బిట్సిలా వెబ్సైట్లో ఉన్న సమాచారం ప్రకారం, 2020లో ఈ కంపెనీ ప్రారంభమైంది. దాశరథం బిట్ల, సూర్య పోకల్లి కలిసి ఈ స్టార్టప్ను ప్రారంభించారు. అంట్లర్ ఇండియా, రెడ్బస్ వ్యవస్థాపకుడు ఫణీంద్ర సామా నుంచి ప్రీ–సీడ్ రౌండ్లో ఈ కంపెనీ నిధులు సేకరించింది. సెల్లర్ సైడ్ యాప్ను బిట్సిలా నడువుతోంది. బిజినెస్–టు–బిజినెస్ విభాగంలో పని చేసే ఈ కంపెనీ, ఓఎన్డిసి లో చిన్న వ్యాపారులకు సాయం చేస్తుంది.

వ్యాపార విస్తరణలో పేటీఎంకు మద్దతు

తన ఇ–కామర్స్ వ్యాపారాన్ని విస్తరించేందుకు, పేటీఎంకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది. పేటీఎం కూడా ఓఎన్డిసి లో సేవలను అందిస్తోంది. పేటీఎం 2022 నుంచి ఓఎన్డిసి లో యాక్టివ్గా ఉంది. ప్రభుత్వ ఇ–కామర్స్ ప్లాట్ఫామ్లో యాప్ను ఇంటిగ్రేట్ చేసిన మొదటి పెద్ద కంపెనీల్లో ఇది ఒకటి. ప్రస్తుతం, పేటీఎం సేవలు బయ్యర్ యాప్ రూపంలో ఓఎన్డిసి లో అందుబాటులో ఉన్నాయి.




తన బ్యాంకింగ్ యూనిట్ 'పేటీఎం పేమెంట్స్ బ్యాంక్' తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పేటీఎం ఈ డీల్ కుదుర్చుకోవడం విశేషం. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ మీద రిజర్వ్ బ్యాంక్ ఇటీవల చర్యలు తీసుకుంది. ఈ నెల 29 తర్వాత, పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కొత్త కస్టమర్లను యాడ్ చేయకుండా కొత్త క్రెడిట్ బిజినెస్ చేయకుండాఆర్బీఐ ఆంక్షలు విధించింది.

## ఆన్లైన్ మోసాలకు చెక్ పెట్టే దిశగా ఆర్బీఐ అడుగులు

దేశంలో డిజిటల్ చెల్లింపులను శరవేగంగా పెరుగుతున్నాయి. యూపీఐ పేమెంట్స్ మొదలు డెబిట్, క్రెడిట్ కార్డుల వరకు క్రయవిక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. పెరుగుతోన్న లావాదేవీలతో పాటు మోసాలు సైతం పెరుగుతున్నాయి. ఓటీపీ ఫ్రాడ్ వంటి ఎన్నో మోసాలు రోజూ వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఇలాంటి మోసాలకు అడ్డుకట్ట వేయడానికి అడిషనల్ ఫ్యాకర్ట్ అథెంటికేషన్ అంశానికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎస్ఎంఎస్ ఆధారంగా వచ్చే వన్ టైమ్ పాస్వర్డ్ ప్రామాణీకరణను తొలగించడానికి ఆర్బీఐ సిద్ధమైంది. దీనికి సంబంధించి ఆర్బీఐ ప్రస్తుతానికి ఎటువంటి వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేయలేదు కానీ తమ వెబ్సైట్లో ఫిబ్రవరి 8న విడుదల చేసిన డెవలప్మెంట్ అండ్ రెగ్యులేటరీ పాలసీలపై స్టేట్మెంట్లో దీన్ని ప్రస్తావించింది. ప్రస్తుతం మనం ఏదైనా డిజిటల్ లావాదేవీ నిర్వహించిన సమయంలో రిజిస్టర్ మొబైల్ నెంబర్కు ఓటీపీ వస్తుందనే విషయం తెలిసిందే. ఈ



ఓటీపీ ఎంటర్ చేస్తే ట్రాన్సాక్షన్ పూర్తవుతుంది. తప్పుడు లావాదేవీలు జరగకుండా ఉండడానికి ఈ విధానం ఉపయోగపడుతుంది. మొబైల్ నెంబర్కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే లావాదేవీ పూర్తవుతుంది.
దీంతో అథెంటికేషన్ లభిస్తుంది. బ్యాంక్ ఖాతాల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధంగా పొందిన ఆర్థిక డేటా దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఈ అడిషనల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఒక కీలక దశ. ఆర్బీఐ నిర్దిష్ట ఏఎఫ్ఏని నిర్దేశించనప్పటికీ చెల్లింపుల వ్యవస్థ ఎక్కువగా ఎస్ఎంఎస్–ఆధారిత వన్–టైమ్ పాస్వర్డ్ని అనుసరిస్తోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం టెక్నాలజీ మారుతోన్న క్రమంలో ప్రత్యామ్నాయం మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. మొబైల్ నెంబర్కు ఓటీపీ రాకుండా మెషిన్స్కు కూడా ఓటీపీలు వచ్చే విధానం అందుబాటులోకి వచ్చాయి.
ఇదిలా ఉంటే డిజిటల్ చెల్లింపు లావాదేవీల ప్రామాణీకరణ కోసం ఇటువంటి యంత్రాంగాల వినియోగాన్ని పరిశీలించాలని ఆర్బీఐ సూత్రప్రాయ ప్రతిపాదనలు చేసింది. ఆధార్ ఎనేబుల్డ్ సిస్టమ్కు సంబంధించిన ప్రతిపాదనలూ చేసింది. బ్యాంకులు అనుసరించాల్సిన ఏఈపిఎస్ టచ్పాయింట్ నిర్వాహకుల కోసం ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ఆన్బోర్డింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. అలాగే మోసాలను నిరోధించే చర్యలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. గతేడాది ఈ ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ద్వారా 37 కోట్ల మంది లావాదేవీలు నిర్వహించారు.

### కార్పొరేట్ ట్రావెల్లో క్లియర్ట్రిప్
## అవుట్ ఆఫ్ ఆఫీస్

OutOfOffice by cleartrip

బెంగళూరు : ఫ్లిప్కార్ట్ కంపెనీ క్లియర్ట్రిప్, కార్పొరేట్ ట్రావెల్ రంగం లో పర్యాయపదంగా ఉండాలని యోచిస్తోంది మరియు దాని నూతన కార్పొరేట్ ట్రావెల్ మేనేజ్మెంట్ ప్రొడక్ట్ – అవుట్ ఆఫ్ ఆఫీస్ ని అందుబాటులోకి తీసుకురావటం ద్వారా ఆ దిశగా సాగిస్తున్న ప్రయాణంలో తొలి అడుగు వేసింది. ఈ ప్రత్యేకమైన కార్పొరేట్ ట్రావెల్ బుకింగ్ సాధనం – అవుట్ ఆఫ్ ఆఫీస్' చిన్న, మధ్యస్థ మరియు పెద్ద సంస్థలకు సాధికారత కల్పించడానికి రూపొందించబడింది. 300 ఎస్ఎంఈలు ఆన్బోర్డ్లో ఉండటం తో పాటుగా 10 పెద్ద మరియు ఎంటర్ప్రైజ్ కార్పొరేషన్లు చురుకుగా లావాదేవీలు జరువుతున్నాయి, ఈ ప్లాట్ఫారమ్ రూ. 20 కోట్లను నెలవారీ వ్యాపార పరిమాణంగా ప్రాసెస్ చేస్తోంది. క్లియర్ట్రిప్ సీఈఓ అయ్యప్పన్ ఆర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు గుర్తించదగిన వునరుజ్జీవనాన్ని అనుభవిస్తున్నందున, కార్పొరేట్ ప్రయాణానికి డిమాండ్ పరంగా అపూర్వమైన పెరుగుదలను మేము గమనించాము. ఈ కోణం లో , 'అవుట్ ఆఫ్ ఆఫీస్' కీలక పరిష్కారంగా ఉద్భవించింది. సాంప్రదాయ ప్లాట్ఫారమ్ల మాదిరిగా కాకుండా, ఇది సమగ్రమైన ట్రావెల్ ఎక్స్పీరియన్స్, యూజర్–సెంట్రిక్ ఇంటర్ఫేస్, విధానాలకు కట్టుబడి ఉండటం మరియు కాస్ట్–ఎఫెక్టివ్నెస్– అన్నీ ఒకే సమగ్ర ప్యాకేజీలో అందిస్తుంది. ప్రస్తుత డిమాండ్ పెరుగుదలను మాత్రమే కాకుండా వ్యాపారాలు కార్పొరేట్ ప్రయాణాన్ని ఎలా చేరుస్తాయో వునర్నిర్వచించడంలో కూడా అవుట్ ఆఫ్ ఆఫీస్' సహాయపడుతుంది అని అన్నారు

### ఎర్రసముద్రం అలజడితో
## వ్యయాలు పెరగొచ్చు: మారుతీ సుజుకీ




డిల్లీ: ఎర్ర సముద్రంలో సంక్షోభం నేపథ్యంలో తమ కంపెనీకి వ్యయాలు పెరిగే అవకాశం ఉందని మారుతీ సుజుకీ తెలిపింది. అయితే, విదేశాలకు చేసే వాహన ఎగుమతులపై మాత్రం పెద్ద ప్రభావం ఉండదని పేర్కొంది. క్రితం ఏడాది కంపెనీ 2.7 లక్షల కార్లను ఎగుమతి చేసింది. ఈ దశాబ్దం చివరకు 7.5 లక్షల కార్లను ఎగుమతి చేయాలని గతంలో లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఎర్ర సముద్రంలో అలజడి వల్ల కొన్ని లాజిస్టిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీనివల్ల వ్యయాలు పెరిగే అవకాశం ఉంది. రవాణా మార్గాలను మార్చాల్సి వస్తోంది. అయితే, ఎగుమతి–దిగుమతి వ్యాపారంలో ఇది సాధారణం. నౌకల రాకలో అనిశ్చితి వల్ల కార్ల సరఫరా ఆలస్యమవ్వొచ్చు. ఆఫ్రికా విపణిలో మాకు అవకాశాలు మెరుగవుతున్నాయి. వివిధ కారణాల వల్ల ఇటీవల పశ్చిమాసియాలోనూ మా అమ్మకాలు వుంజుకున్నాయి. ప్రభుత్వం వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. దీని వల్ల మాకు సుంకాలపరంగా కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది అని మారుతీ సుజుకీ కార్పొరేట్ వ్యవహారాల కార్యనిర్వహక అధికారి రాహుల్ భారతీ తెలిపారు. ఈ ఏడాదే బ్యాటరీ ఆధారిత వాహనాల తయారీని ప్రారంభించనున్నట్లు రాహుల్ వెల్లడించారు. ఈ విభాగంలో రానున్న తొలి మిడ్–సైజ్ ఎస్యూవీని దేశీయ విపణితో పాటు ఐరోపా, జపాన్ మార్కెట్లకు ఎగుమతి చేస్తామని చెప్పారు. దాని పరిమాణం గ్రాండ్ విటారా కంటే పెద్దగా ఉంటుందని వెల్లడించారు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 550 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పారు. దీన్ని కస్టమర్లు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలపై యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హూతీ తిరుగుబాటుదారులు దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. దీంతో ప్రపంచ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ ప్రాంతంలో తీవ్ర కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా అనేక నౌకలు తమ మార్గాన్ని మార్చుకుంటున్నాయి. ఫలితంగా రవాణా వ్యయం భారీగా పెరుగుతోంది.

**ఆడీ సైతం ఆందోళన:** జర్మనీకి చెందిన కార్ల తయారీ సంస్థ ఆడీ సైతం ఎర్ర సముద్రంలోని పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల భారత్లో కార్ల డెలివరీలు ఆలస్యమవుతున్నాయని పేర్కొంది. అయితే, త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. మరోవైపు విద్యుత్ కార్లను భారత్లో అసెంబుల్ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆడీ ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ వెల్లడించారు.

### చైనా స్మార్ట్ ఫోన్ కంపెనీలు
## భయపడుతున్నాయ్

**కేంద్రానికి షావోమి లేఖ!**



చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ విడిభాగాల కంపెనీలు భారతదేశంలో తయారీ యూనిట్లు పెట్టడానికి భయపడుతున్నాయని ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీ షావోమి కేంద్రానికి తెలిపింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశంలో స్మార్ట్ ఫోన్ విడిభాగాల తయారీ ఫ్యాక్టరీలు స్థాపించాలని భావించి.. అందుకు షావోమి కంపెనీని సంప్రదించింది. దేశంలోనే స్మార్ట్ ఫోన్ విడిభాగాలు తయారు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం కావాలో తెలపాల్సిందిగా షావోమి అధికారులను ప్రశ్నించింది. దీనికి సమాధానంగా షావోమి ఇండియా ప్రెసిడెంట్ మురళికృాఎష్ణన్.. కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఇండియాలో అత్యధికంగా అమ్ముడుపోయే స్మార్ట్ ఫోన్ అయిన షావోమీ ఇండియా కేంద్రం అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. దేశంలో స్మార్ట్ ఫోన్ విడిభాగాల తయారు చేసే కంపెనీలకు ప్రోత్సకాలు ఇవ్వాలని, ప్రత్యేక విడిభాగాల దిగుమతిపై పన్నులు తగ్గించాలని సూచిస్తూ.. గత కొంతకాలంగా భారత ప్రభుత్వం చైనా కంపెనీలపై విచారణ చేస్తున్న సందర్భంగా చైనా కంపెనీలు ఇండియాలో ఫ్యాక్టరీలు స్థాపించడానికి భయపడుతున్నాయని తెలిపింది. ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడడం లేదని షావోమి ఇండియా ప్రెసిడెంట్ మురళికృాఎష్ణన్ అన్నారు. 2020లో ఇండియా, చైనా సరిహద్దుల వద్ద ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం దేశంలోని చైనా కంపెనీలపై విచారణ చేపట్టింది. ఆ తరువాత చైనా నుంచి దిగుమతి అయ్యే స్మార్ట్ ఫోన్ కీలక విడిభాగాలపై పన్నులు పెంచేసింది. చైనా కంపెనీలకు వ్యాపార లైసెన్సుల విషయంలో నియమాలను కఠినతరం చేసింది. ఆ తరువాత నుంచే చైనా కంపెనీల అధికారులకు భారత వీసా దొరకడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని షావోమి ఇండియా తన లేఖలో ప్రస్తావిస్తూ.. చైనా స్మార్ట్ ఫోన్ కంపెనీలతో చర్చలు జరిపి.. వారికి ఇండియాలో విడిభాగాల తయారీకి సహకారం అందిస్తామనే నమ్మకం కలిగించాలని సూచించింది. 2023లో చైనా స్మార్ట్ ఫోన్ కంపెనీ వీవో టెక్నాలజీ నిబంధనలు అతిక్రమించి 13 బిలియన్ డాలర్లు చట్టవ్యతిరేకంగా చైనాకు తరలించిందనే ఆరోపణలున్నాయి. ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.


# మహా స్వాప్నికుడు చంద్రబాబు పుస్తకావిష్కరణ

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరిట విజయవాడలో మహా స్వాప్నికుడు చంద్రబాబుఅనే పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ చేతులమీదుగా ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయుడు పూల విక్రమ్ రచించగా ప్రవాసాంధ్రుడు వెంకట్ కోడూరి ప్రచురించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై సీనియర్ పాత్రికేయుడు పూల విక్రమ్ రచించిన మహా స్వాప్నికుడు పుస్తకాన్ని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ఆవిష్కరించారు. కువైట్లో స్థిరపడిన ప్రవాసాంధ్రుడు వెంకట్ కోడూరి ఈ పుస్తకాన్ని ప్రచురించారు.

ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కృషి, పట్టుదల, నిరంతర శ్రమే ఆయుధాలుగా అంచెలంచెలుగా ఎదిగి, తన దార్శనికతతో రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించిన చంద్రబాబు గురించి పుస్తకంలో వివరించారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు రాజకీయ ప్రత్యర్థులు చేసిన దుష్ప్రచారాలు-వాస్తవాలపై ఒక అధ్యాయమే ఉంది. ఆయన కుటుంబానికి రెండు ఎకరాల ఆస్తి మాత్రమే ఉండేదని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన ఆస్తులు సంపాదించారన్నది ఎలా దుష్ప్రచారమో వివరించారు.



## 370కి పైగా ఎంపీలను
# ఒంటరిగానే గెలుస్తాం



ఝబువా... 2024 లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని మధ్యప్రదేశ్ ఝబువా నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఈ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే 370కి పైగా ఎంపీ సీట్లను గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను లోక్సభ ఎన్నికల ప్రచారం కోసం ఝబువాకు రాలేదని, ప్రజల సేవక్గా వచ్చానని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. బీజేపీ దృష్టితో గిరిజనులు ఓటు బ్యాంకు కాదని, వారు దేశానికి గర్వకారణమని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ చాలా ఏళ్లు దేశాన్ని పాలించినా కేవలం 100 ఏకలవ్య పాఠశాలన్ని మాత్రమే ప్రారంభించిందని, బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లలో దీనికి నాలుగు రెట్లు ఎక్కువగా ఏకలవ్య పాఠశాలను ప్రారంభించిందని చెప్పారు. దేశంలో ఒక్క ఆదివాసీ బిడ్డ చదువులేక వెనకబడటం తమకు ఆమోదయోగ్యం కాదని అన్నారు. గిరిజనులు వేల ఏళ్లుగా అటవీ సంపదతో జీవనోపాధి పొందుతోందని, తమ ప్రభుత్వం ఫారెస్ట్ ప్రాపర్టీ చట్టంతో మార్పులు చేస్తూ.. అటవీ భూమికి సంబంధించి గిరిజనులకు హక్కుల్ని కల్పించిందని పీఎం మోడీ చెప్పారు. గిరిజనులను సికెల్ సెల్ ఎనీమియా బాధపడుతున్నా.. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతకు ముందు . ఆర్యసమాజ్ వ్యవస్థాపకుడు దయానంద 200వ జయంతి సందర్భంగా గుజరాత్లోని మోర్బీ జిల్లా టంకరాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ , కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బ్రిటిషర్లు భారతీయుల సాంఘిక దురాచారాలను పావుగా వాడుకుని కించపరిచారు. దయానంద రాక బ్రిటిషర్లకు గట్టి సమాధానంగా నిలిచింది. దయానంద సమాధానాలతో వారు తోక ముడిచారు. దయానంద.. మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాడారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే విద్యాలయాలు సమాజానికి అవసరం. ఆర్యసమాజ్ పాఠశాలలు ఇలాంటి విద్యనందించడంలో కీలకంగా మారాయి. జాతీయ విద్యా విధానం ద్వారా దేశవ్యాప్తంగా వీటిని విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాం. తద్వారా సమాజాన్ని అనుసంధానించడం మా బాధ్యత. దయానంద్ సరస్వతి గుజరాత్లో జన్మించడం గర్వంగా భావిస్తున్నా అని మోదీ అన్నారు.

# మథురలో శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణం

### మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్



ముంబై: అయోధ్యలో రాములోరి ఆలయ నిర్మాణం జరిగింది. 5 శతాబ్దాల హిందువుల కల నెరవేరింది. భక్తుల నుంచి బాల రాముడు పూజలను అందుకుంటున్నారు. తర్వాత మథురలో శ్రీ కృష్ణుడి ఆలయ నిర్మించాల్సి ఉందని కొందరు అంటున్నారు. ఇదే అంశంపై ఇటీవల ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడారు. తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. శ్రీకృష్ణుడి జన్మస్థలం మథుర అని పురాణాలు చెబుతున్నాయి. అక్కడ ఆలయం ఉంది. జ్ఞానవాపి మసీదు కూడా ఉంది. మసీద్, మందిర్కు సంబంధించి కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. మందిరం వద్ద పూజలు చేసుకోవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. శ్రీకృష్ణుడి జన్మస్థానం అయిన మథురలో సామరస్యంగా, చట్టపరంగా ఆలయ నిర్మాణ పనులు జరుగుతాయని దేవేంద్ర ఫడ్నవీస్ అంటున్నారు. రాములోరి జన్మస్థలంలో ప్రాణ ప్రతిష్ఠ జరిగిందని, కృష్ణుడి ఆలయం నిర్మాణం జరగాల్సి ఉందని ఫడ్నవీస్ అంటున్నారు. ఇదే అంశాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో శ్రీ కృష్ణుడి జన్మభూమి నిర్మాణం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మథురలో సాహి ఈద్గా మసీదు ఉన్న చోటు శ్రీ కృష్ణుని జన్మస్థలం అని హిందువులు స్పష్టం చేశారు. ఆ ప్రక్రియ న్యాయ పరంగా పూర్తి అవుతుందని ఫడ్నవీస్ అంటున్నారు.

# ఇమ్రాన్ పార్టీ సెంచరీ కొట్టేసింది

- ఎట్టకేలకు పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలు
- పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ బలపర్చిన అభ్యర్థులు 101 స్థానాల్లో గెలుపు
- నవాజ్ పార్టీ 75 స్థానాలకే పరిమితం
- అయినా సంకీర్ణ ప్రభుత్వం కోసం చర్చలు ఆరంభించిన షరీఫ్



ఇస్లామాబాద్: పాకిస్థాన్లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాల ను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ బలపర్చిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్కు చెందిన పీఎంఎల్-ఎన్ పార్టీ 75 సీట్లు దక్కించుకుంది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన పీపీపీకి 54 సీట్లు లభించగా, ఎంక్యూఎం-పీ పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలుచుకున్నాయి. ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 సీట్లు ఉన్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగతా 70 స్థానాలను మైనారిటీలకు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే గురువారం ఎన్నికలు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఓట్ల లెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. అవకతవకల ఫిర్యాదుల నేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్లోని ఎన్ఏ-88 సీటు ఫలితాలను నిలిపేసింది. పంజాబ్, సింధ్, ఖైబర్-పఖ్తుంక్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలూ వెల్లడయ్యాయి. బలూచిస్థాన్లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. 265 స్థానాల్లో పార్టీ 133 సీట్లు గెలవాలి. ఈ క్రమంలోనే పీపీపీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పీఎంఎల్-ఎన్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందుకు కలిసి రావాలని పీటీఐ మినహా మిగిలిన పక్షాలకు పీఎంఎల్-ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు.

వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్కు అప్పగించారు. నవాజ్కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్ కూడా రంగంలోకి దిగారు. దేశంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్
# ఉత్తరాంధ్రకు ఏం చేశాడు?



టెక్కలి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఊరికో ప్యాలెస్ కట్టుకున్న సీఎం జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్రగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో సెజ్ ఏర్పాటు చేస్తామని, దాని ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని...జగన్ విముక్త ఏపీనే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. శంఖారావం పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఏర్పాటు చేసిన సభలో లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అమ్మలాంటిది..అమ్మప్రేమకు కండీషన్స్ ఉండవు. ఉత్తరాంధ్రులు ప్రేమాభిమానాలకు కూడా కండీషన్స్ లేవు. పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా. గరిమెళ్ల సత్యనారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టిన నేల ఇది. జగన్ను చూస్తే జాలేస్తోంది...పద్దాక సిద్ధం అంటున్నారు. దేనికి సిద్ధం...నువ్వు జైలుకు వెళ్లడానికి సిద్ధమా.? మేము అందరం కలిసి నిన్ను జైలుకు పంపడానికి మాత్రం సిద్ధం. శ్రీకాకుళం జిల్లాకు జగన్ 60 హామీలిచ్చారు..ఒక్క హామీనైనా అమలు చేశారా? ఒక్క సాగునీటి ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశాడా.? వంశధార, తోటపల్లి కడి, ఎడమ కాల్వలు పూర్తి చేస్తామని చెప్పి మోసం చేశాడు. నాగావళి కరకట్ట పనులు కూడా పూర్తి చేస్తామని చేయకుండా మాట తప్పాడు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విశాఖను జాబ్ కేపిటల్ గా తీర్చిదిద్దితే జగన్ గంజాయి కేపిటల్ గా మార్చారు. విశాఖ రైల్వే జోన్ కు స్థలం కేటాయించలేదు. మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తానని మాటిచ్చాడు..ఒక్కటన్నా తెరిపించాడా.? విశాఖపట్నం అభివృద్ధి చెందడానికి కారణం ఉక్కుఫ్యాక్టరీ. ఎంతోమంది పోరాడి ఉక్కుఫ్యాక్టరీ తీసుకొచ్చారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ సంస్థలతో లాలూచీ పడి దాన్ని ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నాడు. ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం కానివ్వం...అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేలా చేస్తాం. బాపట్లలో బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్ నోట్లో పేపర్లు కుక్కి పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపారు. బీసీ బిడ్డలను చంపడానికి మీరు సిద్ధమా జగన్? దళిత డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు పిచ్చోడిన చేసి చంపారు..దళితులను చంపడానికి మీరు సిద్ధమా జగన్? పలమనేరులో మైనారిటీ బాలిక మిస్బా బాగా చదువుతుంది. వైసీపీ నేత కుమార్తె మొదటి స్థానంలో రావాలని మిస్బాకు టీసీ ఇవ్వడంతో వేదనతో చనిపోయింది... మైనారిటీలను చంపడానికి మీరు సిద్ధమా జగన్.? రాష్ట్రాన్ని మళ్లీ సర్వనాశనం చేసేందుకు మీరు సిద్ధమా జగన్? విశాఖలో భూ కుంభకోణాలకు అడ్డుపడ్డారని ఎమ్మార్వో రమణయ్యను కొట్టి చంపారు.ఎరువులు తీసుకెల్లి డబ్బులివ్వలేదు..డబ్బులు తీసుకురావాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకురావడంతో ఉరేసుకుని చనిపోయారు. విజయనగరంలో వైసీపీ నేతలు సిమెంట్ తీసుకెళ్లి తిరిగి ఇవ్వకపోవడంతో జె.ఈ రామకృష్ణ కార్యాలయంలోనే ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోయారు. తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు.? టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తల ముసుగులో చిచ్చులు పెట్టేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. సూపర్ సిక్స్ క్యాలెండర్ ను ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేష్ అన్నారు.

### భద్రతామండలిలో స్థానానికి
# భారత్‌కు రష్యా మద్దతు

### ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న రష్యా రాయబారి

మాస్కో: ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్లపై రష్యా మరోసారి సానుకూలత వ్యక్తం చేసింది. యూఎన్ఎస్సీలో స్థానం పొందేందుకు న్యూఢిల్లీకి అన్ని అర్హతలూ ఉన్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. దశాబ్దాలుగా ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాల గురించి ఆయన మాట్లాడారు. ఐరాస భద్రతా మండలిలో భారత్కు శాశ్వత సభ్యత్వం కల్పించడం పేద దేశాల (గ్లోబల్ సౌత్) అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచంలోని అత్యధిక వర్గాలకు దానిలో ప్రాతినిధ్యాన్ని పెంచే సామర్థ్యం మా మిత్రదేశానికి ఉందని రష్యా బలంగా నమ్ముతోంది. న్యూఢిల్లీకి ప్రస్తుతం శాశ్వత సభ్యత్వం లేదు. అయినా, గతంలో తాత్కాలిక సభ్యత్వంతో భద్రతా మండలికి రెండు సార్లు విజయవంతంగా నాయకత్వం వహించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వేళ ఎన్నో చర్చల్లో ఏకాభిప్రాయం సాధించింది. జీ20 సభ్య దేశాలను ఢిల్లీ డిక్లరేషన్ వేళ ఏకతాటిపై నడిపించడమే దాని సమర్థతకు నిదర్శనం. అందుకే కొంతకాలంగా భారత్ శాశ్వత సభ్యత్వ డిమాండ్కు మద్దతు లభిస్తోంది అని పేర్కొన్నారు.

ఐరాసలో సభ్యదేశాలు గ్రూపులుగా విడిపోవడంతో భద్రతా మండలి విస్తరణపై జరుగుతున్న చర్చలు సంక్లిష్టంగా మారాయి. ఇప్పటికే దీనిలో పశ్చిమ దేశాలకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. ఈ నేపథ్యంలో విస్తరణ సమయంలో కొత్తగా మరికొన్ని పశ్చిమ దేశాల దరఖాస్తులను ముందుకు తీసుకెళ్లడం సందేహాలకు తావిస్తోంది. మరోవైపు భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాలకు దీనిలో ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. భద్రతా మండలిని ప్రస్తుత పరిస్థితులకు తగినట్లు మార్పులు చేయాలన్న వాదనతో ఇప్పటికే అందరూ అంగీకరించారు. విస్తరణ విషయంలో ఏకాభిప్రాయానికి మేము విలువనిస్తున్నాం అని రష్యా రాయబారి అలిపోవ్ అభిప్రాయపడ్డారు.




# మరోసారి ఢిల్లీలో రైతుల భారీ నిరసన

- 13న ఢిల్లీ సరిహద్దుల నిరసనలకు వస్తున్న 200కు రైతు సంఘాలు
- ఇప్పటికే చేరుకున్న పంజాబ్, హర్యాణా, కేరళ, కర్ణాటక లాంటి రాష్ట్రాల రైతాంగం
- పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించేలా చట్టం తేవాలన్నది ప్రధాన డిమాండ్



ఢిల్లీ.... మూడేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీని భారీ సంఖ్యలో చుట్టుముట్టిన రైతులు.. మరోసారి నిరసనకు రెడీ అయ్యారు. మరి కొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలుండగా.. ఇలాంటి నిరసనలు తమ ప్రభుత్వానికి అపఖ్యాతి తెచ్చిపెడతాయని మోదీ నాయకత్వంలోని బిజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే రైతు సంఘాలను నిరసన చేయకుండా ఆపేందుకు, అణిచివేసేందుకు.. అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఫిబ్రవరి 13న దేశంలోని 200కు రైతు సంఘాలు ఢిల్లీ సరిహద్దుల వద్ద మహాధర్నాకు సన్నధమవుతున్నారు. ఈ ధర్నాలో పంజాబ్, హర్యాణా, కేరళ, కర్ణాటక లాంటి రాష్ట్రాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు. దాదావు 20000కు పైగా రైతులు ఢిల్లీ సరిహద్దులను దిగ్బంధనం చేసేందకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మహాధర్నాకు సంయుక్త్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా.. రైతు సంఘాలు నాయకత్వం వహిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీకి రైతులును తలుచుకుంటే చెమటలు పట్టే పరిస్థితి కనిపిస్తోంది. అందుకే మూడేళ్ల క్రితం రైతులు పెద్ద ఎత్తున నిరసన చేసినప్పుడు వారిని ఖలిస్తానీ ఉగ్రవాదులని వ్యాఖ్యలు చేసినా.. ఫలితం లేకపోయింది. పైగా రైతుల డిమాండ్లు న్యాయ సమ్మతంగా ఉన్నాయి. అయినా వాటిని బిజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

**రైతుల డిమాండ్లు ఇవే..**

పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించేలా చట్టం తీసుకురావాలి. మూడేళ్ల క్రితం ఢిల్లీ వద్ద నిరసన సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి. నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీలను కఠినంగా శిక్షించాలి లఖింపూర్ ఖేరిలో రైతులను వాహనంతో తొక్కించి హత్య చేసిన రాజకీయ నాయకులను శిక్షించాలి.

**రైతులకు పంట బీమా ఇవ్వాలి**

పంట నష్టం జరిగిన రైతులకు రుణ మాఫీ ఇవ్వాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి. రైతులను ఆపేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నం. మూడు రోజుల క్రితం రైతు నాయకులతో ముగ్గురు కేంద్ర మంత్రులు, అధికారులు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ చర్చలు జరిపారు. ఈ చర్చలలో రైతులు తమ డిమాండ్లను తెలిపారు. కానీ కేంద్ర మంత్రులు ముఖ్యమైన కనీస మద్దతు ధర, రైతులకు రుణ మాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు వంటి అంశాలపై అంగీకరించలేదు. దీంతో రైతు నాయకులు మహాధర్నా జరిపితీరుతామని హెచ్చరించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నరేంద్ర మోదీ.. రైతులకు కనీస మద్దతు ధర చట్టం తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పారు. మరి దేశ ప్రధాన మంత్రి పది సంవత్సరాలున్నా.. ఆయన ఈ చట్టం ఎందుకు తీసుకురావడం లేదని రైతులు నిలదీస్తున్నారు.

**రైతు ధర్నాను అడ్డుకునేందుకు సిద్ధమైన బిజేపీ ప్రభుత్వాలు**

మహాధర్నా చేసేందుకు రైతులు పంజాబ్ నుంచి హర్యాణా మీదుగా బయలుదేరి ఢిల్లీ చేరుకుంటారు. ఈ ధర్నా ఒక్కసారి ప్రారంభమైతే ఎన్నిరోజులుంటుందో చెప్పలేని పరిస్థితి. 2020లో ఇలాగే రైతులు మహాధర్నా చేపట్టినప్పుడు.. ఆ నిరసన ఒక సంవత్సర కాలం నడిచింది. అందుకే రైతులు ట్రాక్టర్లలో వంట సామాగ్రితో బయలుదేరుతామని తెలిపారు. అయితే రైతులు పంజాబ్ నుంచి హర్యాణా రాష్ట్రంలోకి ప్రవేశించకుండా.. హర్యాణాలోని బిజేపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. హర్యాణా సరిహద్దులను మూసివేస్తూ.. అక్కడ పోలీసులతో గట్టి బందోబస్తు పెట్టింది. పంజాబ్, హర్యాణా రాష్ట్రాల సరిహద్దు జిల్లాలైన అంబాలా, జింద్, ఫతేహబాద్లలో అన్ని దారులు మూసివేసింది. అలాగే అంబాలా, ఫతేహబాద్, కురుక్షేత్ర, కైథాల్, హిసార్, జింద్, సిర్సా జిల్లాలో ఫిబ్రవరి 11 నుంచి ఫిబ్రవరి 13 రాత్రి వరకు మొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిపివేసింది. ఒకవేళ రైతులు ఢిల్లీ సరిహద్దుల వద్దకు చేరుకున్నా.. వారిని అడ్డుకునేందుకు పోలీసులతో పాటు భద్రతా బలగాలు సిద్ధంగా ఉన్నాయి. సిమెంటు బారికేడ్లు, ఇనుప తీగల కంచెలు, రోడ్ల మీద రైతుల ట్రాక్టర్లను ఆపేందుకు ఇనుప మేకులు సిద్ధం చేశారు. హర్యాణా పోలీసులు 50 కంపెనీల పారామిలిటరీ బలగాలను పంజాబ్ సరిహద్దుల వద్ద మోహరించామని తెలిపారు. ధర్నా సమయంలో ఢిల్లీ, చండీగఢ్ మధ్య రాకపోకలకు ఇబ్బంది కలగకుండా.. ప్రజలు ప్రత్యామ్నాయ దారుల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు. వ్యవసాయ ప్రధానమైన భారతదేశంలో రైతుల పట్ల ఇంత కఠినంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం.. బిజేపీదేనని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి.

# రాజకీయాల్లో ఆది శ్రీనివాస్ అద్భుతం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మున్నూరు కావు సంఘాలు తెలంగాణ రాష్ట్రం లో ఎన్ని ఉన్నాయి వారు వారికి అనుకూలంగా వారు కావు సామాజిక వర్గానికి కావాల్సిన హక్కుల కోసం ఎన్నో రకాల పోరాటాలు చేస్తున్నారు, అదేవిధంగా గత 10, 15 సంవత్సరాల నుంచి ఈ పోరాటాలు రాజ్యాధికార దిశగా, రాజకీయ చైతన్యవంతులై వేగంగా సాగుతున్నాయి, ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టినా బీసీ డి వర్గాల్లో ఉన్న మనకు అన్ని పథకాలు అందట్లేదు, కాబట్టి గత కొన్ని సంవత్సరాలుగా మన ము న్నూరు కావు సోదరి, సోదరులందరూ మున్నూరు కావు కార్పొరేషన్ కావాలని పోరాటం చేస్తున్నారు, ఆ కార్పొరేషన్ వస్తే మన వర్గంలో ఉన్న పేద పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నారు, గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలు ఉన్నప్పటికీ మన కావు సామాజికవర్గానికి చెందిన 9 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు ఉండి కూడా మన సామాజిక వర్గానికి సరైన న్యాయం చేయలేకపోయారు, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మన సామాజిక వర్గానికి చెందిన మున్నూరు కావు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ శాసనసభలో అడుగు పెట్టినా రోజు నుంచి మున్నూరు కావు కార్పొరేషన్ కావాలని అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా జనవరి 27వ తారీకు శనివారం రోజు 33 జిల్లాల నుంచి మున్నూరు కావు సామాజిక వర్గాలకు చెందిన నాయకులందరినీ పిలిచి సెక్రటేరియట్ లో బీసీ మంత్రి పున్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మున్నూరు కావు సామాజిక వర్గానికి కార్పొరేషన్ కావాలని ఒక వినతి పత్రాన్ని పొన్నం ప్రభాకర్ కి అందజేయడం జరిగింది. ఇట్లు మీ తెల్ల హరికృష్ణ, మున్నూరు కావు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు.

# చేనేతను పూర్వ వైభవం తీసుకొస్తాం

- అందర్నీ కలుపుకొని ముందుకెళ్లాలి: కందగట్ల స్వామి
- చేనేత పథకాలు పునరుద్ధరించాలి; గడ్డం జగన్నాథం
- చేనేత సమస్యలపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయండి: ఎల్ రమణ
- సమాజమంతా ఏకం కావాలి; రాపోలు ఆనంద భాస్కర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ప్రభుత్వానికి భిన్నంగా చేనేత కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కేంద్ర రాష్ట్ర పథకాలన్నీ చేనేతలకు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని అసంపూర్తిగా ఉన్న చేనేత సమస్యలపై దృష్టి సారించి పూర్వ వైభవం తీసుకొస్తానని రాష్ట్ర చేనేత జౌళి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవన్లో అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు చేనేత కార్మికుల సమస్యలపై త్వరలో సంఘ నాయకులతో సమావేశం నిర్వహించి వాటిని ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్తానన్నారు నూతనంగా ఎన్నికైన సమర్థవు మురళి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం సంఘ పటిష్టత కోసం సంఘ ప్రతినిధులు అనునిత్యం కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ చేనేత సమస్యలపై త్వరలో అఖిలపక్షాన్ని పిలిచి సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పద్మశాలి సంఘం అనుబంధంగా ఉన్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘానికి యువకుడు అధ్యక్షుడు కావడం మురళి అదృష్టంగా భావించాలన్నారు. మంత్రి తుమ్మల తుమ్మలతో తనకున్న అనుబంధం చాలా ఏళ్ల నుంచి వారి సహకారంతో చేనేత కార్మిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు పద్మశాలి కుల బంధువులందరికీ చూస్తే చాలా సంతోషంగా అనిపిస్తుంది, కందగట్ల స్వామి గారి నేతృత్వంలో భారత దేశ జాతి ఏకీకరణ విశిష్ట కృషి చేస్తున్నారు నూతన రాష్ట్ర అధ్యక్షుడు కూడా ఆయనను అనుసరిస్తూ ముందుకు వెళ్లాలని రమణ సూచించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ సమాజమంతా సమిష్టిగా ఏకతాటిపైకి వచ్చి ముందుకు సాగాలని కోరారు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు యువ నాయకత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం నేత అన్నలకు అన్నివేళలా మంత్రిగారి సహకారంతో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పొన్నాల శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చేనేత పథకాలను అందరికీ అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కృషి చేయాలని కోరారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కమర్తపుమురళి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొటు సంఘ నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక బాధ్యతగా తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల ఐక్యతకు చేనేత సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆదేశాలను అనుసరిస్తూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘన్ని రాష్ట్ర జిల్లా మండల గ్రామ అమలలో విస్తృత పరుస్తానని పేర్కొన్నారు. చేనేత పద్మశాలి సంఘ అభివృద్ధికి మంత్రి సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. చేనేతల సమస్యల గురించి మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి నాలుగు కోట్ల 52 లక్షల రూపాయలు మంజూరు చేశారని పేర్కొన్నారు, ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు..



## ఇచ్ఛాపురంలో నారా లోకేష్‌కు వినతుల వెల్లువ

ఇచ్ఛాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇచ్ఛాపురం వచ్చిన యువనేత లోకేష్ ను కలుసుకున్న పలువురు స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో ఉన్న సాంప్రదాయ మత్స్యకార కండ్ర కులస్తులను ఎస్టీలుగా గుర్తించడంతో పాటు చట్టసభల్లో అవకాశం కల్పించాలని ఆ సామాజిక వర్గీయులు విన్నవించారు. శ్రీకాకుళంలో సాంకేతిక కారణాల వల్ల తిత్లీ తుఫాను పరిహారం పొందలేని 7 వేల మందికి న్యాయం చేయాలని మరికొందరు కోరారు. వంశధార-బహుదా నదిని అనుసంధానించి శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలని రైతులు విన్నవించారు. శ్రీకాకుళం జిల్లాలో 1998 డీఎస్సీ క్వాలిఫై అయిన 350 మందిని రెగ్యులరైజ్ చేయాలని నిరుద్యోగ టీచర్లు విజ్ఞప్తి చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బెంతో ఒరియా కులం వారికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించాలని ఆ సామాజికవర్గీయులు కోరారు.గోపాల మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని జగన్ ప్రభుత్వం ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు విన్నవించారు. ఎక్స్ సర్వీస్ మెన్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ సైనికులు వినతిపత్రంసమర్పించారు. రాష్ట్రంలో 40 వేల మందికి పైగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆర్ఎంపి డాక్టర్లు విన్నవించారు. అగ్రిగోల్డ్ కంపెనీ మోసానికి బలైన తమకు న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ బాధితులు కోరారు. అందరి సమస్యలను ఓపిగ్గా ఆలకించిన లోకేష్ అధికారంలోకి వచ్చాక ప్రతిఒక్కరికీ న్యాయంచేస్తామని భరోసా ఇచ్చారు.





# అప్రమత్తంగా ఉండండి

- అనారోగ్య సమస్యలకు కారణాలపై అన్వేషణ
- ట్యాంకర్లతో నీటి సరఫరాపై మందస్తు సమాచారం అవసరం
- మంచినీటి వినియోగం విషయంలో అవగాహన కల్పించండి
- ఇంటింటి సర్వేలో అన్ని వివరాలు నమోదు చేయండి
- కంట్రోల్ రూమ్ సమర్ధవంతంగా పనిచేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- డయేరియా అనుమానిత కేసులకు సంబంధించి అధికారులతో సమీక్ష

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు నగరంలో పలువురు అస్వస్థతకు గురవడానికి సంబంధించి పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు అధికారులంతా అప్రతమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతూ గుంటూరు జీజీహెచ్లో పలు కేసులు నమోదువుతున్న నేపథ్యంలో మంత్రి విడదల రజిని ఆదివారం కలెక్టర్తోపాటు, ఆయా విభాగాల ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ అనారోగ్య సమస్యలకు సంబంధించిన కారణాలపై అన్వేషణ కొనసాగుతున్నదని చెప్పారు. ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించామని తెలిపారు. ఆ కమిటీ అన్ని వివరాలను సూక్ష్మస్థాయిలో తెలుసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సమర్ధవంతంగా పనిచేయాలని చెప్పారు. అస్వస్థత కేసులు నమోదవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి అందజేస్తున్న విషయంపై స్థానికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఇంటింటి సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండరాదని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలుంటే 8341396104 నం.కు ఫోన్ చేయొచ్చన్నారు. సమీక్ష సమావేశం అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోనే మంత్రి విడదల రజిని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాంతులు, విరేచినాలతో బాధపడేవారు ఎవరైనా సరే 8341396104 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు. 24 గంటలూ ఈ నంబరు అందుబాటులో ఉంటుందన్నారు. హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేయడం ద్వారా వైద్యం పొందే విషయంలో తగిన సహాయసహకారాలు అందుతాయని వెల్లడించారు. అనుమానిత ప్రాంతాల్లో మంచినీటి శాంపిళ్లను తీసుకున్నామని తెలిపారు.
వాటిని పరీక్షలకు పంపామన్నారు. నగరంలో ఒకేచోట నుంచి ఈ కేసులు రావడం లేదని చెప్పారు. ఉదయం నుంచి పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. కొత్తకేసులు నమోదుకావడం లేదన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బాధితులకు అత్యున్నత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని యూపీహెచ్సీల్లో 24 గంటలపాటు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సోమవారం కూడా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో కలెక్టరేట్లో మరో సారి రివ్యూ నిర్వహిస్తామన్నారు. పరిస్థితి పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చేవరకు అత్యవసర స్థితి కొనసాగుతుందని వెల్లడించారు.
**రాజకీయాలు మానుకోండి :** శవరాజకీయాలు మానుకుంటే మంచిదని ప్రతిపక్ష పార్టీలకు మంత్రి విడదల రజిని సూచించారు. డయేరియా అంటూ విష ప్రచారాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. పరీక్షల్లో నిర్ధారణ కాకుండానే, నివేదికలు పూర్తిస్థాయిలో అందకుండానే డయేరియా అని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. టీడీపీ హయాంలో 2018లో గుంటూరు నగరాన్ని డయేరియా వణికించిందని చెప్పారు. ఏకంగా 10 ప్రాంతాల్లో డయేరియా విజృంభించిందని గుర్తుచేశారు. అప్పట్లో 24 మంది చనిపోయారని, ఏకంగా 2400 మంది డయేరియా బారిన పడ్డారని పేర్కొన్నారు.
ప్రభుత్వ నిర్లక్ష్యం అంటే అదని, అంతమంది చనిపోతున్నా అప్పట్లోటీడీపీ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రోడ్లు ఇష్టానుసారం తవ్వేసి, మురుగుకాలువలు, మంచినీటిపైపులైన్లను ఏకంగా చేసిన పాపం ఫలితంగానే అప్పట్లో అంతమంది చనిపోయారని, వేలాదిమంది అస్వస్థతకుగురయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పుడు తమ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తున్నా బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. లేని సమస్యను ఉన్నట్లుగా చూపి, లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయన్నారు. ఇలాంటివారికి ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశం, విలేకరుల సమావేశాల్లో కలెక్టర్ వేణుగోపాల్రెడ్డి, మేయర్ కావటి మనోహర్నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, డీఎంఅండ్హెచ్వో విజయలక్ష్మి, ఆర్డీ శోభారాణి, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 14 నుండి ఉద్యోగుల సమస్యల సాధనకై ఉద్యమానికి సిద్ధం

- 27న చలో విజయవాడ... సోమవారం మంత్రుల బృందంతో భేటీ
- చర్చల సఫలం కాకుంటెబ్ ప్రత్యక్ష పోరాటమే
- ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు, సెక్రటరీ జనరల్ జి. హృదయరాజు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగుల సమస్యల సాధన కై ఇక ప్రత్యక్ష పోరాటం చేయాలని ఉద్యోగ సంఘాల ఐ కా స నిర్ణయించటం జరిగిందని , సోమ వారం మంత్రుల బృందం తో జరిగే చర్చలు విఫలమైతే ఈ నెల 14 న ఉద్యోగుల ఉద్యమ బాట పడుతున్నామని, 27 తేదీ చలో విజయవాడ చేపట్టి ఉద్యోగుల సత్తా నిరూ పిస్తామని ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి. హృదయ రాజు తెలిపారు. గాంధీనగర్ ఎన్జీవో హోం లో ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఉద్యమ కార్యాచరణ, తమ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి హక్కుగా వివిధ పద్దుల కింద రావలసిన బకాయిల జాబితాను ప్రకటించారు. 12వ పిఆర్సి లో మధ్యంతర భృతి 30శాతం చెల్లింపు, పెండింగ్ లో ఉన్న రెండు డీఏల సొమ్ములు, సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ లను 90శాతం నగదు రూపంలో చెల్లించడం, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ రుణాలు, క్లైములు, 11వ పిఆర్సి లో చెల్లించాల్సిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు 1-9-2004 ముందు నోటిఫై అయిన తర్వాత నియామక ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అన్ని నెట్వర్క్ హాస్పిటల్స్ లో ఇహెచ్ఎస్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంజూరు చేయటం, ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానాన్ని అమలు చేసేలా విడుదలైన జీవో 117 ను రద్దు చేయటం, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, రోజువారి జీతం, పార్ట్ టైం, ఫుల్ టైం విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించటం, ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్లకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయటం, గురుకులాలు, సొసైటీ, పబ్లిక్ సెక్టార్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపు వంటి అంశాలతో కూడిన తమ డిమాండ్ లను సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అందజేస్తామన్నారు.
సోమవారం నాడే మంత్రుల బృందంతో చర్చించేందుకు ఉద్యోగ సంఘ నాయకులు రావాలని ప్రభుత్వం ఆహ్వానించినందున వారితో కూడా తమ డిమాండ్లపై చర్చించనున్నట్లు వివరించారు. 14వ తేదీన నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం, తహసిల్దారు, సబ్ కలెక్టర్, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పణ, 15, 16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తాలూకా కేంద్రాలు, పాఠశాలల్లో నిరసన కార్యక్రమాలు, 17వ తేదీన తాలూకా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నా చేపట్టడం, 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద ర్యాలీ, ధర్నా నిర్వహణ, 21 నుంచి 24 వరకు రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల్లో పర్యటించి 27వ తేదీన చేపట్టనున్న చలో విజయవాడకు ఉద్యోగులను సిద్ధం చేస్తామని చెప్పారు. ఈసారి జరిగే ఉద్యమం ద్వారా ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగ సంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయన్నారు. పత్రికా సమావేశం అనంతరం అప్ల జేఏసీ చైర్మన్ శ్రీ బండి శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జేఏసీ నేతలు ఉద్యమ గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో జేఏసీ డివ్యూటీ సెక్రటరీ జనరల్ కె. శివారెడ్డి, కో చైర్మన్లు హెచ్. తమ్మన్న, కెఎస్ఎస్ ప్రసాద్, డి. చంద్రశేఖర్, ఎన్. చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు ఎ.విద్యా సాగర్ ఉల్లి కృష్ణ సెక్రటేరియట్ సభ్యులు వెంకటేశ్వర్లు, హరనాథ్, శోభన్ బాబు, బి. సేవానాయక్, రఘుబాబు, వెంకటేష్ బాబు, ఎం. శ్రీనివాసులు, ఎస్. విద్య రాష్ట్రంలోని జిల్లాల జేఏసీ చైర్మన్లు, సెక్రటరీ జనరల్స్, మహిళా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అభివృద్ధి చూసి మాట్లాడు లోకేష్

- కమిటీల పేరుతో దోపిడీ చేసింది నిజం కాదా?
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు సూటి ప్రశ్న
- వారి నివాసం వ్యాపారం పక్క రాష్ట్రంలోనే
- అధికారం మాత్రం ఇక్కడ కావాలా?
- పజల్లో లేని చంద్రబాబు, లోకేష్‌లను జనం పట్టించుకోరు

శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో అభివృద్ధి చూసి ప్రతిపక్ష నేతలు మాట్లాడాలంటూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు హితవు పలికారు. ప్రభుత్వాన్ని విమర్శించే వాళ్లని, కళ్లు ఉన్నా చూడలేని వాళ్లని, చెవులు ఉండి వినలేని వాళ్లని, నిద్ర నటించే వాళ్లను ఏం అనగలం అంటూ ఆయన దుయ్యబట్టారు. ఆదివారం శ్రీ పురం (సానివాడ) పంచాయతీలో రూ. 80 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం మాట్లాడుతున్న విపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్లో (పక్క రాష్ట్రంలో) ఉంటున్నారు. ఆయన వ్యాపారాలన్నీ పక్క రాష్ట్రంలో ఉంటే అదనంగా ఇక్కడ సీఎం పదవి కావాలని కోరుకుంటున్నారు. అలాంటి వాళ్ళు ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఇవాళ మన రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయి అంట! టీడీపీ యువ నాయకుడు లోకేష్ చెబుతున్నారు. పథకాల అమలులో భాగంగా గ్రామాల్లో ఏనాడైనా వర్గాలు చూశామా ? పార్టీ చూశామా ? ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులా? కాదా ? అన్నదే చూశాం. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు ఎందుకు ఈ మాట చెప్పలేకపోయారు. చెప్పు లోకేష్? అని మంత్రి ధర్మాన నిలదీశారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కార్యకర్తలు దోచుకున్నారు.
పథకాల వర్తింపు కోసం ప్రజలు అర్జీలు పెట్టుకుంటే కలెక్టర్లు సైతం జన్మభూమి కమిటీ సభ్యులను కలవమని చెప్పేవాళ్లు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం ఓటు వేసి అధికారంలోకి వచ్చి చంద్రబాబు చేసిన పని ఏముందని? ఇవాళ వివక్ష, కక్ష సాధింపు ఉన్నాయని అంటున్నారు లోకేష్. గ్రామాలకు వచ్చి చూస్తే తెలుస్తుంది వాస్తవాలేంటన్నది. ప్రజలకు లోకేష్, చంద్రబాబు ఎప్పుడో దూరం అయిపోయాన్నారు. విద్యా వ్యవస్థ నాశనం అయిపోయిందని అంటున్నారు. ఇవాళ విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చి, ఇంటర్నేషనల్ సిలబస్ తీసుకు వచ్చి పాఠాలు చెప్పిస్తున్నాం. కానీ వాస్తవాలు గుర్తించకుండా ఆ ఇద్దరూ (చంద్రబాబు, లోకేష్) అబద్ధాలు, అన్యాయాలతో ప్రజల ముందుకు వెళ్తున్నారు. కొంతమంది సినీ యాక్టర్లు వస్తుంటారన్నారు. వాళ్లంతా అప్పుడప్పుడూ కనిపిస్తూ ఉంటారు. వాళ్లే వలంటీర్లు వద్దని అంటున్నారు. వలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవ ఏంటన్నది పక్క రాష్ట్రంలో ఉన్నవారికి ఏం అర్థం అవుతుంది? ఈ రోజు ఇంతమంది సంతోషంగా ఉంటున్నారంటే దానికి కారణం జగన్ ప్రభుత్వం కాదా..అందరి క్షేమం కోరుకున్నది,అందుకు తగ్గ విధంగా పాలన చేస్తున్నది జగన్ ప్రభుత్వం కాదా.. టీవీలలో, పత్రికల్లో ఈ ప్రభుత్వంపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను అందరూ తిప్పి కొట్టాలి. మాట్లాడితే చాలు జగన్ డబ్బులు పంచేస్తున్నారు..పంచేస్తున్నారు..అంటున్నారే కానీ ఆయనను ఉద్దేశించి..తినేస్తున్నారు..తినేస్తున్నారని అనడం లేదు ఎందుకు..? అన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు శ్రీకాకుళం జిల్లాలో చేపట్టాం. చంద్రబాబు ఇంతకు ముందు ఐదేళ్లలో ఏం చేశారో చెప్పగలరా.? కిడ్నీ బాధితుల కోసం 200 కోట్ల రూపాయలతో డయాలసిస్ సెంటర్ను పలాసలో నిర్మించాం. ఉద్దాన ప్రాంతానికి రక్షిత మంచి నీటి పథకం 700 కోట్ల రూపాయలతో అందించాం. అలానే 4 వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న మూలపేట పోర్టు నిర్మాణవు పనులను త్వరలో పూర్తి చేస్తాం. బుడగుట్ల పాలెంలో 350 కోట్ల రూపాయలతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శ్రీకారం దిద్దాం. ఇవన్నీ ఐదేళ్లలో మేం చేశాం. విపక్ష నేత చంద్రబాబు కానీ, ఆయన కుమారుడు లోకేష్ కానీ వారి హయాంలో ఏం చేశారో చెప్పగలరా.? అని మంత్రి ధర్మాన ప్రశ్నించారు.

# రాయలసీమ సమస్యలపై దృష్టి సారించాలి

**షర్మిలకు రాయలసీమ మేధావుల ఫోరం వినతి**

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు షర్మిల తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన సంద్భంగా రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయ కర్త మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి, యస్ వీయు ప్రొపెసర్ జయచంద్రారెడ్డి పుత్తూరులో కలిసి రాయలసీమ నీటి సమస్య, విభజన హామీల అమలు, ఆర్టికల్ 371 డి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. రాయలసీమ అభివృద్ధి శ్రీబాగ్ ఒప్పందానికి విడదీయరాని అనుబంధం. శ్రీబాగ్ నిలయంలో పెరిగిన మీతో రాయలసీమ సమస్యల పరిష్కారం గురించి చర్చించడం సంతోషం కలిగించే అంశం. కొన్ని కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. పరిశీలించి తదుపరి ఎన్నికల మేనిఫెస్టోలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విభజన చట్టం : 2014 లో నాటి యూపీయే ప్రభుత్వం విభజన సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల నిమిత్తం 10 సంత్సరాల కాలపరిమితితో విభజన చట్టం రూపొందించింది. విభజన చట్టం కాలపరిమితి వచ్చే మే 31 కి ముగియనుంది. అపరిష్కృతంగా ఉన్నా అంశాల అమలు కోసం చట్టం కాల పరిమితిని పొడిగించాలి. విభజన చట్టంలో రాయలసీమ అభివృద్ధి కోసం పేర్కొన్న కీలక అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. కడప ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ తో బాటు వ్యవసాయ పరిశోధన కేంద్రం నంద్యాలలో ఏర్పాటుకు అవకాశం ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం వల్ల సాకారం కాలేదు. కీలక అంశం ఆర్టికల్ 371 డి ఇందిరా గాంధీ ఆంధ్ర, తెలంగాణ ఏర్పాటువాద ఉద్యమాల నేపథ్యంలో వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా విద్యా, ఉద్యోగ నియామకాల్లో జోనల్ వ్యవస్థను రూపొందించారు. ఈ ఆర్టికల్ వెనుకబడిన ప్రాంతాలకు రక్షణకవచం లాంటిది. విభజన చట్టంలో 10 సంత్సరాలకు మించకుండా అన్న మాట వాడారు. విభజన చట్టం ముగుస్తున్న నేపథ్యంలో ఆర్టికల్ 371 డి మనుగడలో ఉండే విధంగా చట్ట పరమైన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ నీటి సమస్య : రాయలసీమ అభివృద్ధి నీటితో ముడిపడి ఉంది. ఉమ్మడి మద్రాసు నుండి విడిపోయినప్పుడు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడికలో కూడ అత్యంత ప్రాధాన్యత నీటి ప్రాజెక్టులకు ఇచ్చారు. కృష్ణా, తుంగభద్ర నదులపై రాయలసీమ ప్రాంత ప్రయోజనాలకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న అవగాహన నేటికీ అమలు కాలేదు. ఫలితంగా కృష్ణా తుంగభద్రకు ముఖద్వారం , ప్రతి ఏటా 1000 టీఎంసి ల నీటి ప్రవాహం ఉన్నా రాయలసీమ కరువు ప్రాంతంగా మిగిలింది. ప్రభుత్వాలు, పార్టీలు గాలేరు నగరి, హంద్రీ నీవా చుట్టూ తిరుగుతున్నాయి. కీలక పరిష్కారం వైపు ఆలోచన చేయటం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పులతో కృష్ణానదిలో వరద ప్రవాహం ఉన్నా వరద రోజులు గణనీయంగా తగ్గిపోయింది. మరో వైపు 315 టీఎంసి సామర్ధ్యంతో నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు పూడిక వల్ల 200 టీఎంసి కు తగ్గింది. మరో వైపు రాష్ట్ర విభజన తర్వాత శ్రీశైలంలో జలవిద్యుత్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఫలితంగా శ్రీశైలం ప్రాజెక్టులో కనీస నీటిమట్టం 854 నిర్వహణ సాధ్యం కాకపోవడం వల్ల రాయలసీమ కాల్వలకు నీటి తరలింపు అసాధ్యం అవుతుంది. ఎస్ ఆర్ బీసీ , గాలేరు నగరి, హంద్రీనీవా లకు పోతిరెడ్డి పాడు, మాల్యాల నుంచి నీటిని తీసుకోవాలి. శ్రీశైలంలో 854 అడుగులు ఉంటేనే నీటి తరలింపు సాధ్యం అవుతుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తుంగభద్ర లో పుష్కలంగా నీటి లభ్యత 111 టీఎంసి ల నికరజలాలు హక్కుగా ఉంది.



## వైసీపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమగీతం పలకాలి

**మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ**



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో విద్యా వ్యవస్థను సీఎం జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం అనకాపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో నిరుద్యోగులను మోసం చేసేలా వైసీపీ సర్కారు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో 25 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా 6,100 పోస్టులను భర్తీ చేస్తున్నామని ఎన్నికల ముందు హడావుడి చేసి నిరుద్యోగులను జగన్ ప్రభుత్వం మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. పోలవరం, ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు పనులు పూర్తి కావడం లేదని చెప్పారు. భూ యాజమాన్యం రక్షణ చట్టం పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలనుకున్న ఈ చట్టాన్ని గుజరాత్ రాష్ట్రంలో కూడా అమలు చేయలేదని, కానీ ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలని జగన్ తహతహ లాడుతున్నారని అన్నారు. జనసేన - టీడీపీ కూటమి రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూ యాజమాన్య రక్షణ చట్టం రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొణతాల రామకృష్ణ హెచ్చరించారు.

### అంబేడ్కర్ ప్రపంచ జ్ఞాని కావటానికి

# గ్రంథాలయాలే ఆధారం



ఏలూరు ... , డాక్టర్ అంబేద్కర్ గ్రంథాలయాలని ఆధారం చేసుకునే ప్రపంచ కాగలిగాడని, లండన్ లైబ్రరీ లోని లక్షలాది పుస్తకాలను చదివిన ప్రపంచ మేధావులు వంద మందిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటి వాడని ఐడియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ గొళ్ళమూడి రాజసుందర్ బాబు అన్నారు. ఏలూరు ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ భవనంలో, జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో, డాక్టర్ గొల్లమూడి రాజా సుందర్ బాబు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని ప్రపంచ విమోచకుడిగా, ప్రకటించి జై భీమ్ పలికేరని ఇది భారతదేశంలో గర్వించదగ్గ విషయమని దేశంలో చదువు అందని పరిస్థితిలో కేవలం గ్రంథాలయ ద్వారా చదువుకున్న వారందరూ మేధావులు శాస్త్రజ్ఞులు కాగలిగారని, కనుక రాష్ట్రమే కాకుండా దేశం మొత్తం మీద కూడా లైబ్రరీ యొక్క స్థాయిని, వినియోగాన్ని పెంపొందించే పరకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పైన తమకు అధ్యక్షత వహించిన జి రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి బాబ్జి, సహాయ కార్యదర్శి ఆలీ లు వివరించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్ బాబు, ప్రస్తావించిన సమస్యల పైన స్పందించి మాట్లాడారు , ఏపీ జెఎసి అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ హరినాథ్, ఏపీ ఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసురావు, కార్యదర్శి నేరుసు రామారావు, ఎన్జీవో సంఘం ఏలూరు తాలూకా అధ్యక్షులు జి శ్రీధర్, కార్యదర్శి కప్పల సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది జీవీ కృష్ణారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిబి రాజు, తదితరులు ప్రసంగించారు

# పీవీ కుటుంబానికి జగన్ క్షమాపణ చెప్పాలి

**: టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న**


విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లిన మరునాడే సీఎం జగన్ ఆఘమేఘాల మీద ఢిల్లీకి పరుగులు పెట్టారని, ఓటమి భయంతో జగన్కు వెన్నులో వణుకు పుడుతోందని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న అన్నారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఏపీలో టీడీపీ, జనసేన టిక్కెట్లు ఫుల్ అని, వైసీపీ టిక్కెట్లు కోసం పోటీ చేసే వారు లేక నిల్లా మారిందని ఎద్దేవా చేశారు. వైసీపీ సినిమా అట్టర్ ఫ్లాప్ అనే విషయం అర్ధమవుతోందని, 2019 కు ముందు వచ్చిన యాత్రను కొంత వరకు ప్రజలు ఆదరించారని, ఇప్పుడు యాత్ర -2 వచ్చిందని, ఆ సినిమా చూసే వాళ్లే కరువయ్యారన్నారు. ఇక్కడే జగన్ సినిమా కూడా అందరికీ అర్ధమైపోయిందని, ఓటమి ఖాయమైపోయిందని అన్నారు. ఇక జగన్కు ఓట్లు వేయకూడదని ప్రజలు డిసైడ్ అయిపోయారని, ఢిల్లీలోప్రధాని నరేంద్ర మోడీ ఏం వార్నింగ్ ఇచ్చారో గానీ, సీఎం జగన్ ఫ్రెస్టేషన్తో బయటకు వచ్చారని, అతని కారు ఎక్కకుండా సెక్యూరిటీ కారు ఎక్కుతున్నారంటే జగన్కు మెదడు పని చేస్తుందా? లేదా? అనే సందేహం కలిగిందని అన్నారు. మోడీ ఇచ్చిన క్లాస్తో జగన్కు మైండ్ పనిచేయక.. వేరే కారు ఎక్కే పరిస్థితికి వచ్చారన్నారు. తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న ఇస్తే అందరూ హర్షించారని, పీవీ గురించి మీడియా వాళ్లు సీఎం జగన్ను అడిగితే విజయసాయి రెడ్డి చెప్పడం ఏమిటని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. గతంలో పీవీ మీటింగ్లో చెప్పులు విసిరేసిన చరిత్ర వై.యస్దని, ఇప్పుడు ఆయన కొడుకు జగన్ కూడా పీవీని అవమానించారన్నారు. చనిపోయిన వ్యక్తుల మీద కూడా కక్ష చూపించే వారిని ఛీ కొట్టాలని, పీవి గురించి రెండు ముక్కలు చెప్పలేని జగన్ ఏపీకి సీఎంగా అనర్హుడని అన్నారు. శుభాకాంక్షలు చెబితే దోచుకున్న సొమ్ములు, భూములు పోతాయా? అని ప్రశ్నించారు.

# పాఠ్యపుస్తకాల్లోనూ జగన్ దోపిడీ

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : దోపిడీకి అనర్హం కాదు నాకేది అన్నట్లుగా ప్రతి దాంట్లో సీఎం జగన్ రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మేనమామ అని టైటిల్ పెట్టుకొని స్కూల్ పిల్లలు చదువుకునే పుస్తకాల్లో కూడా కంస మామ జగన్ రెడ్డి భారీ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ముద్రణలో రూ.100 నుంచి రూ.120 కోట్ల భారీ స్కాంకు తెరలేపారని ఆరోపించారు. 2022లో టన్ను పేపర్ ధర రూ. లక్ష ఉన్న సమయంలో ఒక్కో పేజీ ముద్రణకు 23 పైసలను కంస మామ సర్కార్ ధర నిర్ణయించిందన్నారు. పేపర్ ధర భారీగా తగ్గిన పరిస్థితుల్లో కూడా ఒక్కో పేజీ ముద్రణకు 34.2 పైసల ధర నిర్ణయించటం దోపిడీ కాక మరేంటి? అని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వమే పేపర్ను కొనుగోలు చేసి పాఠ్య పుస్తకాల ముద్రణకు ప్రింటర్స్కు అందించే విధానం ఉండేదని, కానీ వైసీపీ ప్రభుత్వం ఆ విధానాన్ని ఇప్పుడు ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. నేడు పేపర్ కొనుగోళ్లలో కూడా జగన్, మంత్రి బొత్స తన బినామీ ప్రింటర్స్కు ఇచ్చి ఈ భారీ స్కాంకు తెరలేపారని మండిపడ్డారు. కంసమామ జగన్ కనుసన్నల్లో మంత్రి బొత్స రాబోయే ఎన్నికల్లో తన ఎన్నికల ఖర్చు కోసమే ఈ భారీ స్కాంకు తెరలేపారని విమర్శించారు.

# చంద్రబాబుపై అబద్ధపు ప్రచారం చేశారు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :1993లో ఎన్టీఆర్ జీవిత చరిత్రను సీరియల్గా రాసినట్లు సీనియర్ పాత్రికేయుడు విక్రమ్ పూల చెప్పారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత విక్రమ్ పూల మాట్లాడుతూ గతంలో మూడు పుస్తకాలతో పాటు, శత పురుషుడు సావనీర్అనే పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. 1997 నుంచి తెలుగుదేశం పక్ష పత్రికలో పని చేశానని అన్నారు. అప్పటి నుంచి చంద్రబాబును దగ్గర నుంచి చూస్తూ వచ్చానని విక్రమ్ పూల వివరించారు. మహా స్వాప్నికుడు చంద్రబాబు పుస్తకం ద్వారా ఆయన ఔన్నత్యాన్ని ప్రస్తావిస్తూ రచన చేశానని తెలిపారు. సంస్కరణలు, విప్లవాత్మకమైన మార్పులు ఈ పుస్తకంలో ప్రస్తావించానని తెలిపారు. చంద్రబాబు గురించి అనేక అబద్దాలు ప్రచారం చేశారని.. ఆయన అనని మాటలను కూడా అన్నట్లుగా చెబుతున్నారని మండిపడ్డారు.



# రైతు పక్షపాతి మెడలో భారతరత్న

## భారత హరిత విప్లవ పితామహుడు ఎం. ఎస్. స్వామినాథన్‌కు అత్యున్నత సేవా పౌర పురస్కారం

**భారత హరిత విప్లవ పితామహుడిగా పేరొందిన ఎంఎస్ స్వామినాథన్ మొక్కలపై, వ్యవసాయం రంగంపై వివిధ పరిశోధనలు చేశారు. ఆయన విధానాలు, కొత్త వంగడాలు, గోధుమలో కొత్త రకాలను, హైబ్రిడ్ రకాలను కనుగోవడం ద్వారా భారత దేశం 1960 నాటి కరువు పరిస్థితులను ఎదుర్కోగలిగింది. భారత వ్యవసాయ రంగంలో ఆయన చెదరని ముద్రవేశారు. ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగింది అంటే దాని వెనుక ఆయన కృషి ఎంతో ఉంది. భారత ప్రభుత్వం స్వామినాథన్‌ని పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో పాటూ తాజాగా భారతరత్న తో సత్కరించింది**

భరతమాత ముద్దు బిడ్డ, సువిశాల భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త 98 – ఏండ్ల ఎం. ఎస్. స్వామినాథన్ చెన్నై నగరంలోని తన నివాసంలో 28 సెప్టెంబర్ 2023న తుది శ్వాస విడిచిన విషయం మనకు తెలుసు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు, కర్షక వర్గం సహితం ప్రశంసించిన మహా మేధావి, కర్షక పక్షపాతి మన స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర సేవా పురస్కారం "భారతరత్న"ను పక్రటించడం మనందరికీ సంతోషదాయకం.

తమిళనాడు రాష్ట్ర తంజావూరు జిల్లా, కుంభకోణంలో 07 ఆగష్టు 1925న ఎం కె సాంబశివన్–పార్వతీ తంగమల్ దంపతులకు జన్మించిన మన్కొంబు సాంభశివన్ స్వామినాథన్ పాఠశాల చదువులు కుంభకోణం పట్టణంలోని కాథలిక్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లోపూర్తి చేశారు. చిన్నపాటి నుంచే వ్యవసాయదారులతో కలిసిమెలిసి తిరుగుతూ వ్యవసాయ పనులు చేయడానికి ఇష్టపడేవారు. వ్యవసాయ దిగుబడులు తక్కువగా రావడం, పేద రైతుల ఆకలి కేకలు, వాతావరణ మార్పులు, పంటలకు పట్టే తెగుళ్లను ప్రత్యక్షంగా చూసిన స్వామినాథన్ మెదడులో ఈ సమస్యలు నాటుకుపోయాయి. తల్లితండ్రుల మెడిసిన్ చేయమని సూచించినప్పటికీ సీనియర్ సెకండరీలో జంతుశాస్త్రం చదివిన తరువాత 1943లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బెంగాల్ చవిచూసిన కరువు, ఆహార ధాన్యాల కొరతను చూసిన స్వామినాథన్ ఈ రంగం పట్ల ఆలోచించడం మొదలు పెట్టారు.

### ఉన్నత విద్య – పరిశోధనలు:

త్రివేండ్రమ్ మహరాజ కాలేజీలో జువాలజీలో డిగ్రీ పూర్తి చేసి, మద్రాస్ యూనివర్సిటీలో 1940–44 మధ్య వ్యవసాయ శాస్త్రంలో బిఎస్‌సి డిగ్రీ పొందారు. 1947లో 'ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'లో చేరి 'జెనెటిక్స్', 'ప్లాంట్ బ్రీడింగ్' రంగాల్లో అధ్యయనం చేశారు. ఇండియన్ పోలీస్ సర్వీస్‌లో ఉద్యోగం వచ్చినప్పటికీ యునెస్కో అందించిన స్కాలర్‌షిప్‌తో నెథర్‌లాండ్‌లో జెనెటిక్స్ పరిశోధనలు మొదలు పెట్టారు. అనంతరం జర్మనీలోకి 'మ్యాక్స్ ప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఫర్ ప్లాంట్ బ్రీడింగ్' పరిశోధనా సంస్థను సందర్శించారు. 1950లో యూకేలోని 'యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్'లో పరిశోధనలు కొనసాగించి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' పట్టా పొందారు. 1953లో అమెరికా 'విస్కాన్సన్ యూనివర్సిటీ'లో 15 మాసాలు పోస్ట్–డాక్టోరల్ పరిశోధనలు కొనసాగించారు. 1954లో భారత్‌కు వెనుదిరిగి 'సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూ ట్', కటక్‌లో పని చేసిన తర్వాత 'ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్', ఢిల్లీలో చేరి 1972 వరకు కొనసాగారు.

### రైతు పక్షపాతిగా పరిశోధనలు:

1949లో ఆలుగడ్డలు, గోధుమలు, వరి, జ్యూట్ లాంటి పంటల జెనెటిక్స్ రంగాల్లో పరిశోధనలు ప్రారంభించిన స్వామినాథన్‌తో పాటు నోబెల్ బహుమతి గ్రహీత 'నార్మన్ బోర్లాంగ్' లాంటి శాస్త్రజ్ఞులతో కలిసి, నాటి




పేదరికంలో పాటు కరువు కాటకాలను తట్టుకొనేలా అధిక దిగుబడులు ఇవ్వగల విత్తన వెరైటీలను కనుగొన్నారు. 'యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్' చేత 'ఫాదర్ ఆఫ్ ఎకనమిక్ ఎకాలజీ'గా కూడా పిలువబడిన స్వామినాథన్ 1960–70ల్లో నాటి దేశ వ్యవసాయశాఖామాత్యులైన సి. సుబ్రహ్మణ్యం, జగ్జీవన్‌రామ్ లాంటి పెద్దలతో కలిసి 'హరిత విప్లవానికి' పునాదులు వేశారు. వీరి ప్రయత్నంతో నూతనంగా రూపొందించిన గోధుమ, వరి వంగడాలతో అనేక రెట్లు అధికంగా దిగుబడులు రాబట్టి రైతుల ఆరాధ్య దైవంగా నిలిచారు. తన జీవిత కాలంలో 254 పరిశోధనా వ్యాసాలను పలు ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ముద్రితం చేయించగలిగారు.

### పురస్కారాలే పులకించిన వేళ

భారతదేశవ్యాప్తంగా అధిక దిగుబడులు ఇవ్వగల వరి, గోధుమ వంగడాలను విజయవంతంగా ప్రవేశ పెట్టినా స్వామినాథన్ 1987లో తొలి 'వరల్డ్ ఫుడ్ ప్రైజ్' పొంది, చెన్నైలో 'ఎం ఎస్ స్వామి నాథన్ రీసెర్చ్ ఫౌండేషన్' స్థాపించారు. వీరు చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా 1971లో 'రామన్ మెగసెసే అవార్డు'ను, 1986లో 'అల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డు'ను పొందారు. ఎం ఎస్ స్వామినాథన్ అద్వితీయ కృషిని మెచ్చిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ(1967), పద్మ భూషన్(1972), పద్మ విభూషన్(1989) పురస్కారాలు పొందారు. వ్యవసాయ రంగానికి అందించిన పరిశోధనా ఫలితాలకు ముగ్ధులైన పౌర సమాజం 'హెచ్. కె. ఫిరోడియా అవార్డు', 'లాల్ బహదూర్ శాస్త్రీ నేషనల్ అవార్డు', 'ఇందిరా గాంధీ ప్రైజ్'లతో ఆయన్ని సత్కరించింది. నేడు భారత అత్యున్నత పౌర సేవా పురస్కారం "భారతరత్న" కూడా మరణానంతరం చేరడం హర్షదాయకం.

### నిష్కళంక ఆకర్షణీయ వ్యక్తిత్వం:

2022లో స్వామినాథన్ భార్య మీనా స్వర్గస్థులైనారు. వీరికి సౌమ్య, మధుర, నిత్య అనే ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ప్రపంచ స్థాయి వ్యవసాయరంగ నిపుణుడిగా అందరి మన్ననలు పొందిన స్వామి నాథన్ ఫలవంతమైన జీవితం నేటి య–ువతకు మార్గదర్శకం కావాలని కోరుకుందాం. పేదల ఆకలి తరగడానికి తన జీవితాన్ని ధారపోసిన స్వామినాథన్ వ్యక్తిత్వం విలక్షణం, మేధస్సు నిరుపమానం. స్వామినాథన్ కృషితో నాటి ఆహార అభద్రత ఆకలి భారతం, నేడు మిగులు ధాన్యా లను పండించగల స్థాయికి ఎదగడం సుసాధ్యమయ్యిందని తెలుసుకోవాలి. ఆకలి చావులను తరిమే దివ్య ఔషధాన్ని అందించిన స్వామినాథన్ లేని లోటు పూడ్చలేనిదనడంలో అతిశయోక్తి లేదు.




**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,**
**9949700037**




### బహుముఖ ప్రజ్ఞాశాలి

వ్యవసాయాన్ని ఇష్టపడే బహుముఖ ప్రజ్ఞాశాలి స్వామినాథన్‌లో ఆగ్రోన మిస్ట్, వ్యవసాయ శాస్త్రవేత్త, ప్లాంట్ జెనెసిస్ట్, పరిపాల నాదక్షుడు, మానవ తావాది లాంటి పాత్రలు కనిపిస్తాయి. ఆహార అభద్రత, కరువు, పేదరికం లాంటి సమస్యలకు విరుగుడుగా స్వామినాథన్ కృషితో దేశవ్యాప్తంగా అధిక దిగుబడులు అందించే నూతన రకాల వరి, గోధుమ వంగడాలను సృష్టించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందడాన్ని రైతులకు పరిచయం చేసిన కర్షక పక్షపాతి మన స్వామినాథన్ అనడంలో అతిశయోక్తి లేదు. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ స్థాయి మేధావిగా పేరొం దిన స్వామినాథన్ 'ఎవర్‌గ్రీన్ రెవొల్యూషన్' అనే కొత్త నినాదాన్ని అందిస్తూ, 'శాశ్వత వ్యవసాయ ఉత్పత్తి' అనబడే మాటల్ని నిజం చేశారు.

### అత్యుత్తమ సంస్థల అధిపతిగా



అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలను అందిస్తూనే, జాతీయ స్థాయి వ్యవసాయ సంబంధ సంస్థలైన 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్'తో పాటు 'ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు డైరెక్టర్ జనరల్‌గా సమర్థవంతమైన సేవలు అందించి మంచి పరిపాలనాదక్షుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1979లో వ్యవసాయ మంత్రిత్వశాఖకు 'ప్రిన్సిపల్ సెక్రటరీ'గా కూడా విశిష్ట సేవలు అందించారు. 1980–82లో 'ప్లానింగ్ కమీషన్' సభ్యుడిగా, 1988లో 'ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నాచురల్ రిసోర్సెస్' అధ్యక్షుడిగా, 2004లో 'నేషనల్ కమీషన్ ఆన్ ఫార్మర్స్'కు అధ్యక్షుడిగా ఎనలేని సేవలను దారపోశారు. స్వామినాథన్ అందించిన సేవలకు గుర్తుగా టైమ్స్ మ్యాగజీన్ చేత '20వ శతాబ్దపు అత్యంత ప్రతిభ కలిగిన 20 మంది ఆసియా' వాసుల్లో మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లతో పాటు ఒకడిగా గుర్తింపబడ్డారు. 'న్యూక్లియర్ రీసెర్చ్ లేబొరేటరీ'ని స్థాపించడంతో పాటు 'ఇంటర్నేషనల్ క్రాఫ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ సెమి–అరిడ్ ట్రోపిక్స్' వ్యవస్థాపకంలో భాగస్వామి అయ్యారు. చైనా, వియత్నామ్, మియాన్మార్, థాయ్‌లాండ్, శ్రీలంక, పాకిస్థాన్, ఇరాన్, కాంబోడియాల్లో వ్యవసాయ పరిశోధనాలయాల స్థాపనకు అమూల్య సలహాలు ఇచ్చారు. 2002–05 మధ్య 'యూఎన్ మిలీనియమ్ ప్రాజెక్ట్'కు సహ–అధ్యక్షుడిగా పని చేసిన స్వామినాథన్‌ను నాటి రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం చొరవతో రాజ్యసభకు ఎంపీగా నామినేట్ చేయబడ్డాడు.



## ఆ టీమిండియా బ్యాటర్‌తోనే ఇంగ్లండ్‌కు ప్రమాదం: మైకేల్ వాన్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్తో జరుగుతున్న ఐదు టెస్ట్ల సిరీస్లో ఇంగ్లండ్కు ఈ యువ ఓపెనర్ నుంచే ప్రమాదం పొంచి ఉందని వ్యాఖ్యానించాడు. గతేడాది ఐపీఎల్ సందర్భంగా యశస్వి జైస్వాల్తో మాట్లాడిన విషయాలను గుర్తు చేసుకున్నాడు.'ప్రస్తుత టెస్ట్ సిరీస్లో యశస్వి జైస్వాల్తోనే ఇంగ్లండ్కు ప్రమాదం పొంచి ఉంది. అతన్ని ఎంత త్వరగా కట్టడి చేయగలిగితే ఇంగ్లండ్కు అంత మేలు జరుగుతోంది. యశస్వి జైస్వాల్ అసాధారణ బ్యాటర్. అతన్ని నేను ముంబైలో కలిసిన మరుసటి రోజే శతకం బాదాడు. వరల్డ్ బెస్ట్ క్రికెట్ టీమ్పై డబుల్ సెంచరీ సాధించాడు. స్టార్ ఆటగాళ్లంతా విఫలమైన వేళ అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. యశస్విని కట్టడి చేసేందుకు ఇంగ్లండ్ ప్రత్యేకమైన ప్రణాళికలతో బరిలోకి దిగాలి. లేకుంటే అతను ఒంటి చేత్తో భారత్ను గెలిపిస్తాడు.'అని ఇంగ్లండ్కు మైకేల్ వాన్ సూచించాడు.
గతేడాది వెస్టిండీస్ పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్.. తొలి మ్యాచ్లోనే సెంచరీ సాధించాడు. తాజాగా ఇంగ్లండ్తో జరుగుతున్న టెస్ట్ సిరీస్లో వైజాగ్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్లో డబుల్ సెంచరీ బాదాడు. టెస్టో డబుల్ సెంచరీ బాదిన అతిపిన్న భారత ఆటగాడిగా చరిత్రకెక్కాడు.హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టో యశస్వి 80 పరుగులు చేశాడు. నాలుగు ఇన్నింగ్స్లో 80 యావరేజ్తో 321 రన్స్ సాధించాడు. ఇరు జట్ల మధ్య రెండు టెస్టు జరగ్గా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు మ్యాచ్ల సిరీస్లో 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ రాజ్కోట్ వేదికగా ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్కు ముందు 10 రోజుల విశ్రాంతి లభించడంతో భారత ఆటగాళ్లు స్వస్థలాలకు వెళ్లిపోగా.. ఇంగ్లండ్ యూఏఈ వెళ్లి ప్రిపేర్ అవుతోంది. మరో రెండు రోజుల్లో ఇరు జట్లు మ్యాచ్ వేదికైన రాజ్కోట్కు రానున్నాయి.

# ప్చ్.. కుర్రాళ్లూ నిరాశే మిగిల్చారు!

● ఫైనల్‌లో చేతులెత్తేసిన భారత్ ● అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో సెమీస్ వరకు అద్భుత ప్రదర్శన








బెనోని (దక్షిణాఫ్రికా): అండర్-19 ప్రపంచకప్ టోర్నీ సెమీస్ వరకు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన భారత్.. ఫైనల్ లో చేతులెత్తేసింది. తొలుత 7 వికెట్ల నష్టానికి ఆసీస్ 253 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 43.5 ఓవర్లలో 174 పరుగులకే ఆలౌటైంది. బ్యాటింగ్లో ఆదర్శ్ సింగ్ (47), మురుగన్ అభిషేక్ (42), ముషీర్ ఖాన్ (22), నమన్ తివారి (14★) మినహా.. ఏ ఒక్కరూ రెండంకెల స్కోర్ చేయలేదు. మహ్లి బార్డ్మాన్, రఫ్ మ్యాక్మిలన్ చెరో 3, కల్లమ్ విడ్లర్ 2, ఛార్లీ అండర్సన్, టామ్ స్ట్రేకర్ ఒక్కో వికెట్ తీశారు. గతేడాది నవంబర్ 19న వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో సీనియర్ ఆటగాళ్ల ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటారనుకుంటే.. కుర్రాళ్లూ నిరాశే మిగిల్చారు.
లక్ష్యఛేదనకు దిగిన భారత్కు ఆదిలోనే షాక్ తగిలింది. 2.2 ఓవర్లో కల్లమ్ విడ్లర్ వేసిన బంతికి కులకర్ణి (3) వికెట్ కీపర్కు చిక్కాడు. 12 ఓవర్లో బార్డ్మాన్ వేసిన బంతికి ముషీర్ ఖాన్ (22) క్లీన్ బౌల్డయ్యాడు. భారీ షాట్ ఆడబోయి కెప్టెన్ ఉదయ్ సహరన్ (8) వెబ్జిన్కు దొరికిపోయాడు. స్వల్ప వ్యవధిలోనే మ్యాక్మిలన్ వేసిన బంతి బ్యాట్కు తగిలి వికెట్ కీపర్ చేతిలో పడటంతో సచిన్ దాస్ (9) పెవిలియన్ చేరాడు. అండర్సన్ వేసిన బంతి (24.5)కి భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ప్రియాన్షు మోలియా (9) క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆరవెల్లీ అవినాశ్ (0) డకౌట్ కాగా.. 30.3 ఓవర్లో బార్డ్మాన్ వేసిన బంతికి నిలకడగా ఆడుతున్న ఓపెనర్ బ్యాటర్ ఆదర్శ్ సింగ్ (47) కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చాడు. ఆ వెనువెంటనే రాజ్ లింబాని (0), కొద్దిసేపటికి దూకుడుగా ఆడుతున్న మురుగన్ అభిషేక్ (42) ఔట్ కావడంతో భారత్ ఆశలు కోల్పోయింది. అంతకుముందు ఆసీస్ ఇన్నింగ్స్లో హర్జాస్ సింగ్ (55) టాప్ స్కోరర్గా నిలువగా.. రాజ్ లింబాని 3, నమన్ తివారి 2, సౌమీ పాండే, ముషీర్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

## సచిన్ నా అభిమాన ఆటగాడు



క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తన అభిమాన ఆటగాడని టీమిండియా మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ తెలిపాడు. చిన్నప్పటి నుంచి సచిన్ను అభిమానిస్తూ పెరగానని తెలిపాడు. గోల్డెన్ మన్, భారత బల్లెం వీరుడు నీరజ్ చోప్రాతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న యువరాజ్ సింగ్.. సచిన్పై ప్రశంసల జల్లు కురిపించాడు.తన చిన్ననాటి హీరో సచిన్ అని చెప్పిన యువరాజ్ సింగ్.. భారత్లో ఉన్న 90 శాతం ఆటగాళ్లకు అతనే ఆరాధ్యా దైవమని పేర్కొన్నాడు. ఆటగాడిగానే కాకుండా సచిన్ గొప్ప మానవతావాదని కొనియాడాడు. టీమ్ కష్టాల్లో ఉన్నప్పుడు.. కఠిన పరిస్థితులు ఎదురైనప్పుడు సచిన్ తన మాటలతో మోటివేట్ చేసేవాడని గుర్తు చేసుకున్నాడు.వెంటనే నీరజ్ చోప్రా.. సచిన్ తనను కూడా చాలా ఎంకరేజ్ చేశాడని చెప్పుకొచ్చాడు. కామన్వెల్త్ గేమ్స్ సమయంలో ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో సచిన్ను కలిసానని గుర్తు చేసుకున్న నీరజ్ చోప్రా.. ఆయన చెప్పిన మాటలు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకంగా అనిపించాయని చెప్పుకొచ్చాడు.ఈ ఇద్దరూ తన గురించి మాట్లాడిన వీడియోను సచిన్ టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. ఈ ఇద్దరికి కృాఎతజ్ఞతలు చెప్పిన సచిన్.. క్రీడల్లో వారిందించిన సహకారంపై చాలా గౌరవం ఉందని క్యాప్షన్గా పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది.
భారత్ గెలిచిన 2011 వన్డే ప్రపంచకప్, 2007 టీ20 ప్రపంచకప్లో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించగా.. 2020 టోక్యో ఒలింపిక్స్లో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధించి సరికొత్త చరిత్ర సృాఎష్టించిన విషయం తెలిసిందే. అథ్లెటిక్స్ తొలి బంగారు పతకం అందించిన ప్లేయర్గా నీరజ్ చోప్రా చరిత్రకెక్కాడు.2007 టీ20 ప్రపంచకప్లో ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో 6 బంతుల్లో 6 సిక్సు బాదిన యువరాజ్ సింగ్ వరల్డ్ రికార్డు నమోదు చేశాడు. 2011 వన్డే ప్రపంచకప్లో క్యాన్సర్తో పోరాడుతూనే.. బ్యాటింగ్, బౌలింగ్లో సత్తా చాటి మ్యాన్ ఆఫ్ ది సిరీస్గా నిలిచాడు. 2018లో యువీ క్రికెట్కు గుడ్బై చెప్పాడు.

# శ్రేయస్ అయ్యర్‌పై వేటు అందుకే



బ్యాటింగ్ టెక్నిక్లో లోపం ఉండటంతోనే శ్రేయస్ అయ్యర్ను భారత జట్టు నుంచి తప్పించారని మాజీ ఓపెనర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. ముఖ్యంగా వైజాగ్ టెస్టో అతని బ్యాటింగ్ అప్రోచ్ టీమిండియా మేనేజ్మెంట్కు ఆగ్రహం తెప్పించిందని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టకు బీసీసీఐ శనివారం 17 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది.గజ్జలో గాయం, వెన్ను నొప్పితో ఈ సిరీస్కు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యాడని బీసీసీఐ ప్రకటించింది. అయితే ఉద్దేశపూర్వకంగానే శ్రేయస్ అయ్యర్ను గాయాల పేరిట తెలివిగా తప్పించారనే అభిప్రాయం వ్యక్తమైంది.
ఈ క్రమంలోనే తన యూట్యూబ్ చానెల్ వేదికగా అయ్యర్ వేటుపై ప్రస్తావించిన శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ను ఉద్దేశపూర్వకంగానే తప్పించారనే కథనాలు వస్తున్నాయి. ఒకవేళ అతను గాయంతో బాధపడుతూ ఉంటే చివరి రెండు మ్యాచ్లకు అందుబాటులో ఉండేవాడు. కానీ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడంటే.. అతను సెలెక్షన్కు అందుబాటులోనే ఉన్నాడు. కానీ సెలెక్టర్లు అతన్ని ఎంపిక చేయలేదు. శుభ్మన్ గిల్ సైతం శ్రేయస్ అయ్యర్లానే ఇబ్బంది పడ్డాడు. కానీ అయ్యర్లా మరీ దారుణంగా విఫలమవ్వలేదు. వైజాగ్ టెస్ట్ విషయంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ గురించి వచ్చిన విమర్శలన్నీ వాస్తవమే.ఆ మ్యాచ్లో అతను ప్రతీ షార్ట్ బాల్కు బ్యాక్ఫుట్కు వెళ్లాడు.
ఇది ఏమాత్రం సరైన తీరు కాదు. ఇలా ఆడటం మొదలు పెడితే పేసర్లు తమ బంతులతో ప్రశ్నలు సంధిస్తూనే ఉంటారు. శ్రేయస్ అయ్యర్ అలా ఎందుకు ఆడుతున్నాడనే విమర్శలు కూడా వస్తాయి.
వన్డే ప్రపంచకప్లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు.వైట్ బాల్ క్రికెట్లో బాగానే ఆడుతున్నాడు. కానీ అతని బ్యాటింగ్ టెక్నిక్లో ఉన్న లోపాన్ని సరిచేసుకోకుంటే.. ఇలాంటి ఇబ్బందులు పదే పదే ఎదురవుతూనే ఉంటాయి.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఇక తొలి రెండు మ్యాచ్లో భారత్, ఇంగ్లండ్ చెరొక మ్యాచ్ గెలిచి ఐదు టెస్ట సిరీస్లో 1-1తో సమంగా నిలిచింది. ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్ కోట్ వేదికగా ప్రారంభం కానుంది.

## ఫైనల్‌లో తెలంగాణ సంచలనం!



స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో తెలంగాణ సంచలనం, భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ ఫైనల్కు దూసుకెళ్లింది. తిరుగులేని పంచ్ పవర్తో దూకుడు కనబరుస్తూ ప్రత్యర్థులను చిత్తు చేసింది. శనివారం జరిగిన మహిళల 50 కేజీల సెమీస్ పోరులో టూ టైమ్ వరల్డ్ ఛాంపియన్ అయిన నిఖత్ జరీన్ 5-0 తేడాతో జ్లాటిస్లావా చుకనోవాను ఓడించింది.తొలి రౌండ్లో ప్రత్యర్థి నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనా నిఖత్ బలంగా నిలబడింది. తనదైన శైలిలో పంచ్లు కురిపించి 3-2తో ఆ రౌండ్ ముగించింది. ఇక రెండో రౌండ్ నుంచి నిఖత్కు ఎదురే లేకుండా పోయింది. ప్రత్యర్థిపై ముష్టి ఘాతాలతో ఆమె రెచ్చిపోయింది. 5-0, 5-0తో చివరి రెండు రౌండ్లను సొంతం చేసుకుంది. ఓవరాల్గా 5-0తో నిఖత్ పై చేయి సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో ఉజ్బెకిస్థాన్ ప్లేయర్ సబీనతో నిఖత్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పంగాల్ 5-0తో గుమస్ సమెత(టర్కీ)పై గెలిచి ఫైనల్ చేరాడు. అరుంధతి చౌదరి(66 కేజీలు), బరుణ్ సింగ్(48 కేజీలు), సచిన్(57 కేజీలు), రజత్(67 కేజీలు) కూడా ఫైనల్కు అర్హత సాధించారు.గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో నిఖత్ జరీన్ బ్రాంజ్మెడల్తో సరిపెట్టింది. సెమీఫైనల్లో థాయ్లాండ్ బాక్సర్ రక్సత్ చుథామట్ చేతిలో ఓటమిపాలైంది. ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్ బెర్త్ను ఖరారు చేసుకున్న నిఖత్.. దేశానికి స్వర్ణ పతకం అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తోంది.



# 13 ఏళ్ల తర్వాత

అందరూ ఊహించనట్లుగానే ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టకు కూడా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాల వల్ల అతను సెలెక్షన్కు అందుబాటులో లేడని బీసీసీఐ ప్రకటించింది. చివరి మూడు టెస్టకు 17 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ వివరాలను శనివారం వెల్లడించింది.
'వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టకు కోహ్లీ అందుబాటులో లేడు. కోహ్లీ నిర్ణయాన్ని బోర్డు గౌరవిస్తోంది. మద్దతుగా నిలుస్తోంది.'అని బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్ జట్టులోకి తారా జువ్వలా దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ.. అంచెలంచెలుగా ఎదిగాడు. తన అసాధారణ ఆట తీరుతో భారత క్రికెట్ ముఖ చిత్రంగా మారాడు.
2011లో టెస్టోకి అరంగేట్రం చేసిన విరాట్ కోహ్లీ.. అప్పటి నుంచి సొంతగడ్డపై జరిగిన ప్రతి టెస్ట్ సిరీస్ ఆడాడు. కానీ ఇప్పుడు వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్తో సిరీస్ ఒక్క మ్యాచ్ కూడా ఆడటంలేదు. దాంతో 13 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై విరాట్ కోహ్లీ ఓ టెస్ట్ సిరీస్కు దూరమయ్యాడు. టెస్ట్ కెప్టెన్గా భారత జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించిన కోహ్లీ.. అత్యధిక కాలం జట్టుగా నెంబర్ వన్ ర్యాంక్లో కొనసాగించాడు.2016 అక్టోబర్ నుంచి 2020 మార్చి వరకు వరుసగా 42 నెలల పాటు ర్యాంకింగ్స్లో నంబర్ వన్ జట్టుగా కొనసాగింది. మరోవైపు అండర్సన్, కోహ్లీ మధ్య రసవత్త పోరును మళ్లీ చూసే అవకాశాలు కనిపించడం లేదు. 2014 ఇంగ్లండ్ పర్యటనలో కోహ్లీపై అండర్సన్ ఆధిపత్యం చెలాయించి నాలుగు సార్లు ఔట్ చేశాడు. కానీ నాలుగేళ్ల తర్వాత ఇదే ఇంగ్లండ్ గడ్డపై కోహ్లీ తన బ్యాట్తోనే సమాధానిచ్చాడు. అండర్సన్ బౌలింగ్ను చీల్చి చెండాడాడు. అప్పటి నుంచి ఈ ఇద్దరి మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. భారత్, ఇంగ్లండ్ మధ్య వచ్చే ఏడాది టెస్ట్ సిరీస్ జరగనుంది. 42 ఏళ్ల వయసున్న అండర్సన్.. అప్పటి వరకు ఆటలో కొనసాగడం కష్టంగా మారడంతో ఈ ఇద్దరి ముఖా ముఖి పోరును కోరుకుంటున్న అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.తొలి రెండు టెస్టో ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలిచి ఐదు టెస్ట సిరీస్ 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా ప్రారంభం కానుంది.

## చరిత్ర సృష్టించిన మ్యాక్స్‌వెల్!



ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్వెల్ చరిత్ర సృాఎష్టించాడు. విధ్వంసకర శతకంతో టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సరసన నిలిచాడు. వెస్టిండీస్తో రెండో టీ20లో మ్యాక్స్వెల్ 50 బంతుల్లోనే 9 ఫోర్లు, 7 సిక్స్ సాయంతో మెరుపు శతకాన్ని అందుకున్నాడు. ఇది మ్యాక్స్వెల్కు కెరీర్లో ఐదో అంతర్జాతీయ టీ20 సెంచరీ. దాంతో అత్యధిక సెంచరీలతో టాప్లో ఉన్న రోహిత్ శర్మ సరసన మ్యాక్స్వెల్ నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్గా మ్యాడ్ మాక్సీ చరిత్రకెక్కాడు. 143 ఇన్నింగ్స్లో రోహిత్ శర్మ 5 సెంచరీలు నమోదు చేస్తే.. గ్లేన్ మ్యాక్స్వెల్ 94 ఇన్నింగ్స్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 47 ఇన్నింగ్స్లో 4 సెంచరీలు బాది ఈ జాబితాలో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్లో గ్లేన్ మ్యాక్స్వెల్ 109 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. గ్లేన్ మ్యాక్స్వెల్(55 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సతో 120 నాటౌట్) విధ్వంసకర శతకంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 241 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీమ్ డేవిడ్(14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సతో 31 నాటౌట్), మిచెల్ మార్ష్(12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సతో 29) మెరుపులు మెరిపించారు.

## రెండు టైటిళ్లు అసాధారణం..

# మా వాళ్లు మంచి ఆటగాళ్లు



సౌతాఫ్రికా టీ20 లీగ్లో సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఛాంపియన్గా నిలవడంపై ఆ జట్టు ఓనర్ కావ్య మారన్ సంతోషం వ్యక్తం చేసింది. వరుసగా రెండు టైటిళ్లు గెలవడం అసాధారణమని తమ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించింది. శనివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ 89 పరుగులతో డర్బన్ సూపర్ జెయింట్స్ను చిత్తు చేసి టైటిల్ను నిలబెట్టుకుంది.ఈ మ్యాచ్కు హాజరైన కావ్య మారన్ స్పెషల్ అట్రాక్షన్గా నిలిచింది. ఈ మ్యాచ్ ఆసాంతం తన జట్టుకు మద్దతు తెలుపుతూ గ్యాలరీలో సందడి చేసింది. సన్రైజర్స్ బ్యాటర్లు బౌండరీలు బాదినప్పుడు.. బౌలర్లు వికెట్లు తీసినప్పుడు ఎగిరి గంతేసింది. చిరునవ్వులతో అభిమానుల మనసులను గెలుచుకుంది. కెమెరామన్ పూర్తిగా కావ్యమారన్పై ఫోకస్ పెట్టాడు.
బౌండరీ బాదినా.. వికెట్ తీసినా.. కావ్య మారన్ రియాక్షన్ను చూపించాడు. ఈ విజయానంతరం కావ్య మారన్.. అధికారిక బ్రాడ్కాస్టర్తో మాట్లాడింది. ఆమె మీడియా ముందుకు రావడం చాలా తక్కువ. కనీసం సోషల్ మీడియా కూడా ఉపయోగించదు. అలాంటి కావ్య మారన్.. సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ రెండో టైటిల్ గెలిచిన వెంటనే.. సంతోషాన్ని ఆపుకోలేక కెమెరా ముందుకు వచ్చి తన ఆనందాన్ని పంచుకుంది.'ఇది మాకు రెండో టైటిళ్లు. వరుసగా రెండు ట్రోఫీలు గెలవడం చాలా సంతోషంగా ఉంది. బ్యాట్, బంతితో మా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. సమష్టి ప్రదర్శనలతో ఈ సీజన్ మొత్తం ఆధిపత్యం చెలాయించింది. చివరి వరకు ఇదే ఆటతీరును కొనసాగించి టైటిల్ అందుకుంది. వరుసగా రెండు టైటిళ్లు అందుకోవడం అసాధారణం. ఈ విజయం పట్ల కుర్రాళ్లు కూడా సంతోషంగా ఉన్నారు. జట్టులోని ప్రతీ ఒక్కరు అద్భుత ప్రదర్శన కనబర్చారు. బలమైన జట్టుతోనే తలపడ్డాం. చివరకు విజయాన్ని అందుకోని ఛాంపియన్గా నిలవడం సంతోషంగా ఉంది.'అని కావ్య మారన్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది.
ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. ట్రిస్టన్ స్టబ్స్(30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సతో 56), టామ్ అబెల్(34 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సతో 55) హాఫ్ సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ మామ(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సతో 42), జోర్డాన్ హెర్మెన్(26 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సో 42) మెరుపులు మెరిపించారు.
డర్బన్ సూపర్ జెయింట్స్ బౌలర్లలో కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు తీయగా.. రీస్ టోప్లీ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన డర్బన్ సూపర్ జెయింట్స్ మార్కో జాన్సెన్(5/30)సంచలన ప్రదర్శనతో 115 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయం చవిచూసింది. జాన్సెన్తో పాటు డానియల్ వోర్రల్, బార్ట్మన్ రెండేసి వికెట్లు తీయగా.. సిమన్ హార్మర్ ఓ వికెట్ పడగొట్టాడు.

# కొత్త - పాత కాంబినేషన్లను కొంగొత్తగా రెడీ!





**ఇండస్ట్రీలో హీరోలంతా ఎవరి బిజీలో వారున్నారు. కొంతమంది దర్శకుల సన్నివేశం అలాగే కనిపిస్తోంది. హీరోలు డేట్లు దొరకకపోవడంతో హిట్ ఇచ్చిన దర్శకులు కూడా వెయిట్ చేస్తున్నారు. ఒక్కో హీరో వచ్చి నాలుగైదు సినిమాలు ఒప్పుకోవడం ఆ సినిమాల బిజీలో ఉండడం. అలాగని కొత్త కుర్రాళ్లని యంగ్ హీరోలు లైట్ తీసుకోవడం లేదు. ప్రస్తుతం వస్తున్న యంగ్ హీరోలందరూ కూడా మంచి ట్యాలెంట్‌తో ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. ఎవరినీ కూడా తక్కువ అంచనా వేయడానికి లేదు.**

ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఇండస్ట్రీలో సక్సెస్ అవుతున్న నవరతం ప్రతిభని ప్రోత్సహించడానికి అంతే ఆసక్తి చూపిస్తున్నారు. నమ్మకం వచ్చిందంటే? మరో ఆలోచన లేకుండా డేట్లు కేటాయిస్తున్నారు. తాజాగా అలాంటి కాంబినేషన్స్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓ సారి ఆ వివరాల్లోకి వెళ్తే..

యంగ్ హీరో శర్వానంద్ గతేడాది ఎలాంటి సినిమా రిలీజ్ చేయలేదు. కొత్త ఏడాదిలో మాత్రం ఫుల్ జోష్ లో కనిపిస్తున్నాడు. ఇప్పటికే శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. ఒకే ఒక జీవితం చిత్రంతో విజయాన్ని అందుకున్నారు. ఇక ఆ సినిమా తర్వాత.. వివాహం చేసుకుని ఓ ఇంటివాడు అయ్యాడు. ఇటీవల తన కొత్త సినిమాను ప్రకటించాడు. శర్వానంద్ కెరీర్లో 35వ చిత్రంగా వస్తున్న ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. అయితే ఈ సినిమా దర్శకుడిపై శర్వానంద్ అనసహనం వ్యక్తం చేశాడట. శర్వానంద్ సినిమా చూసిన తర్వాత దర్శకుడు మీద ఆగ్రహం వ్యక్తం చేశాడని తెలుస్తోంది. కథగా చెప్పినప్పుడు ఎగ్జైట్ అయ్యే విధంగా చెప్పిన మాట వాస్తవమే కానీ.. అదే ఎగ్జైట్ మెంట్ సినిమా చూసినప్పుడు ఏమాత్రం కలగలేదని చెప్పారట. చెప్పిన కథను అంతే అద్భుతంగా తెరమీదకు ఎక్కించడంలో ఎక్కడో తేడా అయిందని శర్వానంద్ దర్శకుడుతో అన్నట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించిన పోస్టర్ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఈ సినిమాను వరుస సినిమాలతో మాంచి ఊపు మీదున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిర్మిస్తోంది. మలయాళీ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మ్యూజిక్కు అందిస్తున్నారు. ఈ సినిమా గురించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. అయితే దర్శకుడు వర్గం మాత్రం శర్వానంద్ సినిమా షూటింగ్ జరుగుతున్నన్నీ రోజులు ఏరోజు కారోజు ఆన్ లైన్ ఎడిటింగ్ అవుట్ పుట్ కూడా చూసేవాడని... అప్పుడు మాత్రం ఏమీ మాట్లాడకుండా ఇప్పుడు ఈ మేరకు పూర్తిగా తప్పు దర్శకుడిదే అన్నట్లుగా రాళ్లు వేయడం కరెక్ట్ కాదని ఆఫ్ ది రికార్డ్ గా కామెంట్లు చేస్తున్నారు. అయితే ఈ విషయంలో తప్పు ఎవరిదైనా టోటల్ గా లాస్ అయ్యేది మాత్రం నిర్మాత అని చెప్పక తప్పదు.





అది పూర్తయిన వెంటనే రామ్ అబ్బరాజ్..కల్యాణ్ శంకర్‌తో శర్వా సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నాడు. మర్చిపోయాడా? ఇదే స్పీడ్ లో వెబ్ సిరీస్‌తో దర్శకుడిగా పరిచయ మూన అభిలాషరెడ్డితోనూ ఓ సినిమాకి కమిట్ అయినట్లు వినిపిస్తుంది. 'లూజర్' వెబ్ సిరీస్ తో అభిలాష్ ఎంట్రీ ఇచ్చాడు. వెబ్ సిరీస్ మేకింగ్ చూసి శర్వా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుందిట. అలాగే యూత్ స్టార్ నితిన్ కూడా ఈ మధ్య కాలంలో కొత్త వాళ్లతోనే ముందకెళ్తున్నాడు. 90 స్ వెబ్ సిరీస్ తో దర్శకుడిగా పరిచయమైన ఆదిత్య హాసన్ తో నితిన్ ఓ సినిమా చేయడానికి ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం స్పెషల్ డే ఈ చిత్రాన్ని తన సొంత నిర్మాణ సంస్థలోనే చేయాలని ప్లాన్ చేస్తున్నాడుట నితిన్. ఇప్పటికే స్టోరీ కూడా లాక్ అయిందంటున్నారు. టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో యంగ్ టాలెంట్ కి కొదవ లేదు. కొత్త నీరు వచ్చి చేరుతూనే ఉంటుంది. అలా తాజాగా ఇండస్ట్రీకి పరిచయం అయిన యంగ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్. 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అంటూ అద్భుతమైన వెబ్ సిరీస్ ని తెరకెక్కించాడు. ఈ సిరీస్ తో వాసుకీ, శివాజీ తమ కెరీర్ లో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. ఈ వెబ్ సిరీస్ ఎంత ఎక్కేసింది అంటే.. ఆ క్యారెక్టర్స్ లో తమని తాము చూసుకుంటూ ఇదే కదా మన లైఫ్ అంటూ అప్పటి రోజులను నెమరు వేసుకుంటున్నారు. ఇప్పుడు ఈ యంగ్ డైరెక్టర్ మరో క్రేజీ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈసారి ఏకంగా యంగ్ హీరో నితిన్ తో తన సినిమాని చేయబోతున్నాడు.నితిన్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుంచి ఆయన నటించిన సినిమాల్లో దాదాపు 19 సినిమాలు ఆడియో రైట్స్ ఆదిత్య మ్యూజిక్ ద్వారానే రిలీజ్ చేయడం జరిగిందని, వాటిలో జయం, దిల్, సై, ఇష్క్, అ ఆ, భీష్మ వంటి బ్లాక్ బస్టర్స్ ఉన్నాయని , ఇన్నేళ్లుగా మా సంస్థపై నమ్మకం ఉంచుతూ వస్తున్న నితిన్ గారికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు, అభినందనలు తెలువుతున్నాను అన్నారు.

ప్రస్తుతం నితిన్ ..వెంకీ కుడుమలతో 'రాబిన్ హుడ్' సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్లో వస్తున్న రెండో చిత్రం రాబిన్ హుడ్. వీరిద్దరు కలిసి గతంలో భీష్మ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై రాబిన్ హుడ్ రూపొందుతోంది. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టైటిల్ రివీల్ గ్లింప్స్ను విడుదల చేశారు మేకర్స్.

భారతీయులందరూ తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుంచి డబ్బు దొంగిలించడానికి తనకు అన్ని హక్కులు ఉన్నాయని చెప్పే నితిన్ పాత్రను పరిచయం చేస్తూ రివీల్ చేసిన టైటిల్ గ్లింప్స్ ఆకట్టుకుంది. డబ్బు చాలా చెడ్డది. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావ్ అంటే.. అన్నదమ్ముల మధ్య, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతాను అంటది. అన్నట్టే చేసింది. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ములు.. ఆభరణాలేసుకు న్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే.. ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు. అయినా నేను హర్ట్ అవ్వలేదు. ఎందుకంటే అయినవాళ్ల దగ్గర డబ్బులు తీయడం నా హక్కు. మై బేసిక్ రైట్.

ఇక నేచురల్ స్టార్ నాని వేగం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ మధ్య కాలంలో వేగంగా సినిమాలు రిలీజ్ చేయడంలో నాని ముందుంటున్నాడు. ఇప్పటికే నాని కోసం బలంగా వేణు..శ్రీకాంత్ ఓదెల వెయిట్ చేస్తున్నారు. అలాగే సుజిత్ కూడా నానితో ఓ సినిమా చేయడానికి క్యూలో ఉన్నట్లు తెలుస్తోంది. దీన్ని డి.వి.వి.దానయ్య నిర్మించబోతున్నారుట. ఇప్పటికే స్టోరీ లాక్ అయినట్లు సమాచారం.

న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం సరిపోదా శనివారం సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత తనతో దసరా లాంటి సినిమా చేసిన శ్రీకాంత్ ఓదెలతో సినిమా ఉంటుందని టాక్. నాని కెరీర్ లో మిగతా సినిమాలన్నీ ఒక ఎత్తైతే దసరా ఒక ఎత్తు. ఆ సినిమాతోనే నాని ఫస్ట్ టైం 100 కోట్ల మార్క్ కూడా టచ్ చేశాడు. కొత్త వాడైనా సరే శ్రీకాంత్ మీద నాని పెట్టుకున్న నమ్మకం అతని కెరీర్ లో సాలిడ్ హిట్ పడేలా చేసింది. దసరా తర్వాత నాని హాయ్ నాన్న అంటూ తన మార్క్ సినిమాతో వచ్చి సక్సెస్ అందుకున్నారు. అయితే నాని శ్రీకాంత్ ఓదెల మళ్లీ కలిసి పనిచేయనున్నారు. దసరా నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మాణంలోనే ఈ సినిమా వస్తుందని తెలుస్తుంది. ఈ కాంబో మొదటి సినిమానే దసరా లాంటి మాస్ అటెంప్ట్ చేయగా ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు కాబట్టి ఈసారి దాన్ని మించిన ప్రయత్నం చేయాలని చూస్తున్నారట. ఈ క్రమంలో నాని కోసం శ్రీకాంత్ ఓ పీరియాడికల్ స్టోరీ రాసినట్టు తెలుస్తుంది. దసరా కూడా 1980 బ్యాక్ డ్రాప్ లోనే తీశారు. కానీ శ్రీకాంత్ ఈసారి మరింత వెనక్కి వెళ్తున్నాడట. బాహుబలి రేంజ్ లో నానితో సినిమా ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాదు ఈ సినిమాను రెండు భాగాలుగా ప్లాన్ చేయాలని కూడా ఆలోచన ఉందట. నాని శ్రీకాంత్ ఈ కాంబో అంటే ఆడియన్స్ లో విపరీతమైన క్రేజ్ ఉంది. తప్పకుండా ఈ కలయిక అద్భుతాలు చేస్తుందని ఆడియన్స్ నమ్ముతున్నారు. మరి ఈ కాంబినేషన్ లో రెండో సినిమాపై వస్తున్న వార్తల్లో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. కథ నమ్మి నాని రంగంలోకి దిగాడు అంటే అందులో కచ్చితంగా తగిన మ్యాటర్ ఉన్నట్టే లెక్క. అయితే శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు నాని బల్క్ డేట్స్ అడిగినట్టు తెలుస్తుంది. అందుకే నాని స్పీడ్ స్పీడ్ గా మరో సినిమా పూర్తి చేసి శ్రీకాంత్ సినిమాకు రెడీ అవుతాడని అంటున్నారు. మరి దసరా కాంబో రెండో ప్రయత్నంగా ఏం చేస్తారు.. ఎలా చేస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్సే. అది క్లారిటీ రావాలంటే సినిమా నుంచి ఎక్స్ క్లూజివ్ అప్డేట్ బయటకు రావాల్సిందే.




మరోవైపు శేఖర్ కమ్ములా రానాతో సినిమా చేయాలని అంతే ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే 'లీడర్' తర్వాత మళ్లీ చేతులు కలవుతోన్న జోడీగా చెప్పొచ్చు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ నిర్మించడానికి ముందుకొస్తుందిట. అలాగే రానా తేజ దర్శకత్వంలో 'రాక్షస రాజ్యం 'సినిమా కూడా కమిట్ అయిన సంగతి తెలిసిందే.

# జివ్వనిపిస్తున్న జాన్వి

అందానికి అందం ప్రతిభతో మైమరిపిస్తోంది జాన్వీ కపూర్. ధడక్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ ఇప్పటికే డజను చిత్రాల్లో నటించేసింది. ప్రస్తుతం టాలీవుడ్ డెబ్యూ మూవీ దేవరలో నటిస్తోంది. ఈ సినిమా రెండు భాగాలుగా పాన్ ఇండియా కేటగిరీలో రిలీజవుతుండడంతో ఇది జాన్వీ కెరీర్ కి కలిసి రానుంది.

మరోవైపు సోషల్ మీడియాల్లోను జాన్వీ కపూర్ స్పీడ్ అంతా ఇంతా కాదు. తాజాగా ఇన్ స్టా వేదికగా జాన్వీ షేర్ చేసిన ట్రెడిషనల్ ఫోటోషూట్ దుమారం రేవుతోంది. ఒక అందమైన డిజైనర్ లెహంగా దానికి కాంబినేషన్ గా ధరించిన డిజైనర్ చోళీ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. పింక్ అండ్ డార్క్ బ్లూ మిశ్రమ రంగుతో ఈ డిజైనర్ లెహంగా చోళీ చేతి వృాఎత్తి కారులు రూపొందించిన కళంకారి తరహా డ్రెస్ కావడంతో ఎంతో ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న సాంప్రదాయ దుస్తుల్లో జాన్వీ చిరునవ్వులు చిందిస్తూ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి.

జాన్వీ తదుపరి కోలీవుడ్ లోను అడుగు పెట్టనుందని సమాచారం. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కర్ణ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో కర్ణుడిగా సూర్య నటిస్తుండగా, అతడి సరసన కథానాయికగా జాన్వీ కపూర్ను ఎంపిక చేసారని ఇటీవల ప్రచారమైంది. అయితే దీనిపై అధికారిక కన్ఫర్మేషన్ లేదు. టాలీవుడ్ లో దేవరలో నటిస్తున్న ఈ భామ సూర్య లాంటి అగ్ర హీరో సరసన అవకాశం దక్కించుకుంటే అది సౌత్ లోకి ఘనమైన ఆరంగేట్రంగానే చెప్పుకోవచ్చు.



# బాలీవుడ్ రామాయణం



నితీష్ తివారి దర్శకత్వంలో రణబీర్ కపూర్ లీడ్ రోల్ లో రామాయణం మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణబీర్ కపూర్ కనిపించనున్నారు. రావణుడిగా రాకింగ్ స్టార్ యష్ నటించనున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఇంకా అఫీషియల్ ఎనౌన్సమెంట్ కాలేదు. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ రేంజ్ లో ఈ చిత్రాన్ని తెరకెక్కించానున్నారు.


అయితే ఈ మూవీ గురించి ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోన్న ఇంకా సెట్స్ పైకి వెళ్ళలేదు. సినిమాలో సీత పాత్ర కోసం సాయి పల్లవిని ఎంపిక చేసారంట. ఆమె కూడా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే మూవీ ఆలస్యం అవుతూ ఉండటంతో సాయి పల్లవి ఈ సినిమా నుంచి తప్పుకుంటున్నట్లు టాక్ బయటకొచ్చింది. అయితే అది ఎంత వరకు వాస్తవం అనేది తెలియదు.

నిజానికి రామాయణం సినిమాలో సీత పాత్రని సాయి పల్లవి కూడా ఇష్టపడి ఒకే చేసిందంట. కానీ మూవీ సెట్స్ పైకి వెళ్ళడానికి ఇంకా చాలా సమయం పట్టొచ్చు. ప్రస్తుతం రణబీర్ కపూర్ యానిమల్ పార్క్, బ్రహ్మాస్త్ర సినిమాలు చేయాల్సి ఉంది. ఈ రెండు కంప్లీట్ అయ్యాక రామాయణం సినిమా స్టార్ట్ కావొచ్చు. అంటే కనీసం మూడేళ్లు అయిన పట్టే ఛాన్స్ ఉంది.

ఈ కారణంగానే సాయి పల్లవి సినిమా నుంచి తప్పుకోవాలని అనుకుంటున్నట్లు బిటౌన్ టాక్. ఒక వేళ సాయి పల్లవి రామాయణం నుంచి తప్పుకుంటే సినిమాలో సీత పాత్ర కోసం అలియా భట్ ని తీసుకునే ఛాన్స్ ఉందనే ప్రచారం నడుస్తోంది. సాయి పల్లవి ప్రస్తుతం నాగ చైతన్యకి జోడీగా తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది.

సినిమాలో ఆమె శ్రీకాకుళంలో ఒక ఫిషర్ మెన్ కమ్యూనిటీ అమ్మాయిగా కనిపించనుంది. ఆమె పాత్ర కూడా ఉత్తరాంధ్ర స్లాంగ్ లోనే మాట్లాడుతుందని తెలుస్తోంది. ఈ సినిమా తర్వాత రామాయణం సినిమాకి సంబంధించి ఏమైనా క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందేమో చూడాలి. సాయి పల్లవి రామాయణంలో సీత పాత్రలో నటిస్తే మాత్రం కచ్చితంగా ఆ క్యారెక్టర్ కి మంచి మైలేజ్ వస్తుంది.

# బన్నీ గంగమ్మజాతర



2024 మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సినిమాలలో 'పుష్ప 2' ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మువీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇక ఎప్పటికప్పుడు బయటకు వస్తున్న ఈ సినిమా సంగతులు, లీకవుతున్న ఫోటోలు ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పిస్తున్నాయి.

'పుష్ప: ది రూల్' ఫస్ట్ లుక్ పోస్టర్ లో అమ్మవారి గెటప్ లో కనిపించి ఇండియా వైడ్ సంచలనం సృాఎష్టించారు అల్లు అర్జున్. ఇది సినిమాలో గంగమ్మ తల్లి జాతరలో భాగంగా వచ్చే సన్నివేశం అని అర్థమైంది. ఈ ఎపిసోడ్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందని, అల్లు అర్జున్ సైతం గంగమ్మ జాతర ఎపిసోడ్ కోసం చాలా కష్టపడుతున్నారట ఇన్సైడ్ టాక్. హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో వేసిన ప్రత్యేకమైన సెట్ లో దాదాపు 40 రోజుల పాటు ఈ కీలకమైన ఎపిసోడ్ ను ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇది థియేటర్లో నెక్స్ట లెవల్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నారు.

ఇటీవల 'పుష్ప 2' సెట్స్ నుంచి జాతర సన్నివేశాల షూటింగ్ కు సంబంధించి, అల్లు అర్జున్ ఫోటోని ఆయన అభిమాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇందులో బన్నీ కాళ్ళకి పారాణి ఉండటాన్ని మనం గమనించవచ్చు. గంగమ్మ జాతర గెటప్ కోసం ఆఫ్-షూట్ లోనూ ఆయన ఎంతో నిబద్ధతతో నడుచుకుంటున్నారనేది ఈ పిక్ లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సినిమా కోసం వంద శాతం ఎఫర్ట్స పెట్టడంలో అల్లు అర్జున్ ఎంతో డెడికేషన్ తో వర్క్ చేస్తున్నారనే విషయం అర్థమవుతుంది.

శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో 'పుష్ప' సినిమా రూపొందింది. కూలీగా జీవితాన్ని ప్రారంభించిన పుష్పరాజ్.. సిండికేట్ ను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడనేది పార్ట్-1 లో చూపించారు. ఇందులో పుష్పరాజ్ గా రా అండ్ రస్టిక్ లుక్ లో ఊర మాస్ అవతార్ లో అలరించారు అల్లు అర్జున్. అలానే చిత్తూరు స్లాంగ్ లో 'తగ్గలేదే' అంటూ చెప్పిన డైలాగ్స్, మ్యానరిజం ఆకట్టుకున్నాయి. ఇప్పుడు పుష్ప పార్ట్ 2లో ఎలాంటి కథను చెప్పబోతున్నారనే ఆసక్తి అందరిలో నెలకొంది. 'పుష్ప: ది రైజ్' సినిమా బాక్సాఫీసు వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఎవరూ ఊహించని విధంగా హిందీ మార్కెట్ లో 100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. దానికి ఏమాత్రం తగ్గకుండా ఉండేలా, మరింత గ్రాండియర్ గా 'పుష్ప 2' ను రూపొందిస్తున్నారు సుక్కు అండ్ టీమ్. ముందుగా ప్రకటించినట్టుగానే 2024 ఆగస్టు 15న థియేటర్లలో విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదా వేసే ప్రసక్తే లేదని జెట్ స్పీడ్ లో షూటింగ్ చేస్తున్నారు.

'పుష్ప: ది రూల్' చిత్రంలో బన్నీకి జోడీగా రష్మిక మందన్న కనిపించనుంది. ఫహాధ్ ఫాజిల్, జగపతిబాబు, సునీల్, అనసూయ, రావు రమేశ్, ధనుంజయ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ యాక్షన్ డ్రామాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ ఇవ్వడానికి మేకర్స్ రెడీ అవుతున్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**